సండే స్కూల్ "పిల్లలే ప్రముఖులు" అనే వారినుండి

ఉపాధ్యాయుల
భాగము
1

Equip & Grow
పిల్లలే ప్రముఖులు

# సమయ యంత్రం

"యేసు నడచిన మార్గములో నడచుట"



## ఉపాధ్యాయుల చేతిపుస్తకము

అన్ని వయసుల వారికి

# టైం మెషిన్




**"పిల్లలే ప్రముఖులు" అనే వారినుండి**

సండే స్కూల్

అన్ని వయసుల వారికి

ఉపాధ్యాయుల చేతిపుస్తకము

భాగము 1: 1 - 13 పాఠములు

**వెబ్సైటు:** www.ChildrenAreImportant.com/machine/

"పిల్లలే ప్రముఖులు" అనే బృందమంతతికి వందనాలు

Editor: Suzanna Kangas (Suki)
Founders, Dwight y Kristina Krauss
Creative Team Manager, Flor Boldo
Creative Editorial Team, Jennifer Sánchez, Abril Palacios, Areli Salinas, Ramón Martínez, Marlon Hernández.
Designer, Julio Sánchez
Contributing Designer Suzanna Kangas (Suki)
Consulting Emeritus, Miguel y Vickie Kangas
Facebook Admin, Verónica TojTranslation Team: alineviera, Annupama Wankhede, Anton Klymyk, Araz Mammadzadeh, Aroma Publications and Media, Arturo Jr Boron, Blessy Jacob, Carmela Dawn Flores, Chrisbresnahan, David Raju, Ephraim Njuguna Mirobi, Finny Jacob, Geenav, HamidReza Azimi (hamid.azimi1364 at gm#ail com), Heyaudrey, I-clever.com, iqbalman, Jacob Kuruvilla, kamilturk, Karunguru Mwangi, kiran, Maitrayi Mondal, Marco Chu, Marcos Rocha, Mathew Das, Mitesh Mandaliya, mrramlama, Mrs.Geethashree NavaneethaKrishnan, Nassim Bougtaia, nicbenk, Paul Mwangi, Paul Septan, Rana922, Rubina Rai, Safdar Khan, shahroshan15, Talento-Unido, ueritom, Verdia Juliansyah Cancerika, Yeoh Jung Chin, Zeina Mirella Barzaga Arencibia

# పరిచయ వాక్కులు

టైం మెషిన్ సండే స్కూలుకు మీ అందరికి సుస్వాగతం! సరికొత్తదైన ఈ అద్భుతమైన కార్యక్రమము ద్వారా మనము యేసు జీవితమును చూచుటకు వెనుకటి కాలమునకు వెళ్తాము! పిల్లలు, ప్రతి వారము ఒక క్రొత్త వినోదమైన నాటికను ఆనందిస్తారు, ఒక ఆటను ఆడతారు, విద్యార్థుల పుస్తకములో ఇవ్వబడిన వినోదపు ఆటలను పరిష్కరిస్తారు మరియు వారు క్రమము తప్పకుండ హాజరు కావడానికి ఒక క్రొత్త కార్డును పొందుకుంటారు.

యేసు జీవితమును చూచుటకు కాలములో వెనుకకు వెళ్ళుటకు 3 లేక ఎక్కువ మంది పాల్గొనేలాగున వినోదకరమైన నాటికలను సిద్ధపరచబడియున్నవి. కాలములో వెనుకకు వెళ్ళుచున్నప్పుడు క్రొత్త క్రొత్త పాత్రలను తెలుసుకోనుటలో మరియు పాత్రలను లెక్కించుటలో పిల్లలు అత్యాసక్తిపరులైయుంటారు. అయితే ఇది కేవలము వినోదమే కాదు. ప్రతి నాటికలో, పాత్రలో ఉన్నవారు కూడా విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను నేర్చుకుంటారు మరియు పాఠాలకు ఆధునిక అన్వయింపులను ప్రదర్శిస్తారు.

ఈ కార్యక్రమములో పిల్లలు యేసు జీవితమును అనుకరిస్తారు మరియు ఈ ఆధునిక సమాజములో న్యాయము గూర్చి నేర్చుకుంటారు. ఇతరులను ప్రేమించడం మరియు ఇతరులను న్యాయముగా చూసుకోవడం వంటి వాటిని గూర్చి దేవుడు ఎక్కువ శ్రద్ధవహిస్తాడు. దీనిని గూర్చి అనేక వచనాలు ఉన్నవి కానీ వాటిలో ఈ క్రింద ఇవ్వబడిన వచనము ఒకటి: “కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడు వానిని విడిపించుడి తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్షముగా వాదించుడి.” యెషయా.1:17

మానవ అక్రమ రవాణ వంటి కొన్ని సమస్యలను ఇప్పుడే మార్చడానికి పిల్లల సామర్థ్యం సరిపోదు. అయితే, ప్రపంచం గూర్చి పిల్లలకు అవగాహన కలిగించినప్పుడు, అంటే సామాజిక స్థితితో నిమిత్తము లేకుండా ప్రజలను గౌరవించడం వంటి విషయాలను గూర్చి చెప్పినప్పుడు వారు పెద్దవారైనప్పుడు కృంగియున్న వారిపట్ల వారు సానుభూతి చూపి వారి పక్షమున నిలువగలరు.

న్యాయమును గూర్చి పిల్లలకు నేర్పించడానికి మూడు భాగములు సిద్ధపరచబడియున్నవి. 1. “న్యాయము” అనే భాగము ముఖ్య పాఠమును ఆధారం చేసుకొని ఆధునిక అన్వయింపును ఇస్తుంది. ఉదాహరణకు: అందరిని దేవుని సృష్టిగ చూడడం. 2. అభ్యాసము అనే భాగము ద్వారా పిల్లలు తమ దైనందిన జీవితములలో నేర్చుకున్న సంగతులను అలవాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తుంది. ఉదాహరణకు: ఎవరికైనా కృతజ్ఞత పత్రమును వ్రాయండి. 3. జీవిత చరిత్ర అనే భాగము ద్వారా పిల్లలు విభిన్నమైన వృత్తులను గూర్చి మరియు పాస్టర్, వకీలు, శాస్త్రవేత్త, పోలీసు వంటి వారు సమాజముకు ఎలా లాభకరముగా ఉన్నారని నేర్చుకుంటారు. ఆ వృత్తులలో ఉన్న కొంతమంది వారికిచ్చిన అధికారమును దుర్వినియోగం చేసినందున ఈ భాగములో చెప్పబడిన కొన్ని వృత్తులలోని వారిని అనేక దేశాలలో తప్పుడు దృష్టిలో చూస్తారు. ఆ స్థానములో ఉన్నవారు ఏమి చేయాలని లేక యేసు ఆ స్థానములో ఉంటె ఏమి చేసేవాడో అని పిల్లలకు నేర్పించడానికి ఇదే మీకు మంచి అవకాశము. ఎవరికి తెలుసు? మీ తరగతిలోని ఎవరైనా విద్యార్థులు పెద్దయినాక ఆ వృత్తిలో ఉండవచ్చు మరియు తమ అధికారమును దుర్వినియోగం చేయకుండ న్యాయమైన రీతిలో ఇతరులకు మేలుచేయగలరు. వారి సమాజములో లేక వారి దేశములో వారు యేసు కొరకు ప్రకాశించు వెలుగుగా ఉండగలరు.

ఉపాధ్యాయులారా, ధైర్యము తెచ్చుకోండి ఎందుకంటే దేవుడు మీకు తోడుగా ఉన్నాడు. ఆయన లోకమును మార్చుటకు ఇష్టపడుచున్నాడు మరియు ముందు తరము వారికి శిక్షణ ఇచ్చుటకన్న శ్రేష్ఠమైన మార్గము మరొకటి లేదు! దేవుడు మీ పిల్లల హృదయములో కార్యము చేసినప్పుడు మరియు పిల్లలు వారి చుట్టూ ఉన్న ప్రజలను ఏ భేదము లేకుండ ప్రేమిస్తూన్నప్పుడు మీ సమాజములో ఏమి జరుగుటుందో అని ఉహించండి. పిల్లలుకు భోదించు ఈ ప్రాముఖ్యమైన పరిచర్యలో మీరున్నందుకు దేవుడు మిమ్ములను ఆశీర్వాదించాలని మేము దేవునికి ప్రార్థిస్తున్నాము. పిల్లలే ప్రముఖులు అనే బృందం.



# విషయ సూచిక


## 1 రాజరికమా లేక వ్యవసాయకుడా?

**బేత్లెహేముకు ప్రయాణించడం : లూకా.2:1-5**

1 పేతురు 2:9 "చీకటిలో నుంచి అద్భుతమైన వెలుగులోకి మిమ్మల్ని పిలిచిన ఆయన ఉత్తమ గుణాలను మీరు ప్రకటించాలి. అందుకోసం మీరు ఎన్నికైన వంశంగా రాచరిక యాజక బృందంగా, పరిశుద్ధ జనాంగంగా, దేవుని ఆస్తి అయిన ప్రజగా ఉన్నారు."

## 2 ఒక గొప్ప స్నేహితుడు

**యోసేపు మరియను పెళ్లి చేసుకొనెను : మత్తయి.1:18-25**

యాకోబు పత్రిక 4:11 "సోదరులారా, మీలో ఒకరికొకరు వ్యతిరేకంగా మాట్లాడకండి. తన సోదరుడికి వ్యతిరేకంగా మాట్లాడేవాడు లేక తీర్పు తీర్చేవాడు ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు. ధర్మశాస్త్రానికే తీర్పు తీరుస్తున్నాడు. ధర్మశాస్త్రానికి తీర్పు తీరుస్తున్నావంటే ధర్మశాస్త్రానికి నువ్వు లోబడడం లేదని అర్థం. ధర్మశాస్త్రానికే న్యాయాధిపతిగా వ్యవహరిస్తున్నావని అర్థం."

## 3 రాజరికమా లేక దయనీయమైన జన్మమా?

**యేసు యొక్క జన్మము: లూకా.2:4-20**

2 కొరింథీ పత్రిక 8:9 "మీకు మన ప్రభు యేసు క్రీస్తు కృప తెలుసు గదా? ఆయన ధనవంతుడై ఉండీ తన పేదరికం వలన మీరు ధనవంతులు కావాలని, మీ కోసం పేదవాడయ్యాడు."

## 4 కష్టకరమైన సమయములు

**యేసు కుటుంబము ఐగుప్తుకు వెళ్ళెను : మత్తయి.2:13-23**

ఎఫెసీ పత్రిక 4:32 "హృదయంలో కరుణ కలిగి ఒకడిపై మరొకడు దయ చూపించండి. దేవుడు మిమ్మల్ని ఏ విధంగా క్రీస్తులో క్షమించాడో ఆ విధంగానే మీరు కూడా ఇతరులను క్షమించండి."

## 5 అతి శ్రేష్టుడైన యేసు

**దేవాలయములో యేసు : లూకా.2:41-51**

యాకోబు పత్రిక 1:19 "నా ప్రియ సోదరులారా, ప్రతివాడూ వినడానికి తొందరపడాలి. మాట్లాడడానికీ, కోపానికీ నిదానించాలి. ఇది మీకు తెలుసు."

## 6 అద్భుతమైన ఆరంభం

**యేసు యొక్క బాప్తిస్మము : మత్తయి.3:13-17**

హెబ్రీ పత్రిక 13:17 "మీ నాయకులకు విధేయులుగా ఉండండి. వారికి లోబడి ఉండండి. ఎందుకంటే వారు లెక్క అప్పజెప్పే వారిలా మీ ఆత్మల క్షేమం కోసం కావలివారుగా ఉన్నారు. మీ గురించి వారు విచారంతో కాకుండా సంతోషంగా కావలి కాసేవారుగా ఉండడానికి వారికి లోబడండి. వారు విచారంగా ఉండడం మీకు మేలుకరం కాదు."

## 7 బృందాన్ని సిద్ధం చేసుకొనుట

**యేసు 12 మంది శిష్యులను పిలిచాడు : మత్తయి.4:18-22, యోహాను.1:35-50**

యోహాను 8:12 "మళ్ళీ యేసు ఇలా అన్నాడు, "నేను లోకానికి వెలుగును. నన్ను వెంబడించేవాడు చీకటిలో నడవడు. జీవపు వెలుగు కలిగి ఉంటాడు."

## 8 యేసు సమకూర్చును

**నీళ్ళను ద్రాక్షరసముగా మార్చడం : యోహాను.2:1-11**

లూకా 6:38 "ఇవ్వండి. అప్పుడు మీకూ ఇస్తారు. అప్పుడు మనుషులు మీకు అదిమి, కుదించి పొంగి పొర్లి పోయేంతగా కొలిచి మీ ఒడిలో పోస్తారు. మీరు ఏ కొలతతో కొలుస్తారో అదే కొలతతో మీకూ కొలవడం జరుగుతుంది."

## 9 యేసువలె ప్రేమించండి

**మంచి సమరయుడు : లూకా.10:25-37**

లూకా 10:27 "అతడు, "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయంతోనూ, నీ పూర్ణ ఆత్మతోనూ, నీ పూర్ణ శక్తితోనూ, నీ పూర్ణ మనసుతోనూ ప్రేమించాలి. నిన్ను నీవు ప్రేమించుకున్నట్టే నీ పొరుగువాణ్ణి ప్రేమించాలి" అన్నాడు."

## 10 దేవుడు ఉన్నదానికంటే ఎక్కువ చేయగలడు

**5000 మందికి ఆహారము పంచిపెట్టుట : మత్తయి.14:13-21**

మత్తయి 19:26 "యేసు వారితో, "ఇది మానవులకు అసాధ్యమే. కానీ, దేవునికి సమస్తమూ సాధ్యమే" అని చెప్పాడు."

11

## దేవునియందు విశ్వాసమును కలిగియుండుట

**యేసు తుఫానును సద్దుమణిగించాడు : లూకా.8:22-25.**

ద్వితి 31:8 “నీకు ముందుగా వెళ్ళేవాడు యెహోవాయే. ఆయన నీతో ఉంటాడు. ఆయన నిన్ను వదిలిపెట్టడు, మర్చిపోడు. భయపడవద్దు. వాళ్ళను చూసి దిగులు పడవద్దు” అని ఇశ్రాయేలు ప్రజలందరి ఎదుట అతనితో చెప్పాడు.”

12

## యేసు ఎవరు?

**నేను ఎవరని నువ్వు అనుకుంటున్నావు? మత్తయి.16:13-20.**

యోహాను 3:16 ““దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు.”

13

## యేసు తన శక్తిని ప్రదర్శించును

**లాజరు : యోహాను.11:32-44**

యోహాను 11:25 “అందుకు యేసు, “పునరుత్థానం, జీవం నేనే. నన్ను నమ్మినవాడు చనిపోయినా మళ్ళీ బతుకుతాడు.”

# ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి

నాటిక (భాగము 1)




ప్రతి యొక్క నాటికలో, "న్యాయ బృందం" యేసు జీవితములో కొంత భాగమును చూచుటకు కాలములో వెనుకకు వెళ్తారు, అదే సమయములో ఇతర బృందంలోని వారు దానికి సంబంధించిన పాఠమును నేర్చుకొని దానిని తమ ఆధునిక జీవితమునకు అన్వయించుకుంటారు. వాళ్ళు కాలములో వెనుకకు వెళ్ళే సమయమును సూచిస్తూ, నాటికలోని కొంత భాగము ముఖ్య పాఠముకు ముందు వ్రాయబడియుంటుంది మరియు నాటిక యొక్క రెండవ భాగము ముఖ్య పాఠం తరువాత ఉంటుంది ఎందుకంటే కాలములో వెనుకకు ప్రయాణించిన పాత్రలు తిరిగి వస్తారు మరియు వాళ్ళు నేర్చుకున్న వాటిని అనుసరిస్తారు. ముగ్గురు మంది చేయు విధముగా నాటికలు సిద్ధపరచబడియున్నవి : నాయకుడు, పరిశోధించువాడు మరియు ప్రతినిధి. మీ దగ్గర ఎక్కువ మంది వాలంటీర్లు (స్వచ్ఛంద సేవకులు) ఉన్నట్లయితే మెకానిక్ మరియు టెక్నీషియన్ అనే మరో రెండు పాత్రలను మీరు వారికి ఇవ్వొచ్చు.

నాయకుడు, పరిశోధించువాడు, ప్రతినిధి, మెకానిక్ (యంత్రమును రిపేరు చేసేవారు), టెక్నీషియన్ (యంత్రమును సరిచేయు నిపుణుడు).

## ముఖ్య పాఠం

ప్రారంభపు నాటిక తర్వాత ముఖ్య పాఠం ప్రారంభమైతది. పాఠములో పరిశుద్ధ గ్రంథములోని కథలను సంపూర్ణముగా వ్రాయలేదు గనుక పరిశుద్ధ గ్రంథములో ఆ కథలను చదువుటకు మర్చిపోకండి.

### నాటిక (రెండవ భాగము)

ముఖ్య పాఠం తర్వాత, నాటిక యొక్క రెండవ భాగమును పూర్తి చేయండి. ఇక్కడ బృందంలోని వారు, వారు నేర్చుకున్న విషయములను ఆధారం చేసుకొని ఒక సమస్యకు పరిష్కారమును వెదకుతారు.

### న్యాయం

ముఖ్య పాఠం చెప్తున్నప్పుడు, విద్యార్థుల పుస్తకములో వారు వినోదపు ఆటలను పూర్తి చేస్తున్న సమయములో లేక అల్పాహారం తినుచున్న సమయములో ఈ చిన్న భాగమును పునరాలోచన చేయవచ్చు.

### జీవిత చరిత్ర

జీవిత చరిత్ర అనే భాగము ద్వారా పిల్లలు విభిన్నమైన వృత్తులను గూర్చి మరియు పాస్టర్, వకీలు, శాస్త్రవేత్త, పోలీసు వంటి వారు సమాజముకు ఎలా లాభకరముగా ఉన్నారని నేర్చుకుంటారు. ఆ వృత్తులలో ఉన్న కొంతమంది వారికిచ్చిన అధికారమును దుర్వినియోగం చేసినందున ఈ భాగములో చెప్పబడిన కొన్ని వృత్తులలోని వారిని అనేక దేశాలలో తప్పుడు దృష్టిలో చూస్తారు. ఆ స్థానములో ఉన్నవారు ఏమి చేయాలని లేక యేసు ఆ స్థానములో ఉంటె ఏమి చేసేవాడో అని పిల్లలకు నేర్పించడానికి ఇదే మీకు మంచి అవకాశము. ఎవరికి తెలుసు? మీ తరగితిలోని ఎవరైనా విద్యార్థులు పెద్దయినాక ఆ వృత్తిలో ఉండవచ్చు మరియు తమ అధికారమును దుర్వినియోగం చేయకుండ న్యాయమైన రీతిలో ఇతరులకు మేలుచేయగలరు. వారి సమాజములో లేక వారి దేశములో వారు యేసు కొరకు ప్రకాశించు వెలుగుగా ఉండగలరు.

ప్రారంభములో ఒక చిన్న ఆట ఆడించడం ద్వారా దీనిని మీరు ఇంకా ఆసక్తికరంగా మార్చవచ్చు. పిల్లలో ఎవరైనా ఒక్కరు ఒక వృత్తిని నాటికగ (ఆక్షన్) చేసిచూపించాలి మరియు ఇతర పిల్లలు దానిని కనిపెట్టాలి.

కంఠత వాక్యం

ప్రతి కంఠత వాక్యం పాఠముకు సంబంధించినదిగా ఉన్నది. కంఠత వాక్యమును మరికొంత ఆసక్తికరముగ మార్చేందుకు ఏదైనా ఆట ఆడించండి.

## విద్యార్థుల పుస్తకాలు

విద్యార్థుల పుస్తకములోని వినోద ఆటలను పూర్తీ చేయుటకు పిల్లలు ఇష్టపడతారు. పద వినోదం మరియు చిత్రములకు రంగులు వేయడం ద్వారా పత్రీ పాఠమును మరింత బలోపేతం చేస్తుంది. పద వినోదంలోని విలువ, మానవత్వం మరియు న్యాయము వంటి పదములను గూర్చి చర్చించండి మరియు పిల్లల దృష్టిలో ఆ పదములకు అర్థము ఏమైయున్నవని అడగండి.

## ప్రశ్నోత్తరాలు (పెద్ద విద్యార్థులకు)

వయస్సులో పెద్దవారి ప్రపంచములో జీవితము సంక్లిష్టంగ ఉంటుంది. ప్రతి కష్టకరమైన సమస్యకు జవాబు ఎవరైన ఇస్తే అది మనకు సంతోషమును కలిగించదా? అయితే చాల మార్లు మనకు అలా జరగదు మరియు మనకు సాధ్యమైనంతవరకు మనము శ్రేష్ఠమైన ముగింపుకు వస్తాము. పెద్ద విద్యార్థులు యుక్తవయస్సును సమీపిస్తున్నారు. సండే స్కూల్లో క్లిష్టమైన ప్రశ్నలను ప్రక్కకు సెట్టి ప్రతి దానికి మనము కేవలము “సరియైన జవాబులు” వారికి

## కార్యక్రమాల పట్టి

ప్రారంభము

- ఆహ్వానము
- పాట

నాటిక మరియు పాఠం

- నాటిక 1వ భాగము
- పాఠం
- నాటిక 2వ భాగము

కార్యకలాపాలు

విద్యార్థుల పుస్తకములోని వాటిని చేయుచున్నప్పుడు లేక అల్పాహారం తినుచున్నప్పుడు వంటి ఇతర కార్యకలాపాలను చేస్తునప్పుడే జీవిత చరిత్ర మరియు న్యాయపు భాగమును ముగించండి.

- కంఠత వాక్యం
- విద్యార్థుల పుస్తకాలు
- ప్రశ్నోత్తరాలు (పెద్ద పిల్లలకు)
- ఆట (ఇష్టముంటే)

ముగింపు

- ఇవ్వబడిన పని
- సహాయపడే కార్డులు

ఇష్టూవుంటే, అది వారిని తర్ఫీదు చేయదు మరియు వారు తమంతట తాము యోచన చేసి పరిశుద్ధ గ్రంథములోనుండి జవాబును వెదకలేరు. ఇటువంటి క్లిష్టమైన ప్రశ్నలను ఎదుర్కున్నప్పుడు మరియు వాటికి తమ కాలేజీ ప్రొఫెసర్ల ద్వారా అలాగే ఉద్యోగ స్థలములో వారి యజమానుల ద్వారా మాత్రమే జవాబులను వినుచున్నప్పుడు వారు తప్పిపోయి ఎంతో గందరగోళానికి గురవుతారు. దీనికి బదులుగ, పెద్ద విద్యార్థులు క్లిష్టకరమైన ఆలోచన కలిగియుండుటకు ఈ భాగమును ఉపయోగించండి. పెద్ద విద్యార్థుల మధ్య చర్చను ప్రారంభించండి. వారికి "సరియైన జవాబు" ఇవ్వకండి అయితే వారంతట వారే మంచి నిర్ణయాలు తీసుకొనులాగున నమ్రతగా వారిని నడిపించండి. ఉపాధ్యాయులకు సహాయకంగా ఉండుటకు ఇటువంటి క్లిష్టకరమైన ప్రశ్నలకు మేము కొన్ని జవాబులను ఇచ్చియున్నాము.

**ఆట**

పిల్లలతో ఒక ఆటను ఆడండి! పిల్లలకు ఆటలు చాల ప్రాముఖ్యము. అవి వారిలో సామజికమైన నైపుణ్యాలను బలపరస్తాయి. అంతమాత్రమే కాదు, అవి వారికి సంతోషం కలుగజేస్తాయి! పిల్లలు వారి స్నేహితులను మీరు ఏర్పరచిన ఈ వినోదకరమైన తరగతికి ఆహ్వానించినప్పుడు, యేసును గూర్చి అనేకమంది పిల్లలు వచ్చి వినులాగున చేయుటకు ఇది ఒక ఉపకరణముగా వాడుకోవచ్చు.

## అభ్యాసము - చేయవలసిన పని

వాక్యమును విని దానిని పాటించకపోతే దానివలన ఎటువంటి ప్రయోజనముండదని లేఖనము చెప్పుచున్నది (యాకోబు.1:22-25). పిల్లలు నేర్చుకున్న వాటిలో దేనినైన తమ జీవితములో అన్వయించుకొనులాగున పిల్లలకు తర్ఫీదు ఇవ్వండి. గడచిన వారం ఇవ్వబడిన అభ్యాసమును పూర్తీ చేసిన పిల్లలను ప్రశంసించండి, వీలైతే వారికి చిన్న బహుమానము లేక ఒక చాక్లెట్ ఇవ్వండి.

## కార్డులు

ఈ కార్డులను హాజరైన వారికి ఇవ్వండి. ప్రతి కార్డు మీద ఒకవైపు అందమైన చిత్రము మరొక వైపు ఒక కంఠత వాక్యం ఉంటుంది.

# రాజరికమా లేక వ్యవసాయకుడా?

01



**బేత్లెహేముకు ప్రయాణించడం : లూకా.2:1-5**

## నాటిక (మొదటి భాగము)

ప్రతినిధి న్యాయ బృందంతో కలిసి నాయకుడు మరియు పరిశోధించు వారిని మొదట సారి కలుస్తాడు. న్యాయ బృందం యొక్క బాధ్యతలను గూర్చి నాయకుడు క్లుప్తంగా వివరిస్తాడు : టైం మెషిన్ ద్వారా కాలంలో ప్రయాణించి వెనుకటి కాలములోనికి వెళ్లి యేసు జీవితమును సాక్షాత్తూ చూడాలి, న్యాయమును గూర్చిన ఉదాహారణలను పరిశోధించాలి మరియు ఆధునిక కాలములో యేసును అనుసరించాలి. నాయకుడు మరియు పరిశోధకుడు కాలములో ప్రయాణించుటకు ప్రతినిధి సహాయపడతాడు. యేసు తల్లిదండ్రులను కలవడం, వారు నివాసం ఉన్న ప్రాంతమును మరియు సమాజమును చూసి రావడం ఈనాటి లక్ష్యమైయున్నది. టైం మెషిన్ను కంట్రోల్ చేసేవారికి (ఒక వ్యక్తి ఈ పాత్రను చేయవచ్చు లేకపోతే ఊహించుకోవచ్చు) సిగ్నల్ ఇచ్చి నాయకుడు, పరిశోధకుడు మరియు ప్రతినిధితో కలిసి టైం మెషిన్లోకి ఎక్కుతాడు. అన్ని నాటికలలో ఈ సమయములో వీలుంటే టైం మెషిన్ను కొంత కదలాడించండి మరియు కాలములో ప్రయాణించు సమయములో ఏదైనా శబ్దాలు చేయండి. ముఖ్య పాఠమును బోధించండి తర్వాత ఈ పాత్రలలో ఉన్నవారు నాటికలోని రెండవ భాగములో తిరిగి వస్తారు.

## 1వ పాఠం

యౌవ్వన దంపతులు చాలా దూరం నుండి ఎండలో దుమ్ములో ప్రయాణం చేసివచ్చారు. ప్రతి ఒక్కరు తమ తమ స్వగ్రామముకు వెళ్లి లెక్కించబడాలని ఆ దేశపు రాజు ఆజ్ఞ ఇచ్చాడు. అందుకని, వాళ్ళు 5 రోజుల ప్రయాణం అంత దూరంలో ఉన్న తమ స్వగ్రామమైన బేత్లెహేముకు ప్రయాణం కట్టారు. అప్పటి కాలములో కార్లు, బస్సులు, ఎయిర్లైన్లు లేవు మరియు ఆ కాలములో సైకిల్లు కూడా ఉండేవి కాదు కాబట్టి వారు నడచుకుంటూ వెళ్లారు. బహుశః వారిదగ్గర గాడిద ఉండియుండవచ్చు కానీ వాళ్ళు నడిచివెళ్లియుంటారు. వారితోపాటు ఇంకా చాలా మంది నడచుకుంటూ వెళ్ళుండవచ్చు.

యోసేపు మరియు మరియా వివాహము చేసుకొనుటకు ప్రధానము చేయబడిన యౌవ్వనస్థులుగా ఉన్నారు. వారు ధనవంతులు కారు. యోసేపు వడ్రంగి పని చేసేవాడు మరియు మరియా ఒక యౌవ్వనస్తురాలుగా ఉండెను. వారు విశేషముగా కనిపించుటకు వారి దగ్గర ఏమియు లేదు. అయితే యోసేపు మరియా విశేషమైన వారే. వారిద్దరూ ఇశ్రాయేలు పాత రాజైన దావీదు వంశస్థులైయుండిరి. ఇది చాలా ప్రాముఖ్యము ఎందుకంటే దావీదు చాలా గొప్ప రాజుగా ఉండెను మరియు “దేవుని హృదయానుసారుడు” అని అతడు పేరుగాంచియుండెను. వారి పితరులు రాజులైయుండి నందున యోసేపు మరియా ఇద్దరు రాజ కుటుంబ సభ్యులుగా ఎంచబడియున్నారు. వారిద్దరు లేక వారి పిల్లలు రాజుగా నియమించబడడానికి న్యాయబద్ధముగా అర్హులైయున్నారు! అయితే, ఈ సమయములో, ఇశ్రాయేలు ప్రాంతముకు వారి స్వంత రాజు ఎవ్వరు లేకపోయిరి. వారు బేత్లెహేముకు ప్రయాణించుటకు కారణమైన కైసర్ అనే వేరొక్క రాజు ఏలుబడిలో వారున్నారు.

ఇది చాలా ఆశ్చర్యకరమైన సంగతి ఎందుకంటే బేత్లెహేములో మెస్సియా అనే క్రొత్త రాజు జన్మించునని దేవుని పక్షముగా మాట్లాడు ప్రవక్తలు ముందుగానే ప్రవచించియుండిరి. ఇది దావీదు పట్టణము మరియు వాళ్ళు దావీదు వంశస్థులైయున్నారు.
వేదిక సిద్ధపరచబడియున్నది. నూతనమైన గొప్ప రాజు జన్మించు స్థలముకు రాజ వంశస్థులైన దంపతులు ప్రయాణమై వెళ్ళుచున్నారు. ఇది సామాన్యమైన విషయము కాదు కానీ దేవుడు నియమించిన గొప్ప ప్రణాళికయైయున్నది.
అయితే, వాళ్ళు రాజ వంశస్థులా లేక సామాన్య ప్రజలా? వాళ్ళు ఈ రెండు కోవలకు చెందినవాళ్ళు!
మనము కూడా ఆయన పిల్లలుగా ఉండుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు! వాస్తవానికి, మనము దేవుని కుమారులు మరియు కుమార్తెలుగా మార్చుటకు అర్హతలేని మనకు ఆ అర్హతను కలిగించుటకొరకు దేవుడు యేసును ఈ లోకమునకు పంపాడు! నీవు దేవుని బిడ్డగా ఉన్నావా? దేవుణ్ణి నీవు "నాన" (తండ్రి) అని పిలవగలవా?

## కంఠత వాక్యం 1

1 పేతురు 2:9 "చీకటిలో నుంచి అద్భుతమైన వెలుగులోకి మిమ్మల్ని పిలిచిన ఆయన ఉత్తమ గుణాలను మీరు ప్రకటించాలి. అందుకోసం మీరు ఎన్నికైన వంశంగా రాచరిక యాజక బృందంగా, పరిశుద్ధ జనాంగంగా, దేవుని ఆస్తి అయిన ప్రజగా ఉన్నారు."

## నాటిక (రెండవ భాగము)

పాఠము అయిన తర్వాత నాయకుడు, పరిశోధించువాడు మరియు ప్రతినిధి టైం మెషిన్ ద్వారా ప్రస్తుత కాలమునకు తిరిగి వస్తారు. వారు చూచిన సంగతులను గూర్చి వివరిస్తారు : యోసేపు మరియా సామాన్యమైన ప్రజలుగానే ఉన్నారని మరియు ఇతరులతో పోల్చినప్పుడు ఏమాత్రము వేరుగా లేరని వారు చెప్తారు. చరిత్రలో యోసేపు మరియాలు గొప్ప వారుగా మిగిలిపోయారన్న విషయం మరియు దేవుడు తన కుమారుని సంరక్షించుటకు వీళ్ళను ఎన్నుకొన్న విషయం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రతినిధి ఇంతవరకు ఇతరులను విలువలేని వారని తిరస్కరించేవాడనని ఒప్పుకుంటూ, అతడు ఎదుర్కొనే ప్రతి ఒక్కరు దేవుని దృష్టిలో గొప్పవారు కాబట్టి ఇక మీదట ఎవరిని చులకనగా చూడడని గ్రహించాడు.

## న్యాయము 1


దీన పరిస్థితులలో ఉన్నవారికి ఇతరులకన్న తక్కువ విలువ లేక తక్కువ హక్కులు ఉంటాయని ఆలోచించడం సులభమే. అయితే ప్రజలందరూ దేవుని సృష్టియే. ఆయన ప్రతి ఒక్కరికి విలువనిస్తాడు మరియు యేసు క్రీస్తు ద్వారా దేవుని కుమారులు కుమార్తెలుగా మార్చబడుటకు వాళ్ళకి ఒక మార్గమును దయచేస్తాడు.

## జీవిత చరిత్ర (తండ్రి) 1

తన కుటుంబాన్ని సంరక్షించడం అనేది తండ్రియొక్క ప్రాథమిక భాధ్యతయైయున్నది. అనగా పిల్లలను సంరక్షించడంలో మరియు వారిని శిక్షించడంలో తల్లికి సహాయం చేయడమేకాకుండ, వారి అవసరతలను తీర్చుటకు లేక వారిని పోషించుటకు తండ్రి మార్గాలను వెదకాలి. ప్రతి బిడ్డ యొక్క విశేషమైన అవసరాలను గమనించుటలో అతడు జాగ్రతవహించాలి, తర్వాత ఆ విశేషమైన సామర్థ్యాన్ని పిల్లల్లో పెంచడానికి తల్లిదండ్రులిద్దరు కృషిచేయాలి.

*భాధ్యతలు:* తన వ్యక్తిగత ఆలోచనలను, ఇష్టాయిష్టాలను ప్రక్కన పెట్టి, కుటుంబము యొక్క అవసరతలను తీర్చుటవైపు అతని జీవితాన్ని కేంద్రీకరించులాగున నేర్చుకోవాలి. సహజముగా తల్లి పిల్లలతో నేరుగా పనిచేస్తుంది కాబట్టి, తండ్రి ఆ విషయములో తల్లికి తోడ్పడగలడు మరియు తల్లికి అవసరమైన మానసిక అలాగే భౌతికమైన సహాయమును ఎలా చేయగలడో అనే విషయములో జాగ్రత్త వహించాలి. అతని వృత్తి మరియు జీవితములో తీసుకొనే నిర్ణయాలు అతని మీదే కాకుండా అతని భార్య మరియు పిల్లలు మీద కూడా ప్రభావం చూపుతాయని తండ్రి గ్రహించాలి.

*అవకాశాలు :* ఫలబరితమైన జీవితము జీవించునట్లు తండ్రి తన కుటుంబమును ప్రేరేపించగల ఒక గొప్ప అవకాశమును కలిగియున్నాడు. *యౌవనకాలమందు పుట్టిన కుమారులు బలవంతుని చేతిలోని బాణములవంటివారు. వారితో తన అంబులపొది నింపుకొనినవాడు ధన్యుడు* అని కీర్తనలు.127:4-5 వచనాలలో వ్రాయబడియున్నది. కనానులో అతని కుటుంబము శ్రేష్ఠమైన జీవితము కలిగియుంటారని అబ్రహాము తండ్రియైన తెరహు అనేక దర్శనములు కలిగియుండెను (ఆది.11:31). నాగరికతకు మూలమైన ఊరను పట్టణమును అతడు విడచివచ్చి వేరొక పట్టణమును కట్టెను. అయితే అతని కుమారుడైన అబ్రహాము వాగ్దాన దేశమైన కనానుకు వెళ్ళుటకు ఎక్కువ ఆసక్తిగలవాడై ఇంకా ముందుకు ప్రయాణించెను. ఒక తండ్రి భావి తరము వారిమీద అత్యంత ప్రభావమును చూపగలడు.



### ప్రశ్నోత్తరాలు 1

నేను దేవుని బిడ్డనని ఎలా తెలుసుకోగలను? (యోహాను.1:12-13 వచనాలు చదివి దానిని గూర్చి చర్చించుటకు సమయం కల్పించి పిల్లలను నడిపించండి.)


నేను తప్పులు చేస్తే, దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకుంటానా? (అవును... వారి విలువలు తప్పుగా ఉన్నప్పుడు అనేక మంది సమస్తమును కోల్పోయినవారున్నారు అయితే తమ ఆశీర్వాదములకొరకు పోరాడినవారు కూడా ఉన్నారు!).

దేవుడు నా నుండి ఏమి కోరుకుంటున్నాడు? (మనమందరమూ దేవుని వివిధ వరములను మరియు సామర్థ్యములను పొందుకొనియున్నాము. దేవుడు తన మహిమను ఈ లోకములో కనుపరచుటకు మరియు ఆయనకొరకు అనేకులను సంపాదించుటకొరకు మనలందరిని వివిధ రీతిలో వాడుకుంటాడు. మనకివ్వబడిన వరములను కాదని కొన్ని సార్లు మన బలహీనతల ద్వారా ఆయన తన మహత్యాన్ని కనుపరచుకోగలడు. ఆయన కోరిన ప్రతి విషయమును చేయగలిగిన సిద్ధ మనస్సును ఆయన ఎక్కువగా లక్ష్యపెట్టును.)


యోసేపు మరియా వెళ్ళవలసిన స్థలము పేరు ఏమిటి? (బేత్లెహేము)

యోసేపు మరియాల కాలములో రైలు ఉండేనా? (లేదు, అప్పటి కాలములో గాడిదలు లేక గుఱ్ఱములు, కొన్ని సార్లు ఒంటెలతో నడిపించబడే బండ్లు మాత్రమే ఉండేవి.)

## వినోద ఆటలు 1










## ఆట 1

***గోనిసంచి ఆట***



ఆలుగడ్డ సంచులు లేక పిల్లలు దానిలో కళ్ళు పెట్టుకునేంత పెద్దగ ఉన్న కొన్ని గోనిసంచులను తీసుకోండి. ఒక్కొక్కరు ఒక్క సంచి తీసుకొని అందులు తమ కాళ్ళుపెట్టి కట్టుకొని, ప్రారంభ గీత దగ్గర నుండి ముగింపు గీత దగ్గర వరకు గెంతుతూ వెళ్ళాలి. ప్రారంభ గీతను గలిలాయ అని ముగింపు గీతను బేత్లెహేమని పేర్లు పెట్టడం ద్వారా ఈ ఆటను పరిశుద్ధ గ్రంథములోని కథకు సంబంధించినదిగ చేయవచ్చు. ఒకవేళ ఎక్కువమంది పిల్లలు ఉంటె, మంచి ప్రవర్తన కలిగిన పిల్లలను ఎన్నుకొని వారితో ఈ ఆటను ఆడించండి. పిల్లలను జట్టులుగా విభజించి వారితో రిలే ఆటలాగ దీనిని ఆడించవచ్చు.




## అభ్యాసము 1

మీరు సామాన్య వ్యక్తి అని చెప్పడానికి 5 కారణాలు మరియు మీరు దేవుని కుటుంబ సభులుగా ఉన్నందున రాజరికము కలిగియున్నారని చెప్పడానికి 5 కారణాలు చెప్పండి. ఉదాహరణకు : మా ఊరులో ఎవరికీ నా పేరు తెలిదు. దేవుడు నన్ను ఎరిగియున్నాడు మరియు ఆయన జీవ గ్రంథములో నా పేరును వ్రాసియుంచియున్నాడు.

# ఒక గొప్ప స్నేహితుడు

02



**యోసేపు మరియాను పెళ్లి చేసికొనెను : మత్తయి.1:18-25**

## నాటిక (మొదటి భాగము)

టైం మెషిన్ యొక్క యాంత్రిక శాస్త్రము గూర్చి సరియైన అవగాహన నాయకుడికి లేదనే పుకారును ప్రతినిధిగా ఉన్నవాడు పరిశోధకునితో చెప్పాడు. వారిద్దరూ నాయకుడితో కలిసి యేసు జీవితములోని కథను చూచుటకు కాలములో వెనుకకు ప్రయాణించవలసినప్పుడు తిరిగి రాలేమేమో అని భయపడి టైం మెషిన్లోకి వెళ్ళుటకు కొంత సంశయించారు.

## పాఠం 2

యోసేపుకు ఒక పెద్ద సమస్య ఎదురైంది. అతనికి ప్రధానము చేయబడిన మరియా అనే అమ్మాయి ఒక బిడ్డకు జన్మనివ్వబోతుంది. అయితే పెళ్లి చేసుకున్న వారు మాత్రమే పిల్లలను కనగలరని అందరికి తెలుసు. మరియాకు హాని కలుగకుండ ఉండుటకు వారి ప్రధానమును రద్దు చేయాలని యోసేపు నిర్ణయించుకున్నాడు. అయితే, స్వప్నమందు దేవుని దూత అతనికి కనబడి మరియాకు పుట్టబోవు బిడ్డ దేవునివలనే కలిగెనని, మరియాను పెళ్లి చేసుకొనుటకు భయపడకూడదని యోసేపుకు చెప్పింది. ఆయన తన ప్రజలను వారి పాపములనుండి విడిపించును గనుక ఆ బిడ్డకు యేసు అను పేరు పెట్టాలని కూడా ఆ దూత చెప్పింది. యోసేపుకు చెప్పబడిన సంగతులన్నిటిని జరిగించెను.

యోసేపు మరియాకు ఒక గొప్ప స్నేహితుడుగా ఉండెను! మరియా గూర్చి అతడు మంచినే ఆలోచించి, ఆమెను నమ్మెను మరియు ఆమె పక్షమున నిలువబడెను.

మీరు చేయని నేరానికి మీరు ఎప్పుడైనా దోషిగా నిలబడినారా? లేక మీ గూర్చి అబద్ద పుకారును ఎవరైనా చేసారా? ఇటువంటి పరిస్థితులలో మిమ్మల్ని నమ్మి మిమ్మల్ని సంరక్షించు ఒక స్నేహితుడు ఉంటె ఎంత అద్భుతంగ ఉంటుంది కదా?

సామాజిక మాధ్యమాలలో లేక సమాజములో పుకార్లు చేయడం చాలా సులభము. ఎన్నో అబద్ద ఆరోపణలు మరియు పుకార్లు ఆరంభమై చుట్టు చుట్టాయి. ఇవి ఒక వ్యక్తిని ఎంతగానో బాధపరస్తాయి.

మీరు ఎవరికైనా మంచి స్నేహితునిగా ఉండవచ్చు! ప్రజలను గూర్చి చేయబడిన పుకార్లను మీరు అంగీకరించకండి. దీనికి బదులుగ మీరు నిజమైన స్నేహితునిగా ఉండండి. తప్పుడు ఆరోపణలు చేయబడిన వారి పక్షమున మీరు నిలబడండి. ఒక వ్యక్తిని గూర్చి తప్పుడు సమాచారాన్ని ఆన్లైన్లో పెట్టకండి. తప్పుడు సమాచారాన్ని మీరు ఎప్పుడు ఫార్వర్డ్ (వేరే వాళ్ళకి పంపకండి) చేయకండి.

ఇటువంటి స్నేహమును మనము యేసుతో కలిగియున్నాము. మనలను గూర్చి ఎప్పుడు మంచి సంగతులను చెప్పుటకు యేసు తండ్రియైన దేవునియొద్ద ఉన్నాడు అని 1 యోహాను.2:1వ వచనములో వ్రాయబడియున్నది.

## కంఠత వాక్యం 2

యాకోబు పత్రిక 4:11 "సోదరులారా, మీలో ఒకరికొకరు వ్యతిరేకంగా మాట్లాడకండి. తన సోదరుడికి వ్యతిరేకంగా మాట్లాడేవాడు లేక తీర్పు తీర్చేవాడు ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు. ధర్మశాస్త్రానికే తీర్పు తీరుస్తున్నాడు. ధర్మశాస్త్రానికి తీర్పు తీరుస్తున్నావంటే ధర్మశాస్త్రానికి నువ్వు లోబడడం లేదని అర్థం. ధర్మశాస్త్రానికే న్యాయాధిపతిగా వ్యవహరిస్తున్నావని అర్థం."

## నాటిక (రెండవ భాగము)

ముఖ్య పాఠం తర్వాత, వాళ్ళు తిరిగి ప్రస్తుత కాలములోనికి వచ్చేందుకు సిద్ధపడుచుండగా, టైం మెషిన్ చెడిపోయి ఆగిపోయింది. అందులో ఉన్న ప్రతినిధులకు ఏమి చేయాలో తెలియలేదు కానీ నాయకుడు ఆ మెషిన్ వెనకకు వెళ్ళి, అది మరల పనిచేయునంతవరకు ఏవో రిపేర్లు చేసాడు. ప్రస్తుత కాలమునకు వారు తిరిగి వచ్చినప్పుడు, తమ నాయకుని గూర్చిన పుకార్లను నమ్మకూడదని ఆ ఇద్దరు ప్రతినిధులు గ్రహించారు మరియు అటువంటి పుకార్లను ఇక ముందు ఎవరికి చెప్పకుండ ఆపారు.

## న్యాయము 2


చాలా సార్లు, మనము ఇతరులలో తప్పులు వెదుకుతుంటాము. మనము వారికంటే మంచివారమని ఒక మంచి భావనను మనలో పుట్టిస్తుంది. అయితే మనమందరమూ పాపము చేసిన వారమే. అదృష్టవశాత్తు, మన పాపముల నుండి విడిపించబడుటకు దేవుడు మనకు రక్షణను అనుగ్రహించియున్నాడు. రక్షించబడని ప్రజలు పశ్చాత్తాపం చెందుతారని వారిపైపు దేవుడు ప్రేమతో మరియు నిరీక్షణతో చూస్తున్నాడు. దేవుడు ప్రజలను చూస్తున్న విధములోనే మనము ప్రజలను చూడాలి.

## జీవిత చరిత్ర (వకీలు) 2

ప్రజల పక్షముగా మాట్లాడుటయే వకీలు యొక్క పనియైయున్నది. ఇదే మీ ఉద్యోగమైయున్నట్లయితే, ప్రజలను రక్షించుటలో వారికి సహాయపడే వకీలు దేవునికి అవసరమైయున్నారని తెలుసుకొనుట బహు సంతోషమును కలిగిస్తుంది. తమ్మును తాము సంరక్షించుకోలేరని పేదరికములోనున్న వారిని మరియు అవసరతలోనున్న వారిని ప్రజలు అనేక మార్లు చులకనగా చూస్తారు.

*పేదలకును తలిదండ్రులులేనివారికిని న్యాయము తీర్చుడి శ్రమగలవారికిని దీనులకును న్యాయము తీర్చుడి. కీర్తనలు.82:3*

*బాధ్యతలు :* వకీలుగా ఉన్నవారు చట్టం గూర్చి తెలుసుకొనియుండడం వారి బాధ్యత అయితే దానితోపాటు సమాజములోని కోర్టులో ఎటువంటి సంగతులు చోటుచేసుకుంటున్నాయన్న అవగాహన కూడా కలిగియుండాలి. పేదరికంలోని వ్యక్తిని ఇబ్బంది పెడుతున్న వ్యక్తి మరియు పేదరికంలోని వ్యక్తి మరియొక్క వ్యక్తిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి మధ్యలో ఉన్న తేడాను కనిపెట్టడం కష్టకరముగా ఉంటుంది.



*అవకాశాలు :* వకీలుగా తర్ఫీదు పొందిన వారు న్యాయముకొరకు తమ దగ్గరకు వచ్చిన వారికి మాత్రమే న్యాయము చేయడం కాకుండా సమాజమును కూడా సంరక్షించువారిగ ఉండి సమాజములో ఒక మంచి స్థానములో ఉండాలి. వారు అన్ని వర్గాల ప్రజలతో చాలా నైపుణ్యంగ మాట్లాడగలరు కాబట్టి వారు ఒక మంచి ఉద్దేశ్యములకొరకు నిలబడి దేవుని ఉద్దేశ్యములను చాలా సులువుగా ప్రజలకు తెలియజేయగలరు. వారు సమాజములోని అంతరంగ కార్యములను చూడగలరు మరియు ఏమి చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని ఆలోచన చేయగలరు.


## ప్రశ్నోత్తరాలు 2

1. యేసు నా వకీలుగా ఉన్నప్పుడు, నేను ఏమైనా చేసి దేవుని ఎదుట న్యాయముగా ఉండగలన? (మనము క్షమాపణ అడిగినప్పుడు ఎంత ఘోరమైన పాపమునైన దేవుడు క్షమిస్తాడు. అయితే మనము ఏమైనా చేసి దేవుని ఎదుట నితివంతులుగా కనబడలేమని యేసు క్రీస్తు స్పష్టముగా చెప్పియున్నాడు. యేసు క్రీస్తుయందు విశ్వాసముంచునది పరలోకములోనికి ప్రవేశించుటకు ఒక అర్హతగా ఉన్నది కానీ మంచి పనులు ద్వారా మనము పరలోకము చేరలేము. ఒకరు యేసును విశ్వసించినప్పుడు మంచి ఫలము ఫలించులాగున పరిశుద్ధాత్మ వాని హృదయములో కార్యము చేయును. భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుడి అని పౌలు మనకు చెప్పియున్నాడు. మిమ్మల్ని మీరు రక్షించుకోలేరు కానీ మనలను రక్షించుటకు దేవుణ్ణి మనము నమ్మగలము)
2. చెడ్డవారైన ప్రజలు ఎందుకున్నారు?
   మనము చేసిన క్రియల ఆధారముగా నిత్యత్వములో దాని ఫలము అనుభవిస్తామని చాలామంది దేవునియందు విశ్వసించరు మరియు ఆయన వాక్యమును నమ్మరు. చాలామంది కఠిన హృదయము కలిగినవారై దేవుణ్ణి మరియు ఆయన ప్రజలను తిరస్కరిస్తారు. చాలా సార్లు తమ్మును తాము అంతరంగంగ గాయపరచుకొనుచున్నారు కాబట్టి వాళ్ళు ఇతరులను కూడా గాయపరస్తారు. ఉదాహరణకు, కంప్యూటర్లను హ్యాక్ చేసి నష్టము కలుగజేయువారు, ఇతరులపైన ఆధిపత్యం చేయట ప్రమాదకరమని భావిస్తుండవచ్చు. మనపట్ల దేవుని ప్రేమ గొప్పదిగా, అద్భుతమైనదిగా మరియు పరిశుద్ధమైనదిగా ఉన్నది. దీనిని లోకము అర్థం చేసుకోలేదు లేక అంగీకరించనూలేదు.
3. నేను విన్న పుకారు నిజమైనదా అని ఎలా తెలుసుకోగలను? ఆ పుకారుతో నేనేమి చేయాలి?
   పుకార్లు నిజమైనవైన లేక అబద్ధమైన మనము ఎప్పుడూ పుకార్లు చేయకూడదు. వేరే ప్రజలను గూర్చి చెడ్డ సమాచారమును గూర్చి తెలుసుకోవలసిన అవసరత ఇతరులను సంరక్షించు అధికారములో ఉన్నవారికి మాత్రమే ఉంటుంది. వివేకము కలిగి నడుచుకొనుటకు ఒక యౌవనస్తులుగా ఉన్న మీరు మీ తల్లిదండ్రులను లేక ఉపాధ్యాయులను లేక పాస్టర్లను వంటి నమ్మకస్తులను సంప్రదించగలరు.
4. యోసేపు ఎటువంటి సవాళ్ళను ఎదుర్కొన్నాడు? దానివలన వచ్చిన లాభములేంటి?
   స్థానికంగా మరియు తాత్కాలికమైన ప్రఖ్యాతి, ఉద్యోగమూ, ఇల్లు, భవిష్యత్తులో నాయకత్వము... దేవుని కొరకు పిల్లలను పెంచడం, పరిశుద్ధ గ్రంథములో పేరు, నీతిమంతుడుగా నిత్యత్వములో ప్రఖ్యాతిగాంచాడు.


5. యోసేపు కలలో ఏమి జరిగింది?

దేవదూత అతని కలలో కనిపించి మరియాను తన భార్యగా చేసుకోవాలని చెప్పాడు.

## వినోద ఆటలు 2










## ఆట

***రిలే ఆట***

పిల్లలను జట్టులుగా విభజించండి. గది చివర ఒక తెల్లని బోర్డు లేక ఒక పెద్ద కాగితము పెట్టండి. మీరు “గో” అని అనగానే, ప్రతి జట్టులోనుండి ఒక్కొక్కరు పరుగెత్తుకుని వెళ్లి కంఠత వాక్యంలోని మొదటి పదమును వ్రాస్తారు. పెన్ను తీసుకుని వెనుకకు తిరిగి పరుగున వచ్చి, జట్టులోని మరొకరికి ఆ పెన్ను ఇస్తారు. వాళ్ళు పరుగెత్తుకుని పోయి వాక్యంలోని తరువాతి పదమును వ్రాస్తారు. ఇలా కంఠత వాక్యంను ఏ జట్టు మొదట పూర్తి చేస్తారో వాళ్ళే ఈ ఆటలో విజేతలుగా నిలుస్తారు.






## అభ్యాసము

ఈ వారంలో మీరు ఏదైనా పుకారును విన్నట్లయితే, అది కేవలము పుకారని బహిరంగంగా చెప్పండి. ఆ పుకారు అబద్ధమైయుండవచ్చు కాబట్టి ఆ వ్యక్తిని గూర్చి మంచే ఆలోచిస్తాం అని చెప్పండి.

# రాజరిక జననమా లేక దీన జననమా

03

## యేసు జననము : లూకా.2:4-20



### నాటిక (మొదటి భాగము)

నాయకుడు ఈ దినపు ప్రణాళికను పరిశీలించువాడు మరియు ప్రతినిధితో చర్చిస్తాడు. తనకు ఎక్కువ అనుభవముంది కాబట్టి తనే పశుల తొట్టికి వెళ్లి చూడాలని పరిశీలించువాడు ఆలోచిస్తాడు. అయితే పరిశీలించువాడు మరియు ప్రతినిధి కాపరుల దగ్గరకు వెళ్ళాలని మరియు నాయకుడు నేరుగా పశుల తొట్టి దగ్గరకు వెళ్తాడని చెప్పాడు. వారి లక్ష్యం కొరకు టైం మెషిన్ ఎక్కేటప్పుడు పరిశీలించువాడు చాలా అసంతృప్తి భావన కలిగియున్నాడు.

### పాఠం 3

గొఱ్ఱెలు తెలివైన పశువులు కావు అయితే వాటిని తినడానికి చాల రుచిగా ఉంటాయి కాబట్టి వాటిని జాగ్రతగా చూసుకోవాలి. గొఱ్ఱెలను కాయడం కష్టమైనా పనికాదు. ఈ పనికొరకు విశేషమైన శిక్షణ అవసరం లేదు లేక కాలేజీలో డిగ్రీ అవసరంలేదు. అయితే ఈ పనికి ధైర్యవంతులు మరియు నమ్మకస్తులు కావాలి. ఇక్కడ వచ్చిన చిక్కు ఏమిటంటే గొఱ్ఱెలు ఒక్క రోజైన సెలవు తిసుకోవు గనుక కాపరికి కూడా ఒక్క రోజైన సెలవు ఉండదు. ఇది చాల చిరాకు తెప్పించే పని.

లూకా.2:8-20 వచనాలు చదవండి.

యేసును గూర్చి సామాన్య ప్రజలకు మొదట చెప్పాలని దేవుడు నిర్ణయించుకున్నాడు. నేను ఆ స్థానములో ఉన్నుంటే ధార్మిక నాయకులకు లేక ప్రఖ్యాతిగాంచిన ప్రజలు చెప్పుండవచ్చు కానీ దేవుడు గొఱ్ఱెల కాపరులను ఎన్నుకున్నాడు. యేసు తన జీవిత కాలమంతా ధనికులతో లేక ప్రఖ్యాతిగాంచినవరోతో సమయం గడపలేదు కానీ సామాన్యమైన ప్రజలతో సమయం గడిపడానికి ఇష్టపడ్డాడు.

యేసు ఈ విధంగా ఎందుకు చేసాడు? కేవలము ధనికులు, శక్తివంతులు మరియు ప్రఖ్యాతిగాంచిన ప్రజలను మాత్రమే రక్షించుటకు యేసు రాలేదు. ఆయన ప్రజలందరిని రక్షించుటకు వచ్చాడు మరియు దీనిని సాధించుటకొరకు మనము స్నేహితునిగా స్వీకరించగల ఒక సామాన్యమైన వ్యక్తిగా మారాడు.

ఆయన ఖరీదైనా అడిగియుండవచ్చు కానీ ఆయన అవసరానికి మించి ఏమియు కలిగియుండలేదు. ఆయన అనేకులను సేవకులుగా పెట్టుకొనియుండవచ్చు అయితే ఆయన ఇతరులకు సేవ చేయుటకు ఇష్టపడ్డాడు. ఆయన సుందరమైన రాజ భవనం కలిగియుండవచ్చు అయితే ఆయన తల దాచుకోవడానికి కూడా స్థలము లేకుండెను అని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆయన రాజ భోజనం భుజించవచ్చు కానీ ఆయన ఇంకొకర విందులో ద్రాక్షారసమును చేసి పరుల ఆకలిని తీర్చాడు. ఈ విధముగా మనల్ని మనము యేసుతో పోల్చుకోవటానికి ఏ విధమైన ఆస్తి లేక అధికారం మనకు అవసరం లేదు.

## కంఠత వాక్యం 3

2 కొరింథీ పత్రిక 8:9 "మీకు మన ప్రభు యేసు క్రీస్తు కృప తెలుసు గదా? ఆయన ధనవంతుడై ఉండీ తన పేదరికం వలన మీరు ధనవంతులు కావాలని, మీ కోసం పేదవాడయ్యాడు."

## నాటిక (రెండవ భాగము)

వారి లక్ష్యం నుండి వెనుదిరిగి వచ్చాక, వాళ్ళు కాపరులతో కలిసి దేవదూతల సమూహమును చూసిన అద్భుతమైన దృశ్యాలను తలపోసుకొనుచు, వారక్కడ తీసిన ఫోటోలను చూపిస్తూ పరిశిలించువాడు మరియు ప్రతినిధి సంతోషముతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పరిశీలించువానికి ఇవ్వబడిన బాధ్యతను బట్టి అతని భావన ఎలా ఉందని నాయకుడు పరిశీలించువాడిని అడిగాడు. కాపరులతో కలిసి ఎక్కువ సమయం బయలులో గడిపినా, చివరికి దూతలు పాటలు పాడుటను చూడటమే కాకుండ వారితో కలిసి యేసును చూచుటకు అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని ఒప్పుకుంది.

## న్యాయము 3


యేసుకు అర్హత ఉన్న ఆయన ఘనత కోరలేదు కాబట్టి దేవుడు మనలను రాజ రాణిలుగా చేసియున్నాడని అట్టి భోగాలకొరకు దబాయించి అడగకూడదు కానీ మనము దీనత్వము కలిగియుండాలి.

## జీవిత చరిత్ర (కాపరి) 3

క్రొత్తగా ఉద్యోగం చేయాలనీ కోరే వారికి కాపరి అనేది ఉత్తమమైన పని. మోషే మరియు దావీదు మహాజు ఇద్దరు కాపరులుగ ఉండిరి. యేసు జననము గూర్చి చెప్పుటకు దేవుడు దూతలను కాపరుల యొద్దకు పంపెను.

*బాధ్యతలు :* కాపరిగా ఉన్నవాడు తన యజమానుని ఇష్టము అంటే గొఱ్ఱెలను పచ్చిక బయలుకు తీసుకెళ్ళి మరల వాటిని సురక్షితంగా ఇంటికి తోడ్కొని రావడం వంటివి తెలుసుకొనియుండాలి. కాపరిగా ఉన్నవాడు గొఱ్ఱెలను క్రూర మృగములనుండి, విష మొక్కలునుండి కొండలు లోయలలోనుండి కాపాడాలి మరియు వాతావరణంలోని మార్పులను అంచనా వేసి సురక్షిత స్థలముకు నడిపించాలి. గొఱ్ఱెలలో ఏది తప్పి పోకుండా లేక దొంగలు దొంగలించకుండా లేక అవి పొదల్లో చిక్కుకోకుండ ఉండుటకు వాటి లెక్క కాపరికి తెలిసియుండాలి.

*అవకాశాలు :* నీవు ఒక కాపరిగా పశువులను గూర్చి మరియు వాటిని ఎలా చూసుకోవాలనే అనేక విషయాలు నేర్చుకుంటావు. మంచి ఆహారం వాటి ఎదుగుదలకు తోడ్పడతాయి, అపాయం నుండి కాపాడినప్పుడు మీ పని మరింత సులభంగా మారుతుంది. మీరు వాటిని కాయుచున్నప్పుడు సండే స్కూల్ పుస్తకాలను తెచ్చుకొని కంఠత వాక్యం నేర్చుకోవచ్చు, చెప్పబడిన పాఠములను గూర్చి ఆలోచించండి మరియు ఆ పాఠములను మీ జీవితములో అన్వయించుకొండి.



## ప్రశ్నోత్తరాలు 3

1. అందరితో కలగలుపుకొనియుండడం అవసరం కదా? (దేవుణ్ణి ప్రథమ స్థానములో ఉంచుకొని పొరుగు వారిని ప్రేమించుటకు ఎదురైయే సమస్యలను గూర్చి వాళ్ళు చర్చించుకొనుటకు సమయం ఇవ్వండి. మనము అయినంతవరకు సమాధానముగా నడుకోవాలని (రోమ.12:18) ఇతరులను లక్ష్య పెట్టక

దేవుణ్ణి స్వతంత్రంగ వెంబడించాలని (యోహాను.21:22) పరిశుద్ధ గ్రంథము సెలవిస్తుంది. సమాధానముగా నడవాల లేక దేవుణ్ణి అనుసరించాలా లేక రెండు చేయగలమా అనే ఆలోచనలను పుట్టించు కొన్ని సందర్భాలను గూర్చి చర్చించండి.


2. దీనత్వం కలిగియుండుట అనగా ఏమి? (దీనత్వం అనేది ఒక గుణలక్షణమైయున్నది, అది ఒక వ్యక్తి కాదు అని అనకుండ తనలో ఉండే సామర్థ్యాలను, అర్హతలను, గుణలక్షణాలను గుర్తించి, వాటిని ఇతరులకు మంచి చేసే విషయంలో ఉపయోగించుకోవడం ద్వారా కనుపరచగలరు. దీనత్వం ఒక వ్యక్తిని నమ్మకస్తుడుగా, నమ్రత కలిగినవానిగా మరియు ఆధారపడువానిగా మార్చుతుంది. ఒకడు దీనంగ ఉన్నకొలది ఇతరుల మనస్సులో అతని మీదున్న గొప్పతనాన్ని బలపరుస్తాడు.)

3. మంచి ప్రజలందరూ పరలోకము వెళ్తారు కదా? (లేదు, పరలోకములోనికి ప్రవేశించుటకు మనము మంచి కార్యములు చేయాలని దేవుడు ఎప్పుడు చెప్పలేదు కానీ మన హృదయాలను ఇవ్వాలని కోరాడు.)


4. మనము ధనవంతులుగ ఉండుట దేవునికి ఇష్టము లేదా? (పిల్లలు దీనిని చర్చించుటకు అవకాశం ఇవ్వండి. తర్వాత డబ్బులు కలిగియుండడం తప్పు కాదని వారికి చెప్పండి. అయితే దేవునికంటే డబ్బు ఎక్కువుగా ప్రేమించిన లేక ఆయన కంటే ఎక్కువుగా దానికి ప్రాధాన్యత ఇచ్చిన లేక దేనినో పొందుకోవాలనే కోరికతో దేవుణ్ణి వెంబడించడం తప్పు. భూలోకంలో ధనము సంపాదించుకొనుటకంటే పరలోకములో ధనము సంపాదించుకోవాలని దేవుడు ఇష్టపడుచున్నాడు (కొలస్సీ.3:2).)

5. నీవు ఒకవేళ శిశువుగా ఉన్న యేసును కలిసియుంటే, నీవు ఆయనకు ఏమి బహుకరించియుందువు? (పిల్లలు తాము ఇవ్వగోరిన బహుమతులను గూర్చి చెప్పుటకు అవకాశం ఇవ్వండి.)

## వినోద ఆటలు 3





## ఆట 3

***పంక్తి తర్వాత పంక్తి***



ఈ ఆట ద్వారా పిల్లలకు కంఠత వాక్యం నేర్చుకొనులాగున సహాయం చేయండి. వచనం బాగా గుర్తుండులాగున కొన్ని సార్లు వచనమును వాళ్ళకి నేర్పించండి. తర్వాత పిల్లలను రెండు గుంపులుగా విభజించండి. ఇందుకు మీరు పిల్లలు చేత 1, 2, 1, 2, 1, 2, అని చెప్పించవచ్చు. 1 అని చెప్పినవారినంత ఒక గుంపుగా, 2 అని చెప్పినవారినంత మరొక గుంపుగా విభజించండి. ఒక గుంపులోని వారు వచనంలోని పదమును లేక వాక్య భాగమును చెప్పిన తర్వాత రెండవ గుంపువారు దానిని కొనసాగించాలి. ఇలా రెండు గుంపులు వారు వంతులు వారిగా కంఠత వాక్యం పూర్తిగా చెప్పాలి. ఇప్పుడు ఈ రెండు గుంపులను నాల్గు గుంపులుగా చేయండి. 1, 2, 1, 2, అని మరొక సారి చెప్పించండి. క్రొత్తగా ఏర్పడిన గుంపులు కంఠత వాక్యం చెప్పడానికి వంతులు తీసుకుంటారు. ఇలా కొంతసేపు ఆడిన తర్వాత, ఒకొక్క గుంపునుండి ఒకొక్కరు వచ్చి పైన చెప్పబడిన విధముగా వంతులువారిగా కంఠత వాక్యం చెప్పాలి. దాని తర్వాత వాళ్ళు చూడకుండ కంఠత వాక్యం చెప్పడానికి ప్రయత్నించాలి. కంఠత వాక్యం బాగా వచ్చేంత వరకు ఇదే విధంగా ఆడండి.




## అభ్యాసము 3

ఒక కృతజ్ఞత తెలుపు కార్డును చేసి, మీ దృష్టిలో ఎవరైనా ఏదైనా ప్రశంసనియమైన పని చేసుంటే వారిని ప్రశంసించుటకు ఆ కార్డును వాళ్ళకి ఇవ్వండి. యేసువలె ఎవరైతే ఘనతను బలవంతంగా కోరరో వాళ్ళు హెచ్చుగా ఘనతపొందెదరు. ఉదాహారణకు : మొదట స్పందించేవారు, రోడ్లు ఊడ్చేవారు, చెత్త ఎత్తుకొనిపోయేవారు, నర్సులు.

# కష్టకరమైన సమయం

04



**యేసు కుటుంబము ఐగుప్తుకు వెళ్లారు : మత్తయి.2:13-23**

## నాటిక (మొదటి భాగము)

పరిశీలించువాడు గత వారం కలిసిన ఒక క్రొత్త కుటుంబమును గూర్చి తన బృందం వారితో పంచుకుంటాడు. వాళ్ళ సంస్కృతి, వారి మాటలు అతడిని ఎంతగా భాదపరచాయని చెప్పాడు. క్రొత్త స్నేహితులను చేసుకోవడం అతనికి మంచిదని మరియు ఆ ప్రాంతములో వాళ్ళకి ఆహ్వానకరంగా ఉండేలా చేయాలని  నాయకుడు మరియు ప్రతినిధి అతడిని సమాధానపరచారు. ఆ కుటుంబమును మరల కలిసేందుకు పరిశీలించువానికి ఇష్టం లేదు. ఈ మాటలు ముగించుకొని, ఈ దినము వాళ్ళు వెళ్లి చిన్నారి యేసును మరియు అతని కుటుంబము ఐగుప్తుకు వెళ్ళు సంగతులను చూడటానికి కాలములో వెనుకకు ప్రయాణించుటకు సిద్ధపడ్డారు.

## పాఠం 4

వేరొక ఊరికి లేక దేశానికి వెళ్ళేది చాలా కష్టము మరియు కర్చుతో కూడిన పని. మీరు వేరే ఊరికి లేక దేశానికి వెళ్లేందుకు మంచి కారణమూ కావాలి. మీరు క్రొత్త ఉద్యోగం చూసుకోవాలి, మంచి అంగళ్లు చూసుకోవాలి మరియు నీళ్ళు ఎక్కడ దొరుకుతాయని చూసుకోవాలి. ప్రజల వేషభాషలు కూడా వేరుగా ఉంటాయి.

మత్తయి.2:13-23 వచనాలు చదవండి.

ఈ రెండు కార్యములను గూర్చి ముందుగానే ప్రవక్తలు ప్రవచించారు మరియు యేసు మెస్సియ అని తెలుపుటకు ఇవి సహాయపడ్డాయి.

అయితే ఇశ్రాయేలుకు తిరిగి వెళ్ళేది కష్టమైన నిర్ణయమైయున్నది! మరియా యోసేపు మరియు వారి క్రొత్త కుటుంబము అక్కడ విసర్జించబడిరి, వారికి హానితలపెట్టారు. ఇప్పుడైతే వారు ఐగుప్తులో మంచి జీవితం జీవిస్తున్నారు. నేనైతే చాలా భయపడి అక్కడివారిని నమ్మను. అయితే దేవుని దూత వారికి అక్కడ క్షేమమని చెప్పినందుకు వాళ్ళు దానికి లోబడినారు.

నజరేతులో మరియా యోసేపు యూదా సమాజములో ఒదిగిపోయేలా ఒక చక్కని గృహమును ఏర్పరచుకొనియుండవచ్చు. అక్కడి వారితో స్నేహం చేసి క్రొత్త పనిని వెదుక్కొనియుండవచ్చు.

దేవుడు చెప్పిన స్థలముకు మనము నిస్సందేహంగా వెళ్ళొచ్చు. క్రొత్త స్నేహితులతో, నూతన పరిస్థితులతో ఆయన మనకొరకు స్థలమును సిద్ధపరచుతాడు. మనకొరకు ఆయన శ్రేష్ఠమైనవాటినే ఏర్పరచుతాడని మరియు ఎల్లప్పుడు ఆయన మనతోనే ఉంటాడని మనము నిశ్చయత కలిగియుండగలము.

మన ప్రాంతములోనికి వచ్చిన క్రొత్త వారికి మనము మంచి చేయాలి. వాళ్ళతో స్నేహం చేయండి, చుట్టుపక్కల ప్రాంతాలను చూపించండి. వాళ్ళు వేరే సాంప్రదాయాలు కలిగియున్న అది పర్వాలేదని (లెక్క చేయనవసరం లేదని) గ్రహించండి.

## కంఠత వాక్యం 4

ఎఫెసీ పత్రిక 4:32 "హృదయంలో కరుణ కలిగి ఒకడిపై మరొకడు దయ చూపించండి. దేవుడు మిమ్మల్ని ఏ విధంగా క్రీస్తులో క్షమించాడో ఆ విధంగానే మీరు కూడా ఇతరులను క్షమించండి."

## నాటిక (రెండవ భాగము)

ప్రయాణం నుండి వెనుదిరిగి వచ్చాక, యేసు కుటుంబమును వెంబడిస్తూ పెద్ద పట్టణమైన ఐగుప్తును చేరడం ఎంత కష్టంగా ఉండెనని మరియు వారి స్వంత ఊరికి ఐగుప్తుకు ఉన్న తేడాలను వాళ్ళు చర్చించుకుంటారు. అది వారికి చాలా కష్టముగా ఉన్నది! వాళ్ళు కాలములో కొంత ముందుకు వచ్చేలోపే యేసు కుటుంబము ఐగుప్తు నుండి వెనుదిరిగి వారి స్వగ్రామానికి రావడం చూసారు. ఐగుప్తుకు వెళ్ళినప్పుడు అక్కడ వాళ్ళు ఎదుర్కున్న తిరస్కారం మరియు అపాయం గూర్చి జ్ఞాపకం చేసుకుంటూ వాళ్ళు వెనక్కి వస్తున్నారు. క్రొత్త కుటుంబము కూడా ఐగుప్తులో యేసు కుటుంబము అనుభవించిన అనుభవాలనే కలిగియుంటారని పరిశీలించువాడు గ్రహించాడు. క్రొత్త కుటుంబస్తులు మాట్లాడిన మాటలు వారి సంస్కృతిలో తప్పుగా ఉండకపోవచ్చు మరియు యేసుకు ఉన్న అపాయము అతనికి లేదని తెలుసుకుంది. క్రొత్త కుటుంబముతో స్నేహం చేయడానికి మరియు వాళ్ళ ఉద్దేశ్యములను అర్థం చేసుకోవడానికి మరియొక్కసారి ప్రయత్నించింది.

## న్యాయము 4

కొన్నిమార్లు మన స్నేహితులు లేక కొంతమంది మనలను తిరస్కరిస్తారు. ఇది జరిగినప్పుడు వాళ్ళని క్షమించడం కష్టము. అయితే కొన్నిమార్లు మనము పోగొట్టుకున్న సంబంధాన్ని తిరిగి కట్టుకొనుటకు లేక మనలను త్రోసేసిన కొంతమందితో మరల సహవాసం చేసే అవకాశం దొరుకుతుంది. వాళ్ళమీద ఎటువంటి పగపెట్టుకోకుండ దేవుని సహాయంతో దీనిని మనము చేయగలము.


## జీవిత చరిత్ర (కార్ (క్యాబ్) డ్రైవర్) 4

కార్ (క్యాబ్) డ్రైవర్లు సమాజానికి ప్రాముఖ్యమైన సేవలు అందిస్తారు. కార్ (క్యాబ్) డ్రైవర్లు సేవచేసే ఒక మంచి లక్షణమును వృద్ధి చేసుకొగలరు, ఇది దేవుని రాజ్యముకు మూలమని యేసు చెప్పియున్నాడు.

*భాద్యతలు :* కార్ (క్యాబ్) డ్రైవర్లు ఏదైనా ఒక కంపెనీలో లేక ఒక సంస్థలో పని చేస్తారు. ఈ సంస్థవారు ఒక్క ప్రయాణానికి లేక కిలోమీటర్కు ఎంత డబ్బులు తీసుకోవాలని, ఎక్కడ ప్రారంభించాలి, ఎన్ని గంటలసేపు పనిచేయాలి వంటి విషయాలను నిర్ణయిస్తారు.


*అవకాశాలు :* కార్ (క్యాబ్) డ్రైవర్లు ప్రజలతో సంభాషిస్తారు. కొంతమంది పేదలుగా ఉంటె మరికొందరు ధనవంతులుగా ఉంటారు. కొంతమందికి ఆర్థిక అవసరత ఉంటె మరికొందరికి భావనాత్మకమైన అవసరతలుంటాయి. ఒక డ్రైవర్గా, ఒక వ్యక్తికి కావలసిన అవసరతను తెలుసుకొనుటకు వారి మాటలను వినే సామర్థ్యంను పెంచుకోవాలి మరియు మీ పరిధిలో వారికి ఎలా సహాయపడగలరో అని ఆలోచించాలి.

## ప్రశ్నోత్తరాలు 4




1. నేను ఎవరి మాటలు వింటున్నాను? (మొదట దేవుని మాటలు తర్వాత ఈ లోకములోనున్న అధికారుల మాటలు వింటున్నాను)
2. మీ మంచి ప్రవర్తన ద్వారా దేవునితో మరియు ఇతరులతో మీకు ఏర్పడిన మంచి సంబంధమును గూర్చి మీ అనుభవాలను పంచుకొండి. (ప్రతి దినము చేసే చిన్నచిన్న నిర్ణయాల ప్రకారం నడవటం. చాలాసార్లు మన గర్వమును అధిగమించడం, దీని ద్వారా భవిష్యత్తు కాలములో మంచి శ్రేష్ఠమైన నిర్ణయాలు తీసుకొనుటకు సహాయపడుతుంది.)
3. మీకు విరోధంగా ఎవరైనా ఏదైనా చేసినప్పుడు మీరు వాళ్ళని క్షమించారా? అప్పుడు మీకు ఏమి అనిపించింది? (పిల్లలకు ఎలా అనిపించిందని వారి అనుభవాలు పంచుకోనివ్వండి మరియు మనము క్షమించుటకొరకే దేవుని ద్వారా పిలువబడియున్నామని గుర్తు చేయండి.)
4. యోసేపు మరియా ఐగుప్తు వదిలి ఇశ్రాయేలుకు తిరిగి వెళ్లేందుకు కారణం ఏమని మీరనుకొనుచున్నారు? (ప్రతి ఒక్కరు వారి వారి ఆలోచనలు పంచుకోనివ్వండి)
5. యోసేపుకు ఇష్టమైన పెంపుడు జంతువు ఏదైయుండవచ్చని మీరనుకొనుచున్నారు ? (పిల్లలు తమతమ ఆలోచనలను చెప్పనివ్వండి, ఉపాధ్యాయులుగా మీరు కూడా ఇందులో పాల్గొనవచ్చు. అప్పటి కాలములో ఆ ప్రాంతములో ఎటువంటి ప్రాణులు లేక పశువులు ఉండేవని వారికి గుర్తు చేయండి.)

## వినోద ఆటలు 4







## ఆట 4

***ఆకుల ఆట***

ప్రతి ఒక్కరికి ఒక తేలికైన ఆకు మరియు ఒక స్ట్రా ఇవ్వండి. పిల్లలను రెండు గుంపులుగా విభజించండి. ప్రతి గుంపు వారికి వారు ఆకులను ఎక్కడ చేరవేయాలో చెప్పండి. మీరు ప్రారంభించండి అని వారికి చెప్పినవెంటనే, పిల్లలందరూ తమ ఆకులను పైకి ఎగరవేసి స్ట్రా సహాయంతో (గాలి ఊపడం ద్వారా) వారికి ఏర్పరచిన



స్థలములో ఆకులను చేర్చాలి. ఏ గుంపులోనివారు ఎక్కువ ఆకులను చేరవేస్తారో వాళ్ళే ఈ ఆటలో విజేతలుగా ప్రకటించబడతారు. (ఇందులో అన్ని వాళ్ళ ఆకులే ఉండనవసరం లేదు, ఎదుటి గుంపు వారి ఆకులను కూడా వాళ్ళు కూడబెట్టవచ్చు).




## అభ్యాసము 4

క్రొత్తగ మీ ప్రాంతములోనికి వచ్చిన వారిని పలకరించండి. వారు మీరు ఏ విషయములో ఒకే ఆలోచనకలిగియున్నారని తెలుసుకోనేంతవరకు వారిని ప్రశ్నించండి. మీరిద్దరూ కలిసి దేనిలో ఆసక్తికరంగా ఉన్నారు? వారిని మీ సంఘ సహవాసముకు ఆహ్వానించండి.

# అతిశ్రేష్ఠుడైన యేసు 05

## దేవాలయములో యేసు : లూకా.2:41-51



### నాటిక (మొదటి భాగము)

ప్రతినిధి తన సంప్రదించు ఉపకరణముతో ఆడుకొనుచున్నాడు. తన తృప్తికొరకు దానిలోని సెట్టింగ్స్ మార్చుచున్నాడు. ఈనాటి లక్ష్యంకొరకు బృందమంత సిద్ధపడుచుండగా, అందరు తమ సెట్టింగ్స్ సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోమని నాయకుడు చెప్పాడు. ప్రతినిధి దీనిని గమనించకుండ అన్ని అతని నియంత్రణలో ఉన్నాయని మరియు అతడు సిద్ధంగా ఉన్నాడని నటిస్తాడు. నాయకుడు అతడిని ప్రశ్నించినప్పుడు, నాయకుని మాటలు వినకుండా ప్రతినిధి తన తప్పును కప్పిపుచ్చుతూ నాయకుడు మాట్లాడేటప్పుడు అంతరాయమును కలిగించాడు. మెషిన్ ప్రారంభించబడిన తర్వాత, యేసు దేవాలయములో 12 ఏండ్ల బాలుడుగా ఉన్నదానిని చూచుటకు టైం మెషిన్లోకి ప్రవేశించారు.

### పాఠం 5

యేసు కుమారునిగా ఉండుట ఆసక్తికరంగా ఉంటుంది!

లూకా.2:41-51 వచనాలు చదవండి

12 ఏండ్ల తమ కుమారుడైన యేసు మత నాయకులుతో (బోధకులతో) కూర్చొని దేవుని గూర్చిన సంగతులను మాట్లాడుటను యోసేపు మరియా చూసినప్పుడు వారిలో కలిగిన ఆశ్చర్యమును మరియు గర్వమును ఒకసారి ఊహించుకోండి. వారి ప్రశ్నలకు ఆయన ఇచ్చిన జవాబులు జ్ఞానముతో కూడినవైనందున పెద్దలందరూ ఆయన మాటలు వినుచుండిరి. ఇతరుల అభిప్రాయాలను మరియు వారు చెప్పు సంగతులను కూడా యేసు విన్నాడు. యేసు ఈ ఒక్క సంఘటనయే యేసు ఎవరు అన్న విషయాన్ని తెలియజేస్తుంది. ఆయన 12 ఏండ్ల వయస్సుకలిగియున్నప్పుడే అతని తల్లిదండ్రులు ఆయనను నమ్మునంతగా ఆయన బాధ్యతలు కలిగియుండెను. చిన్న వాడిగా ఉన్నప్పుడే యేసు గొప్ప విశ్వాసాన్ని మరియు బాధ్యతలను కనుపరచాడు.

విద్యావంతులైన పెద్దలతో కూర్చొని మాట్లాడుటకు యేసు ధైర్యమును మరియు నిశ్చయతను కలిగియుండెను. అంతమాత్రమే కాకుండా ఆయన వారి మాటలు కూడా వినుటకు జ్ఞానము కలిగియుండెను.

దేవుడు తన పిల్లలందరి ద్వారా అనగా నీతో నాతో కలిపి మన అందరి ద్వారా కార్యములు చేస్తాడు! వాస్తవానికి, పెద్దలకన్న యౌవనస్తులు విభిన్నమైన దృష్టికోణము కలిగియుంటారు మరియు దేవుడు దానిని వాడుకోవాలని ఇష్టపడుచున్నాడు. “నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము” (1 తిమోతి.4:12) అని అపొస్తలుడైన పౌలు తిమోతికి తన పత్రికలో వ్రాసాడు. మీరు పరిశుద్ధ గ్రంథమును చదివినప్పుడు, ప్రార్థించినప్పుడు మరియు దేవుడు మీతో ఏమి చెప్పుచున్నాడని విన్నప్పుడు, మీరు ఎన్నడు చూడని సంగతులను ఆయన పరిశుద్ధ గ్రంథములో చూపుతాడు. వాటిలో కొన్ని కేవలము మీకని

ప్రత్యేకింపబడియుండవచ్చు మరియు కొన్ని ఇతరులతో పంచుకొనుటకు ఉండవచ్చు. మనము ప్రజలతో మాట్లాడుచున్నప్పుడు, మనము మాట్లాడటమే కాకుండా వారి మాటలు కూడా వినువారముగా ఉండడం మంచిది. వాస్తవానికి, మనము మాట్లాడుటకంటే వినుట కష్టము, కానీ వినడం చాలా ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. మరియు మనము మాట్లడుచున్నప్పుడు ప్రాముఖ్యమైన విషయాలను మాత్రమే చెప్పినప్పుడు మన ఎదుటివారు దానిని వింటారు.

## కంఠత వాక్యం 5

యాకోబు పత్రిక 1:19 "నా ప్రియ సోదరులారా, ప్రతివాడూ వినడానికి తొందరపడాలి. మాట్లాడడానికీ, కోపానికీ నిదానించాలి. ఇది మీకు తెలుసు."

## నాటిక (రెండవ భాగము)

ప్రయాణం నుండి వెనుదిరిగి వచ్చాక, నాయకుడు ప్రతినిధిని ప్రక్కకు తీసుకొని పోతాడు. అతని పరికరములో ఉన్న తప్పుడు సెట్టింగ్స్ ద్వారా వారందరూ కలిసియుండడానికి చాలా కష్టమైంది. తన పరికరములో ఎక్కువ శబ్దం పెట్టినందుకు దేవాలయములో పెద్ద పెద్ద శబ్దాలను చేసింది, ఇది కాలములో ప్రయాణించు వారికి పెద్ద సమస్యగా మారింది. వారి లక్ష్యమును దాదాపుగ విఫలమైయ్యారు. ప్రతినిధి తన తప్పును ఒప్పుకొని మరోకసారి అల చేయనని నాయకుని మాట వింటానని ఒప్పుడున్నాడు.

## న్యాయము 5

యేసు బోధించాడు, అయితే దానితో పాటు విన్నాడు. ఇతరుల మాటలను వినడం చాలా ప్రాముఖ్యము! వినడం ద్వారా మనము ఏదైనా క్రొత్త విషయాలు నేర్చుకోగలము మరియు అది ఎదుట వ్యక్తిని సంతోషపరుస్తుంది.

## జీవిత చరిత్ర (ఉపాధ్యాయులు) 5

ఉపాద్యాయులు చాలా ప్రాముఖ్యమైన స్థానమును కలిగియున్నారు. ప్రజలకు తర్ఫీదు ఇచ్చి వారికి త్రోవ చూపించుటకు దేవుడు ఉపాద్యాయులను ఉపయోగించుకుంటాడు. క్రైస్తవులు కానీ ఉపాద్యాయులు మంచివారు కారని మనము చాలాసార్లు అనుకుంటాము, కానీ దేవుడు ప్రజలందరిని ప్రేమిస్తున్నాడు మరియు యదార్థంగ సేవచేయువారి ద్వారా కూడా దేవుడు కార్యం చేస్తాడు. యేసు దేవుని ద్వారా పంపబడిన  బోధకుడని నీకొదేము గుర్తించాడు. (యోహాను.3:2)

*భాద్యతలు:* ఉపాధ్యాయులు తమ యజమానులు, మేనేజర్ల అధికారము క్రింద పనిచేస్తారు మరియు వారికి నియమించబడిన నియమాలను అనుసరించాలి. అయితే వారు బాధ్యత వహించిన విషయమును (సబ్జెక్టు) గూర్చి జ్ఞానము సంపాయించుకోవాలి అదే సమయములో వారు బోధించు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. ప్రజలను గూర్చి తెలుసుకోవడం మరియు వారితో సంభాషించడం అనేవి వాటిలో భాగమైయుంటాయి. సమాజము ఎలా మార్పు చెందుతుందని గమనిస్తుండాలి మరియు దానికి తగినట్లు విద్యార్థులతో సంబంధం కలిగియుండుటకు వారి బోధనా విధానాలను మార్చుకోవాలి.


*అవకాశాలు:* ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ తమతమ నైపుణ్యతను మెరుగుపరచుకోవాలి మరియు దాని ద్వారా వారు వ్యక్తిగతంగా లాభంపొందుతారు. వారు జీవితాలను కట్టగలరు - వారు బోధించు విషయములను ఆధారం చేసుకొని తమ విద్యార్థులు నిర్ణయాలు


తీసుకుంటారు. భవిష్యత్తులో విజయవంతులు కావడానికి వారి ఉపాధ్యాయులు బోధించిన జ్ఞానమును ఆధారం చేసుకుంటారు. విద్యార్థులలో ఉన్న విశేషమైన ఆసక్తిని లేక నైపుణ్యతను గమనించి వారిని ఆ దిశగా నడిపించవచ్చు. ఒక మంచి ఉపాధ్యాయుడు ప్రజలను మరియు తన ముందు తరము వారిని ప్రభావితం చేస్తాడు.


## ప్రశ్నోత్తరాలు 5

1. ఇతరులను ప్రేరేపించడం ద్వారా వారికి ప్రేమను ఎలా కనపరచగలము? (వారి అభిప్రాయాలను నిరూపించుటకు వాస్తవిక ఉదాహారణలు ఇవ్వమని విద్యార్థులకు చెప్పండి.)
2. మీకు ఇష్టమైనది ప్రక్కన పెట్టి మీ ఎదుటివారు కోరినది చేసిన ఏదైనా సందర్భము మీకు గుర్తుందా? (ఇతరులను గెలిపించడం మనుష్యులకు చాలా కష్టం. ఇతరులు కోరినది చేసియున్న సందర్భాలు పాత జ్ఞాపకాలైన మీ విద్యార్థులు పంచుకోవడానికి అవకాశం ఇవ్వండి. దురదృష్టవశాత్తూ, కొంతమంది ఇతరులు గెలవడానికి ఎప్పుడు అవకాశం ఇచ్చియుండరు. ఇతరులు గెలవడానికి అవకాశం ఇవ్వకపోవడం ఎంత ఘోరమైనదని మరియు నిత్యత్వములో మనమందరమూ సమాధానముగా ఉండాలన్న దేవుని కోరికను గూర్చి చర్చించండి.)
3. మీ పాఠశాలలో మీ తరగతిలో మీరు ఎటువంటి తిరస్కారముకు, అలక్ష్యముకు లేక విలువలేనివారిగా ఎంచబడియున్నారు? (వారు చూచియున్న అనేక సందర్భాలను గూర్చి వారిలో వారు చర్చించుకొనివ్వండి మరియు అది ఎలా మంచిదికాదో, ఎదుటి వ్యక్తిని ఎలా బాధిస్తుందన్న విషయమును గూర్చి వివరించండి.)
4. ఎవరు చేయలేని పనులలో మీరు దేనిని సాధించగలరు? (వేరే పిల్లలు చేయలేనివి వారిలో ఉన్న ప్రత్యేకమైన తలాంతులను గూర్చి పిల్లలు చెప్పనివ్వండి, ఉదాహారణకు : బహిరంగంగా మాట్లాడటం, ఎత్తుగా ఎగరడం, పాడటం, మొదలైనవి. దేవుడు ప్రతి ఒక్కరికి ఒక విశేషమైన తలాంతు ఇచ్చియున్నాడని గుర్తు చేయండి.)
5. యేసు దేవుని గూర్చిన విషయాలను చర్చించుచున్న దృశ్యాన్ని మీరు చూసియుంటే మీరు ఏమి చేసుండే వారు? (పిల్లలు ఇచ్చే జవాబులను వినండి)

## వినోద ఆటలు 5







## ఆట 5

***కప్పులు***



పిల్లలను 2 లేక ఎక్కువ గుంపులుగా విభజించండి. ప్రతి గుంపుకు 6 కప్పులు చక్కగ బల్లపై ఉంచండి : అందులో 5 కప్పులలో నీళ్ళు నింపండి, ఆకరిది కాలిగా ఉంచండి. ప్రతి గుంపుకు ఒక స్టైరోఫోం బాల్ ఇవ్వండి (పాలిస్టర్, తెర్మోకల్, లేక నీళ్ళపై తెలాడే ఏ బాల్ అయిన ఇవ్వండి). ఆ బాలును మొదటి కప్పులోని నీళ్ళపైన ఉంచండి. అక్కడున్న అబ్బాయి/అమ్మాయి ఆ బాలును గట్టిగ గాలి ఊపి ఒక కప్పులో నుండి మరొక కప్పులోని వేయాలి. ఇలా ఆకరి కాలి కప్పులో పడేంతవరకు ఊపాలి. ఒకరి తర్వాత మరొకరు ఈ విధముగా బాలును మొదటి కప్పు నుండి ఆకరి కప్పువరకు గాలి ఊపుతూ ఆడాలి. వరికివ్వబడిన బాలులన్ని చివరి కప్పులో వేసిన జట్టువారు గెలుస్తారు.

## అభ్యాసము 5




మీరు విన్న సంగతులను మీ స్వంత మాటలలో మరొక సారి చెప్పడానికి ప్రయత్నించండి. మొదట, పరిశుద్ధ గ్రంథములోని ఒక భాగమును గట్టిగ చదవండి మరియు దాని ద్వారా దేవుడు మీతో మాట్లాడుచున్నట్లు గ్రహించండి. ఇప్పుడు మీరు చదివిన భాగము యొక్క అర్థమును మరొక సారి చెప్పండి. రెండవదిగా, కుటుంబస్తులు చెప్పిన సంగతులను జాగ్రతగా వినండి మరియు వారు చెప్పిన సంగతులు మీకు ఎంతవరకు అర్థమైయున్నదని వారితో పంచుకోండి తర్వాత వారు చెప్పనుద్దేశించిన దానిలో మీకు ఎంత అర్థమైందని మీరు తెలుసుకోండి.

# అద్భుతమైన ఆరంభం

06



## యేసు యొక్క బాప్తిస్మము : మత్తయి.3:13-17

### నాటిక (మొదటి భాగం)

టైం మెషినుకు సంబంధించి అనేక విషయాలను (మెకానికులను గురించి) గూర్చి ప్రతినిధి కొంచెం కొంచెం నేర్చుకుంటున్నాడు, అతను చాలా త్వరగా నేర్చుకొనుచున్నాడు. అతీ త్వరలో, మెషిన్ ఆరంభించడానికి పలు విధములైన విధానాలను అతను కలిగియున్నాడు, ఇంధనము ఎంత తీసుకోవాలి మరియు దానికి సంబంధించిన కొన్ని సెట్టింగులు చేసుకొని, కొన్ని విధానములు పాటిస్తే ప్రతి మిషిన్ మీద ఎంతో సమయాన్ని మిగులబెట్టవచ్చునని చెబుతున్నాడు. ఈ రోజు ప్రముఖ మెకానిక్ సెలవులు తీసుకొని ఇంటికి వెళ్ళాడు, నాయకుడు మిషిన్ నడిపిస్తున్నాడు. అయితే, ప్రతినిధి మాత్రం తనదైన శైలిలో క్రొత్త ప్రయత్నాలను చేపట్టడంలో, క్రొత్త విధానాలను కనిపెట్టడంలో మునిగి తేలుతున్నాడు. విసుగు కలిగినప్పటికిని, ఇది పని చేసేటట్లుగానే ఉంది, వారు ఇక తమ మిషిన్ నడిపించుకోవచ్చునని నాయకుడు గమనిస్తున్నాడు.

### 6వ పాఠం

యేసు ఇప్పుడు యౌవనస్థుడు, ఆయన తన సేవను జరిగించుటకు సిద్ధపడుతూ ఉన్నాడు. ఆయన సరియైన (దేవుని దృష్టిలో ఇష్టమైన) కార్యాలనే చేయాలని ఇష్టపడుతున్నాడు. అందుచేతనే ఆయనే దేవుని ప్రవక్తయైన బాప్తిస్మమిచ్చు యోహానును కలుసుకున్నాడు. ఆ సమయములో యేసును గూర్చి సరిగ్గా అర్థము చేసుకొనిన వ్యక్తి బాప్తిస్మమిచ్చు యోహాను గారే ఉండవచ్చు. యోహాను ద్వారా బాప్తిస్మము తీసుకోవాలని యేసు అనుకున్నాడు. బాప్తిస్మము అనేది ఒక వ్యక్తి క్రొత్త జీవితాన్ని ఆరంభించడానికి గుర్తుగా ఉండుటకొరకు బహిరంగముగా తీసుకునే జ్ఞాన స్నానము.

మత్తయి.3:11-17 వచనాలను చదవండి

ఇది ఎంత గొప్ప రోజు! యేసు ప్రభువు దేవుని కుమారుడిగా ధ్రువీకరణ పొందిన రోజు! తండ్రియైన దేవుడు యేసునుబట్టి సంతోషముగా ఉన్నానని చెప్పిన రోజు! ఈ మాటలు వినడానికి గొప్పగా ఉంది కదూ!

ఇది ఒక అద్భుతమైన కథనం. యేసుకు మనుష్యుల ధృవీకరణ అక్కరలేదు, బాప్తిస్మమిచ్చు యోహానులాంటి సాక్ష్యం కూడా అక్కరలేదు. అయితే, యేసు ఆ విధానములో రావడానికి ఇష్టపడ్డాడు. దానికి సంబంధించిన ఫలితాలు ఎంతో నాటకీయముగా మారిపోయాయి. యేసు దేవుడని మరియు దేవుని పనిని చేయుచున్నాడని దేవుడే బహిరంగముగా ధృవీకరించియున్నాడు. మనం కూడా అవసరమైన ప్రతి విధానము ద్వారా వెళ్ళవలసియుంటుంది. రక్షణ కొరకు యేసును అడగడం, బాప్తిస్మము తీసుకోవడం కొరకు మనల్ని మనం సమర్పించుకోవడం, తర్ఫీదు పొందడం, మీ సంఘ కాపర్ల క్రిందన మరియు బోధకుల క్రిందన పనిచేయడం, మరియు ఇతరులనుండి నేర్చుకోవడం, ఇంకా మొదలగు విషయలాలో అడుగులు వేస్తూ వెళ్ళవలసియుంటుంది.

మన చుట్టూ ఉన్నటువంటి ప్రజలకు సహాయము చేయడానికి దేవుడు మన జీవితాలలోని ఉన్నటువంటి ప్రతిదానిని ఉపయోగించుకుంటాడు.

## కంఠత వాక్యము 6

హెబ్రీ పత్రిక 13:17 "మీ నాయకులకు విధేయులుగా ఉండండి. వారికి లోబడి ఉండండి. ఎందుకంటే వారు లెక్క అప్పజెప్పే వారిలా మీ ఆత్మల క్షేమం కోసం కావలివారుగా ఉన్నారు. మీ గురించి వారు విచారంతో కాకుండా సంతోషంగా కావలి కాసేవారుగా ఉండడానికి వారికి లోబడండి. వారు విచారంగా ఉండడం మీకు మేలుకరం కాదు."

## నాటిక (రెండవ భాగము)


వారు ప్రయాణమునుండి వెనుదిరిగి వచినప్పుడు, బృందములోని సభ్యులందరూ అలసిపోయారు, వారు ధరించిన దుస్తులన్ని దుమ్ముతో నిండుకుపోయాయి, వారి వెంట్రుకలన్ని చెల్లా చెదురైపోయాయి. కొన్ని రోజుల వరకు వారు ఇరుక్కుపోయారు, కాలానికి తిరిగి వెళ్ళే సమయములో పాడైపోయిన మెషిన్ లోని భాగాన్ని రిపేరీ చేయాలాని ప్రయత్నము చేశారు. మెషిన్ మీద ఉన్నటువంటి సత్వర మార్గాలు ఎక్కువ సమయాన్ని తీసుకున్నాయి మరియు వారు మెషినులో పాడైపోయినదానిని చేయలేకపోయారు. బాగా అలిసిపోయారు, వారు వెనక్కి వచ్చి, తమ తమ ఇళ్ళకు వెళ్లి, విశ్రాంతి తీసుకోవడానికి వెళ్తున్నందున చాలా సంతోషపడ్డారు.

## న్యాయం 6

కొన్నిమార్లు సత్వర మార్గాలను (సులభమైన మార్గాలను) ఎన్నుకోవడానికి చాలా ఎక్కువగా శోధించబడుతాం. అయితే, అన్ని రకాల విధానాలను తీసుకొని, వాటి ద్వారా వెళ్ళడం చాలా ఉత్తమం మరియు ఆ విధానములో ఇతరులను చేర్చడం కూడా చాలా మంచిది.

## జీవిత చరిత్ర (సంఘములోని వాయిద్యకారుడు) 6

సంఘములోని వాయిద్యకారుడు సంగీతమును నేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నాడు, వేదిక ప్రదర్శించాలని ఆశిస్తున్నాడు, మరియు సంఘములోని ప్రజలందరికి ఒక మంచి ఆరాధన అనుభవాన్ని ఇవ్వాలనే ధోరణితో ఉన్నాడు. బైబిలులో అనేక సందర్భాలలో, ఆరాధన బృందం రాత్రింబవళ్ళు ఆరాధనను నడిపించినట్లుగా చూడగలం. మరియొక సందర్భములో ఆరాధన బృందం యుద్ధమును నడిపించినట్లుగా కూడా చూడగలం, మరియు ఆరాధన ద్వారా మాత్రమె శత్రువు ఓడించబడినట్లుగా చూడగలము! (2 దిన.20:14-25).



*బాధ్యతలు :* సంఘ వాయిద్యకారుడు సంఘకాపరి లేక ఆరాధన నాయకుని ఆధ్వర్యములో వారి సూచనల మేరకు నడుచుకుంటాడు. వాయిద్యకారుడు తన వాయిద్యమును చక్కపరచుకొని మరియు/లేక స్వరమును సరిచేసుకొని పాడుటకు సిద్ధంగా ఉండడం, సరియైన సమయానికి సంఘ సహవాసములో ఉండడం చాలా చాలా ప్రాముఖ్యము.


*అవకాశాలు :* మీ దగ్గర ఉన్నటువంటి వాయిద్యము మీద మీ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడము ద్వారా వాయిద్యముపట్ల నోట్ మరియు కార్డ్ మార్చుకోవాలనే చింత తక్కువవుతుంది, మరియు మీ తోటి వాయిద్యకారులు మరియు ఆరాధన చేసే ప్రజలను

గూర్చి ఎక్కువ ఆలోచించడానికి సమయము దొరుకుతుంది. మీరు అందించే సంగీతముపట్ల ప్రజలు ఏ విధంగా స్పందిస్తున్నారనే విషయాన్ని గమనించడం మాత్రమె కాకుండా, ఆరాధించువారికి ప్రార్థన అవసరత ఉందా అనే విషయాన్ని కూడా గమనించవచ్చు; భారమైన హృదయము కలిగినవారిని కూడా గమనించవచ్చు, బహుశః శోధించబడేవాటిని కూడా చూడవచ్చును, లేక వారు దేవుని ఆత్మచేత నడిపించబడుచున్నారా లేదా అనే విషయాన్ని కూడా గమనించవచ్చును. అటువంటి పరిస్థితులలో మీరు చేసే ప్రార్థన గొప్ప కార్యమును చేస్తుంది.


## ప్రశ్నోత్తరాలు 6

1. ఒకవేళ దేవునికి అవిధేయత చూపుట ద్వారా నేను ప్రసిద్ధి చెందితే లేక ఫ్యాషనేబుల్.గా మారవచ్చునేమో? (ఈ విధమైన విభిన్న పరిస్థితులను గూర్చి మాట్లాడండి. దేవునికి విధేయత చూపుటకు మరియు ప్రసిద్ధి చెందుటకు మధ్యన సరియైన నిర్ణయము తీసుకునే పరిస్థితులు కూడా ఉంటాయని గుర్తించే విధంగా మీ విద్యార్థులకు సహాయము చేయండి).
2. యేసు ప్రభువు స్వరమును (లేక, మాటను) వినకూడదని నువ్వు ఆయనకు చెప్పే సాకు ఏమిటి? ప్రకటించడానికి నీకు తలాంతులు లేవని, నువ్వు స్త్రీవని, మీ కుటుంబములో నువ్వు మాత్రమె క్రైస్తవుడివని/క్రైస్తవురాలివని, ఇలాంటి సాకులు ఏమైనా చెబుతున్నావా? (పరిశుద్ధ గ్రంథములో దేవుని మాటలకు విధేయత చూపకుండ దేవునికి సాకులు చెప్పిన కొంతమంది భక్తులను చూస్తాం, అయితే మనకున్న కొన్ని తలాంతులతోనో లేక సామర్థ్యములతోనో నిమిత్తము లేదనే సంగతిని గుర్తుంచుకొనండి. యేసు ప్రభువు మీ జీవితమును ఉపయోగించుకోవడానికి మీ జీవితము పరిపూర్ణముగా ఉండాలని కోరుకోవడం లేదు. ఆయన మన వద్దనుండి విధేయత మాత్రమె ఆశిస్తున్నాడు.)
3. మనం దేవునిని ఎలా మెప్పించగలం? (ఆయనకు మన హృదయమును ఇచ్చి, విధేయత చూపి, ఆయనతో సమయము వెచ్చిస్తూ, ప్రజలను ప్రేమించాలి).
4. మీరు ఏదైనా అధికారానికి లోబడినట్లయితే వాటిని గూర్చి చెప్పండి (దేవుడు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు, మొదలగువారికి.)
5. దేవునిని మెప్పించడానికి యేసు జీవితము మనకు ఉత్తమ మాదిరియని మీరు అనుకొనుచున్నారా? ఎందుకు? (పిల్లల అభిప్రాయాలను తెలుసుకొనండి మరియు చివరి భాగములో యేసు ప్రభువు దేవుని కుమారుడని, ఆయన ప్రతి విషయములో పరిపూర్ణత కలిగి, పాపము లేకుండా జీవించియున్నాడని చెప్పండి.)

## వినోదపు ఆటలకు జవాబులు 6









## ఆట 6

***మన మధ్యన ఉన్నది ఇదే***



ఈ ఆటలో మీరు బుగ్గలను (లేక, బలూన్లను), చిన్న బుగ్గలను, లేక కాగితపు బంతులను ఉపయోగిస్తారు.

పిల్లలందరిని చెదరగొట్టి (అంటే దూరంగా వెళ్ళమని చెప్పండి), వారి కళ్ళను మూసికొమ్మని చెప్పండి, ఆ తరువాత వారు తమ చుట్టూ తామే తిరుగుతూ కదలమని చెప్పండి. వారు మొట్ట మొదటిగా ఎవరినైతే తగులుతారో, వారిని పట్టుకొని ఉండాలి, అప్పుడు వారిద్దరూ ఈ ఆటను ఆడుటకు జత చేయబడ్డారని అర్థం. చిట్కా : ఎవరిని జతగా చేయాలనుకున్నారో వారందరు ఒకే ఎత్తు ఉండునట్లు చూసుకోండి. ఆరంభ గీతను మరియు చివరి గీతను తప్పకుండగా వేయండి, ఉబ్బిన బలూనును (లేక, బుగ్గను) లేక బంతిని ప్రతి జంటకు ఇవ్వండి. వారు ఆ బంతిని లేక బలూనును తమ కడుపులకు నడుమ పెట్టుకుంటారు, మరియు దానిని ఒత్తి పట్టుకొమ్మని చెప్పండి. ఇప్పుడు వారు తమ చేతుల సహాయము తీసుకొనకుండ ఇద్దరు తమ చుట్టూ తాము తిరుగుతూ, వారికి ఇవ్వబడిన చివరి గీతను దాటి ఆ బంతిని క్రిందకు పడేయాలి లేక ఆ బలూనును పగలగొట్టాలి.



## అభ్యాసము 6

మీరు వేయబోయే అడుగుకు ఒక వృత్తాకారమును గీయండి : రక్షణ కొరకు యేసును అడగడం, బాప్తిస్మము తీసుకోవడం కొరకు మనల్ని మనం సమర్పించుకోవడం, తర్ఫీదు పొందడం, మీ సంఘ కాపర్ల క్రిందన మరియు ఉపాధ్యాయుల క్రిందన పనిచేయడం, ఆలస్యం చేయకుండా త్వరగా మీ తలిదండ్రుల మాటను వినడం, ఇతరులనుండి నేర్చుకోవడం. రాబోయే వారములో మరొక అడుగు ఏమిటో తెలుసుకొని, దాని ప్రకారంగా నడుచుకొనండి.

# బృందాన్ని సిద్ధం చేసుకొనుట

07



## యేసు 12 మంది శిష్యులను పిలిచాడు : మత్తయి.4:18-22, యోహాను.1:35-50

### నాటిక ( మొదటి భాగం)

ప్రతినిధి ఉద్యోగానికి వచ్చినప్పుడు క్రైస్తవుడు కాదు. యేసు జీవితం చూడటం మరియు న్యాయము జరిగించే బృందముతో సమయాన్ని గడపడం ద్వారా అతను క్రైస్తవుడిగా మారాలనుకున్నాడు. అతను యేసును అనుసరిస్తున్నాడని చూపించుటకు టోపీని (కాగితం ద్వారా చేసిన హాస్యాస్పదమైన టోపి) తల మీద పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాడు. అతను టి (తేనీరు) త్రాగే వారిలో "పాపములు" ఎత్తిపట్టడం కూడా ప్రారంభించాడు, వారు నడిచే విధానాన్ని లేక తుమ్మె విధానాన్ని తప్పు పట్టడం ప్రారంభించాడు. నాయకుడు అతనిని ప్రక్కకు లాగి, ప్రతినిధి యేసును అనుసరించాలనుకుంటాడు గాని ఎలా అనుసరించాలో అతనికి తెలియదని చెప్పాడు. వారు సిద్ధపరచుకొని, ఆ రోజు జరిగించవలసిన సేవకొరకు వెళ్లారు.

### 7వ పాఠం

యేసు ప్రభువుకు దగ్గరగా ఉండే ఒక చిన్న గుంపు కావాలని ఆయన కోరుకొనుచున్నాడు. ఎందుకంటే, ఆయన వారికి అనేక సంగతులను బోధించడానికి, ఆయన భూమి మీద సంచరించిన రోజులలో ఆయన చేసినవాటిని గూర్చి ఇతరులకు చెప్పడానికి ఆయనకు ఒక గుంపు కావాలి. యేసు ప్రభువు తనను వెంబడించాలని కొంతమంది ప్రజలను అడిగాడు, ఆయన అడిగిన వెంటనే వారు ఆయనను వెంబండించారు. మత్తయి.4:18-22 మరియు యోహాను.1:35-50 వచనాలను చదవండి.

యేసు యొక్క పిలుపుకు లోబడి వెంబడించుటకు మునుపు మత్తయి సుంకము (పన్ను) వసూలు చేసే వ్యక్తి. ఆయనను వెంబడించడానికి ఆయనతో కలిపి 12 మంది పురుషులను యేసు పిలిచియున్నాడు, వారందరూ ఆయనను వెంబండించడానికి ఇష్టపడ్డారు. పిలువబడిన వీరందరూ ప్రసిద్ధి చెందినవారు కారు, శ్రీమంతులు కాదు, శక్తివంతమైన ప్రజలు కారు లేక విద్య కలిగినవారు కారు. వారు నమ్మగలిగేంత ప్రజలు కారు లేక ధైర్యముగల ప్రజలూ కారు. వారిలో అనేకులు చేపలు పట్టుకునే జాలరులు ఉన్నారు. వారిలో మత నాయకులుగా స్థిరపడిన ప్రజలు కారు. అయితే, వారందరినీ వెంబండించాలని యేసు కోరినప్పుడు, వారందరూ అలాగే చేశారు. వారు పాపములేనివారుగా ఉండాలని లేక ఏదైనా పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలని, లేక ఏదైనా ప్రమాణాలు చేయాలని యేసు కోరలేదు. కేవలం నన్ను వెంబండించండి అని మాత్రమె యేసు చెప్పాడు, ఇప్పుడు యేసును తెలుసుకోవడానికి సిద్ధం కండి, ఆయన చేసిన కార్యములను చూడండి.

ఒక ఇస్కరియోతు యూదా తప్ప, శిష్యులందరూ యేసును వెంబండించడానికి తమ జీవితాలను సమర్పించుకున్నారు. యేసు మరణ, పునరుత్థానముల తరువాత వారు యేసు జివిత్రను గూర్చి ఇతరులతో పంచుకున్నారు. వారు చనిపోయేంతగా (లేక, వారు

తమ ప్రాణములను లెక్క చేయనంతగా) యేసు దేవుడని ఒప్పుకున్నారు, దరిదాపు వారందరూ యేసు కొరకు తమ ప్రాణాలను పణంగా పెట్టారు.

ఈ విధంగా ఆయన కొరకు జీవించడానికే యేసు ప్రజలందరినీ పిలుచుచున్నాడు : వారు కేవలము ఆయనను వెంబండించారు మరియు ఆయన చేస్తున్న కార్యాలన్నిటిని చూశారు. ఇది ఆయనను తెలుసుకోవడానికి మరియు ఆయనతో సమయమును గడుపుటకు పిలుపుయైయున్నది.

యేసును వెంబండించే గుంపులో మీరున్నారా? ఆయన బృందములో మీరుండాలని ఆయన కోరుకొనుచున్నాడు. ఇది ఎంత గొప్ప విషయమో గదా!!!

## కంఠత వాక్యము 7

యోహాను 8:12 "మళ్ళీ యేసు ఇలా అన్నాడు, "నేను లోకానికి వెలుగును. నన్ను వెంబడించేవాడు చీకటిలో నడవడు. జీవపు వెలుగు కలిగి ఉంటాడు."

## నాటిక (రెండవ భాగము)


వారు ప్రయాణమునుండి వెనుదిరిగి వచినప్పుడు, శిష్యులందరు సాధారణ మనుష్యులుగా ఎలా ఉన్నారని మరియు వారు యేసును వెంబడించక మునుపు వారి పాత జీవితములు విడిచిపెట్టమని తప్ప వారందరు తమ్మును తాము మార్చుకోవాలని వారికి ఏ విషయాన్ని యేసు చెప్పలేదెందుకని చర్చించుకున్నారు. ప్రతినిధి యేసుకు తన జీవితము అర్పించుకొనుటకు ప్రార్థన చేయమని బృందమంతా అతనిని ప్రోత్సహించారు. యేసు అతని హృదయములో కార్యము జరిగిస్తాడని, కాల క్రమేణ అంతరంగములోనుండి ఆయన మార్పును కలుగజేస్తాడని వారందరు ఆ ప్రతినిధిని ప్రోత్సహించారు.

## న్యాయం 7

గుంపులలో జీవితం ఎంతో ఉత్తమంగా ఉంటుంది. ఎవరైనా మంచిగా కనబడకపోతే లేక సమాధానముగా ఉండకపోతే కలవరపడవద్దండి. మనం మంచిగా లేనప్పుడు యేసు తన బృందములోనికి మనలను చేర్చుకున్నాడు. మనం కూడా ఇతరులపట్ల అలాగే ఉండవలసినవారమైయున్నాం.

## జీవిత చరిత్ర (సంఘ కాపరి) 7

సంఘ కాపరి యొక్క ప్రాథమికమైన కర్తవ్యం ఏమనగా మొట్ట మొదటిగా ఆయన తన కుటుంబమును బాగుగా ఏలుకోగలగాలి. (1 తిమోతి.3:1-7) సంఘమునకు సంబంధించి ఆయన పరిశుద్ధ గ్రంథమును అధ్యయనం చేయడం మరియు ఇతర పుస్తకములు చదవడం కొనసాగిస్తూ ఉన్నప్పుడు ఆయన ఉత్తమ సంఘకాపరిగా తర్ఫీదునిస్తాయి, సందేశాలను ఇవ్వడానికి సిద్ధపరుస్తాయి, మరియు ఆత్మీయ పరిపక్వతలోనికి సంఘమును నడిపించడానికి అవకాశమును కల్పిస్తాయి.



*బాధ్యతలు :* తన కుటుంబమును చాలా జాగ్రత్తగా చూసుకోవాలి, తనను తాను స్థానిక రాజకియాల మలినమంటకుండ కాపాడుకోవాలి. ఆయన నడిపించే సంఘముతో


సమయము వెచ్చించాలి. (2 తిమోతి.2:4) మరియు సంఘము యొక్క ఆత్మీయ వృద్ధిని కాపాడుతూ ఉండాలి. దేవుడు అతనిని/ఆమెను సంఘమును నడిపించడానికి నియమించుకున్నాడు (ఎఫేసి.4:11-12) మరియు అటువంటి బాధ్యతను చేపట్టాలి.


*అవకాశాలు :* సంఘములో పలువిధములైన పరిచర్యలకొరకు ప్రజలను తర్ఫీదు చేయుటకు సంఘకాపరికి మంచి అవకాశం ఉంటుంది. వారు సంఘమును నడిపించుటకు సంఘములోని అనేక అంశాలను తీసుకొని నడిపించవచ్చును. సరియైన స్థలములో ఒక మొక్క పెరిగినట్లుగానే సంఘము కూడా పెరగాలి. పరిచర్యలో అనేక విధములైన కార్యములను చేయుటకు దేవునిచేత పిలువబడిన అనేకమందిని సంఘకాపరి గమనిస్తూ ఉండాలి. ఎఫేసి.4:11-12 వచనాలు అపొస్తలులను గూర్చి, ప్రవక్తలను గూర్చి, సువార్తికులను గూర్చి, సంఘకాపరులను గూర్చి మరియు బోధకులను గూర్చి మాట్లాడుచున్నాయి. ఒక సంఘకాపరి ఉత్తమ సువార్తికుడిగా ఉండకపోవచ్చు, అందుచేత దేవుడు సంఘానికి పంపించిన వ్యక్తిని గుర్తించడం అనునది సంఘ అభివృద్ధికి కీలకముగా ఉండవచ్చు. ఒక సంఘకాపరి ఒక మంచి అపొస్తలుడుగా ఉండకపోవచ్చు, తద్వారా క్రొత్త సంఘాలు స్థాపించడం కొరకు ఆదేశం పొందిన వ్యక్తిని గుర్తించడం అనునది అభివృద్ధి చెందుటకు మరొక ముఖ్యాంశం. సంఘకాపరి కొంతమంది "చెడ్డవారిని" కూడా గమనించాలి. ఎందుకంటే వారు తమకు సమంధములేని విషయాలలోనికి జోక్యం చేసుకుంటూ ఉంటారు. మంచి కాపరి తనకు అప్పగించబడిన గొర్రెలను కాపాడుకుంటాడు.


## ప్రశ్నోత్తరాలు 7

1. దేవుడు బలవంతులైన ప్రజలను లేక బలహీన ప్రజలను వాడుకోవాలని ఇష్టపడుచున్నాడా? (సాధారణంగా దేవుడు తన బలమును కనుపరచుకొనుటకు బలహీనులను ఉపయోగించుకోవాలని ఇష్టపడుచున్నాడు. మనకు ఎంత ఎక్కువ ఆత్మీయ గర్వము ఉంటుందో, అంత తక్కువ దేవుడు మనలను వాడుకుంటాడు.)
2. దేవుని సేవ చేయుటకు మీరు ఉపయోగించగలిగిన తలాంతులు మీ వద్ద ఏమున్నాయి? (అనేక విభిన్నమైన తలాంతులను గూర్చి మరియు నైపుణ్యాలను గూర్చి చర్చించుటకు మీ విద్యార్థులతో సమయాన్ని గడపండి. ఒక విద్యార్థి పంచుకొనుచున్నప్పుడు, మరొకరు నవ్వకుండ చూసుకోండి. పంచుకోవడానికి ప్రతి విద్యార్థిని ప్రోత్సహించండి.)
3. ఒకరిగా పనిచేయడముకంటే ఒక గుంపుగా లేక బృందముగా పనిచేయడం మంచిదా? (పిల్లలు వారి వారి అభిప్రాయాలు చెప్పినప్పుడు, కొంతమంది ఒకరిగా ఉండడమే మంచిదని పంచుకోవచ్చు, అయితే ఒక గుంపుగా పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, క్రొత్త క్రొత్త ఆలోచనలు పుడుతాయని, ఒకరినొకరు ప్రోత్సహించుకోవచ్చునని, మరెన్నో విషయాలు సాధించవచ్చునని మీరు పిల్లలకు చూపించవచ్చును. )
4. యేసు శిష్యులు పరిహాసాలు చేసుకునేవారని లేక వారి మధ్యలో ప్రతీది చాలా తీవ్రంగా ఉండేదని మీరనుకొనుచున్నారా? (యేసు వారి స్నేహితుడని మరియు మన స్నేహితులతో మనమున్నట్లుగా వారి మధ్యన నమ్మకము ఉండేదని వారికి చెప్పండి. వారు కొన్ని జోకులు చెప్పి ఉండవచ్చును లేక వారికి జరిగిన కొన్ని హాస్యాస్పద సంగతులు కూడా చెప్పియుండవచ్చును.)
5. 12 మంది శిష్యులు ఎవరు? (సీమోను పేతురు, అంద్రెయ, యాకోబు, యోహాను, ఫిలిప్పు, బర్తలోమయి, తోమ, మత్తయి, అల్ఫయి కుమారుడు యాకోబు, తద్దయి, జేలోతే అనబడిన సీమోను, మరియు ఇస్కరియోతు యూదా.)

## వినోద ఆటలకు జవాబులు 7







## ఆట 7

*పింగ్ పాంగ్*



ఒక విద్యార్థి వచనములోని మొదటి పదము చెప్తాడు / చెబుతుంది, ఆ ప్రక్కన కూర్చున్న మరొక విద్యార్థి రెండవ పదము చెబుతాడు / చెబుతుంది, అలాగే వారి ప్రక్కన కూర్చున్న మరొక విద్యార్థి మూడవ పదము చెబుతాడు / చెబుతుంది. వచనం అయిపోయేవరకు సాగుతూనే ఉంటుంది. పిల్లలు ఈ ఆటను జతజతలుగా ఉండి కూడా ఆడవచ్చు లేక వారు గుంపు గుంపులుగా ఉండి కూడా ఆడవచ్చును.




## అభ్యాసము 7

యేసును గూర్చి, ఆయన చెప్పిన విషయాలను గూర్చి మరియు ఆయన చేసిన కార్యాలను గూర్చి ఎక్కువగా నేర్చుకోవాలని ఇష్టపడే క్రైస్తవ స్నేహితులను మీ గుంపులలో చేరుటకు మీరు ఆహ్వానించవచ్చును.

# యేసు సమకూర్చును

08

## నీటిని ద్రాక్షారసముగా మార్చుట : యోహాను.2:1-11



### నాటిక (మొదటి భాగము)

గత వారం ప్రతినిధి యేసు క్రీస్తును అంగీకరించాడని అతను ఇంకా ఎంతో సంతోషముగా ఉన్నాడు. అతను మొట్ట మొదటిసారిగా ఆదివారము రోజున సంఘ సహవాసమునకు వెళ్ళాడు. ఆ సంఘములోని ప్రతివారు అతనిని తరువాత వారము కూడా రావాలని ఆహ్వానించారు. న్యాయ బృంద ప్రధాన కార్యాలయం వద్ద తను సంఘ సహవాసములో నేర్చుకొనినవాటిని గూర్చి బృందములో మాట్లాడుచున్నాడు : సంఘ సహవాసమునకు క్రమం తప్పకుండగా హాజరవుతూ ఉండడం, వారు అతనికి ఇచ్చిన బైబిలును చదవడం, దేవునికి ప్రార్థించడం అనేవి జరుగుతూ ఉన్నాయని చెప్పాడు. ఈ క్రొత్త విషయాలన్నిటిని గూర్చి ఉత్సాహం ఉన్నప్పటికిని, అవన్నీ దేవునికి అవసరమా అని తను ఉన్నటువంటి బృందమును అడుగుతాడు. యేసు ఏమి బోధించాడో, యేసు ఏమి చేశాడో అని చూచుటకు సరియైన సమయానికి వెనక్కి వెళ్ళుటకు వారు నిర్ణయించుకున్నారు.

### పాఠం 8

యేసు, మరియ మరియు శిష్యులు అందరు ఒక వేడుకకు వెళ్ళారు. అక్కడ ఆ వేడుకను నిర్వహించుచున్న వ్యక్తి తగినంత ఏర్పాట్లు చేయలేకపోయాడు. యేసు తల్లియైన మరియ ఆ సమస్యను చూసింది మరియు ఆ సమస్యను తీర్చడానికి ఎవరిని పిలవాలో ఆమెకు బాగుగా తెలుసు. ఆమె యేసును పిలిచింది.

యోహాను.2:1-11

ఆ సమస్యను గూర్చి యేసు ఏదైనా ఒక కార్యమును తప్పకుండగా చేస్తాడు అని మరియు ఆ కార్యమును చేయడానికి ఆయన విశ్వాసము కలిగియున్నాని మరియ అర్థం చేసుకోవడమ చాలా గొప్ప విషయము.

ఎంతో నెమ్మదిగా అక్కడ పనిచేసేవారు యేసు మాట విన్నారు మరియు ఆ రాతి బానలను నింపారు, వారు ఆ బానల పై భాగమువరకు నింపలేదుగాని, వారు ప్రతి బానలో పోయగలిగినన్ని నీళ్ళు పోయగలిగారు! వారు బహుశః సోమరులైయుండవచ్చు, వారు ఆ బానలను అర్ధ భాగానికి లేక మూడు వంతుల భాగానికి నింపి ఉండవచ్చు. అయితే వారు చేయగలిగినంత మేరకు యేసు ఆదేశాన్ని అనుసరించి నడుచుకున్నారు. అక్కడ వంట చేయువారిలో ముఖ్యమైన వ్యక్తికి వడ్డించుటకు, ఈ ద్రాక్షారసము ఎక్కడనుండి వచ్చిందని చెప్పడానికి వారు ధైర్యము కలిగియుండిరి!

ఇలాగే మేము యేసును వెంబడిస్తాం. మన జీవితాలలోను మరియు మన చుట్టూ ఉన్నటువంటి జీవితాలలోను ఆయన పని చేస్తాడనే నిరీక్షణ కలిగియుంటాం. మనకు సాధ్యమైనంతవరకు మనం ఆయనకు విధేయత చూపించవలసిన అవసరత ఎంతో ఉంది. సోమరులుగా ఉండకూడదు లేక దేని విషయములోను వెనుకంజ వేయకూడదు. యేసు మనకు ఇచ్చేది ఏదైనా ఉత్తమమైనదిగా ఉంటుందని మనం మనలో నిశ్చయత కలిగియుండనవసరత ఉన్నది.

మీకు కష్టం వచ్చినప్పుడు ఎవరు మీకు సహాయము చేయుటలేదా? లేక వేరేవారికి సహాయము చేయాలని ఉంది గాని సహాయము చేయడానికి మీ వద్ద అంత సామర్థ్యం లేదా? లేక మీకు కష్టం వచ్చినప్పుడు, మీరు అనుకున్న దానికంటే ఎక్కువగా ఎవరైనా సహాయము చేశారా? వేరొకరు ఆ విధంగా ధారాళంగా సహాయము చేసినప్పుడు ఎంతో ఆదరణ కలుగుతుంది! ఆ విధముగానే యేసు మనకు కావలసిన ప్రతిదానిని సమకూర్చును!! లూకా.6:38 వచనములో, "క్షమించుడి, అప్పుడు మీరు క్షమించబడుదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని" యేసు చెప్పెను. ఈ విధంగా మనం జీవించాలి.

## కంఠత వాక్యం 8

లూకా 6:38 "ఇవ్వండి. అప్పుడు మీకూ ఇస్తారు. అప్పుడు మనుషులు మీకు అదిమి, కుదించి పొంగి పొర్లి పోయేంతగా కొలిచి మీ ఒడిలో పోస్తారు. మీరు ఏ కొలతతో కొలుస్తారో అదే కొలతతో మీకూ కొలవడం జరుగుతుంది."

## నాటిక (రెండవ భాగము)

వారు ప్రయాణమునుండి వెనుదిరిగి వచినప్పుడు, ఆ రాతి బానలు ఒక క్షణములోనే ఎలా నీటినుండి ద్రాక్షరసముగా మారిపోయాయని ఎంతో ఉత్సాహంగా బృందమంతా చర్చించుకున్నారు. ప్రతినిధి మరియు బృందములోని సభ్యులందరూ రాతి బానలను నీటితో నింపిన ఆ పని మనుష్యులను గూర్చి మాట్లాడుకున్నారు, మరియు ఆదివారము మాత్రమె లేక ప్రార్థన కూడికలు ఉన్నప్పుడు మాత్రమె యేసు వెంబండించడం కాదు గాని వారి జీవితాలలో ప్రతి అణువణువు వెంబండించుటకు దేవునికి తమ జీవితాలను సమర్పించుకోవాలని వారు నిర్ణయించుకున్నారు. వారు తీసుకున్న ప్రతి నిర్ణయముచొప్పున ఇతరులపట్ల ఎలా నడుచుకునే విధానములో వారు నేర్చుకున్న ప్రతీది ఆచరణలో పెడుతున్నారు. ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం అంటే ఏమిటో వారికి అర్థం తెలియనప్పటికిని, ఆ బృందములోఉన్నటువంటి ప్రతియొక్కరు బైబిలు చదువుటను కొనసాగించాలని, వారు నేర్చుకోవడానికి మరియు దేవుని వారి జీవితాలను సంపూర్ణముగా ఎలా ఇవ్వాలని నేర్చుకొనుటకు సంఘ సహవాసమునకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.


## న్యాయం 8

అనేకులకు సహాయం చేయడానికి దేవుడు మనలను ఉపయోగించుకుంటాడు. మనము విధేయత చూపినప్పుడు, ధారాళంగా ఇవ్వాలని ఇష్టపడినప్పుడు, మనం ఆరంభించిన వాటిని దేవుడు ఉపయోగించుకొని, వాటిని జీవితాలను మార్చే సాధనాలుగా మలచుకుంటాడు.

## జీవిత చరిత్ర (స్టోర్ గుమస్తా) 8

ఒక స్టోర్ గుమస్తాగా మీరు ఒక పెద్ద స్టోరులో ఉండే ఒక పెద్ద గుంపులో ఒకరైయుండవచ్చు, లేక ఆ ప్లాజాలో (లేక, ఆ భవనములో) ఒక చిన్న స్టోరు మాత్రమె ఉండవచ్చును. ఏది ఏమైనా, స్టోర్ గుమస్తా ఎప్పుడు కూడా వచ్చే కష్టమర్ల దగ్గర చాలా జాగ్రత్తగా ఉండాలి మరియు అవసరమైతే కష్టమర్లకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలి.

*బాధ్యతలు :* ఆ స్టోర్ యజమాని లేక ఆ డిపార్ట్మెంట్ మేనేజర్ ఏమి చెబితే అది తప్పకుండా స్టోర్ గుమస్త చేయాలి. బహుశ ఆ పని చేయడానికి మీకు ఎల్లప్పుడూ ఇష్టముండకపోవచ్చు, ఎందుకంటే ఆ స్టోరులో ఉండే అవసరతలన్ని ఎక్కువ బిజీగా ఉండే డిపార్ట్మెంట్ మీద, గుమాస్తాలు అందుబాటులో ఉండే వాటి మీద, మరియు గుమస్తాకు ఉండే నైపుణ్యాలు, తర్ఫీదుల మీద ఆధారపడియుండవచ్చును.



*అవకాశాలు :* ఉద్యోగం చేసేటప్పుడైన లేక ఉద్యోగం చేయకముందైన అనేకమార్లు కొంతమట్టుకు తర్ఫీదు ఉంటుంది. అందుచేత తర్ఫీదు అనేది చాలా మంచిది. అంతేగాకుండా, ఇది ఇతరులకు సేవ చేసే ఉద్యోగము, మరియు సేవ చేయడము అనేది దేవుని రాజ్యములో చాలా ప్రాముఖ్యమైనది. అందుచేత, సేవ ఎలా చేయాలో నేర్చుకోవడం అనేది మీ జీవితమంతా మీకు ఎంతగానో సహాయపడుతుంది. ఈ ఉద్యోగము మీరు మంచిగా కనిపించాలని కోరుకుంటుంది కాబట్టి కావలిసినంత విశ్రాంతిని తీసుకోండి. తద్వారా మీరు చాలా చక్కగా ఆలోచించవచ్చును మరియు వచ్చే కష్టమర్లతో చక్కగా మాట్లాడవచ్చును, మరియు చాలా విలువైన విషయాలు మీకు ఎల్లప్పుడూ సహాయము చేస్తాయి.


## ప్రశ్నోత్తరాలు 8


1. దేవుడు మనలను ఆశీర్వదించాలని కోరినట్లయితే, మనకు కీడు జరగడానికి ఆయన ఎందుకు అనుమతిస్తున్నాడు? (పాపము ఎక్కువగా ఉండే ప్రపంచములో మనం జీవిస్తున్నాం, మరియు అనేకమైన కష్టాలు మనకందరికీ వస్తాయి. మన శరీరములకంటెను మన హృదయాలను గూర్చి దేవుడు ఎక్కువ పట్టించుకుంటాడు. ఎందుకంటే మన ఆత్మలు మరియు మన ప్రాణాలు నిత్యజీవానికి సంబంధించినవి. శరీరము మంటికి మన్నుగా మారిపోతుంది. దేవుడు మన హృదయాలను మార్చడానికి మరియు మనకు పరిపక్వతను అనుగ్రహించడానికి బాధలను మరియు కష్టాలను వాడుకుంటాడు.)
2. అవసరతలో ఉన్నవారికొరకు సహాయము చేయుటకొరకు మీరు బాధ్యత కలిగి ప్రవర్తించుటకు మీరున్న ప్రాంతములో ఎటువంటి నియమాలు ఉన్నాయి? (ప్రపంచములో ఎన్ని రకాల సంస్కృతులు ఉన్నాయో, వారు పెట్టుకున్న నియమ నిబంధనలు ఎన్ని ఉన్నాయో చర్చించండి. ప్రతి వర్గములో (లేక సమాజములో) వారు పెట్టుకున్న నియమ నిబంధనలు చాలా ఉంటాయి. మీరు భిక్షకుడికి ఇవ్వాలా? ఎవరైనా ఒక స్త్రీ దారిలో పడిపోతే, ఆమెకు సహాయము చేయడానికి వెళ్ళినప్పుడు ప్రజలు మిమ్ములను ఆపుతున్నారా? ఎవరైనా ఒక బాబు తప్పిపోతే, అతనిని పట్టుకోవడానికి ప్రజలు ఏమైనా సహాయము చేయగలుగుతున్నారా?)
3. “ఇది నా సమస్య కాదు” అని ప్రజలు చెప్పే ఈ మాటను మీరు ఎన్నిమార్లు విని ఉంటారు, మరియు సహాయము చేయడానికి నిరాకరించినవారు లేక అక్కడ సహాయము చేయవలసిన అవసరము లేదనేవారు మరియు దానిని పట్టించుకోకుండా వదిలిపెట్టెవారు ఉన్నారా? (మీరు ఉండే ప్రాంతములోని నియమ నిబంధనలను గూర్చి మీ విద్యార్థులతో చర్చించండి, మరియు ఎప్పుడు సహాయం చేయాలో లేక ఎప్పుడు సహాయము చేయకూడదో తెలియజెప్పండి. ప్రతి ఉదాహరణకొరకు, దేవుడు మనలనుండి దేనిని ఎదురు చూస్తున్నాడని మీరు భావిస్తున్నారు అనే విషయాన్ని కూడా చర్చించండి.)


4. మీ జీవితములో చాలా ప్రాముఖ్యమైనదానిని దేవునికి సమర్పించాలని దేవుడే మిమ్మును అడిగితే, దేనిని మీరు సమర్పిస్తారు? (మనలో చాలా మందికి వారికి ప్రియమైన కుటుంబము ఉండవచ్చు. అయితే దేవుడు నిజానికి మన జీవితాలలో ప్రథమ స్థానములో ఉండాలని కోరుచున్నాడు, మరియు ఆయన సేవించే క్రమములో మనకు ప్రియమైన కుటుంబమును కూడా సమర్పించాలని ఆయన కోరుచున్నాడు. కొంతమంది మిశనరీలు (సేవకులు) తమ కుటుంబాలను సహితము వదిలిపెట్టి, వేరే దేశాలకు వెళ్ళేటప్పుడు వారు ఎలా బాధపడి ఉంటారో విద్యార్థులతో పంచుకోండి.)

5. మీ జీవితములో ఏదైనా అవసరత తీరాలని మీరు దేవునిని అడిగినట్లయితే, ఆ అవసరతను మీరు పంచుకోండి? (ఈ ప్రశ్నకు జవాబులు పిల్లలే తమ మాటలలో చెప్పనివ్వండి.)

## వినోదపు ఆటలకు జవాబులు 8







## ఆట 8

***అందరు బకెట్ వైపుకు వెళ్ళడం***



మంచి నీటిసైనా లేక త్రాగడానికి వీలుగా ఉండేలాగున మంచి నీటిలో మనకిష్టమైనవాటిని కలుపుకొని, అందులో త్రాగడానికి స్ట్రాలు (చిన్న పైపులు) వేసుకొని ఉంచుకోండి. ప్రతి గుంపు ఒక వృత్తాకారములో నిలువబడుతారు. వారి మధ్యలో సిద్ధం చేసుకున్న నీళ్ళ పాత్రను ఉంచండి, మరియు ఆ గుంపులో ఉన్నవారందరూ ఆ పాత్రలో నీళ్ళు అయిపోయేంతవరకు త్రాగుతూనే ఉంటారు. వారందరు ఒకేసారి త్రాగవచ్చు లేక ఒకరి తరువాత ఒకరైన త్రాగవచ్చు. మీరున్న గుంపులు పెద్ద పెద్దవిగా ఉన్నట్లయితే, ప్రతి బృందమువారు త్రాగడానికి వీలుపడేటట్లు ఎక్కువ పాత్రలను సిద్ధం చేసుకొనండి.




## అభ్యాసము 8

అవసరతలో ఉన్నవారిని కనిపెట్టి, యేసు ప్రభువు మనకిచ్చినట్లుగానే వారికి కూడా ఇవ్వండి. "మంచి కొలతతో కొలిచి, క్రిందకి దిగజారిపోవునట్లుగా కుదిపి, పైవరకు కొలిచి ఇవ్వండి."

# యేసువలె ప్రేమించండి

09



## మంచి సమరయుడు : లూకా.10:25-37Good Samaritan: Luke 10:25-37

### నాటిక (మొదటి భాగము)

దేవునికి తన జీవితమంతా ఎలా సమర్పించుకోవాలనె దానిని గురించి ప్రతినిధి ఆలోచిస్తూ ఉన్నాడు. తనవలె తన పొరుగువానిని ప్రేమించాలనే విషయాన్ని అతను సంఘ సహవాసములో నేర్చుకొనియున్నాడు. ఈ వారమంత తన పొరుగువారిపట్ల దయాగుణముతో ఎలా నడుచుకున్నాడో అతను తన బృందములోని ప్రతియొక్కరికి చెప్పుచున్నాడు. శత్రువుగా పరిగణించబడే ఒక అబ్బాయి తప్ప అందరిపట్ల బాగానే నడుచుకున్నాడు. వారి కుటుంబాలన్నీ ఎల్లప్పుడూ శత్రువులుగానే ఉంటారు. అతను తప్ప, ఆ శత్రువును విడిచిపెట్టి అందరిని ప్రేమిస్తానిని ప్రతినిధి చెప్పాడు. కనుక్కోవడానికి వెళ్ళుటకు వెనక్కి వెళ్లేందుకు బృందమంతా నిరాకరిస్తుంది.

### పాఠం 9

లూకా.10:25-29 వచాలను చదవండి

దేవునిని ప్రేమించడం మరియు మన పొరుగువారిని ప్రేమించడం అనే అతి ప్రాముఖ్యమైన నియమాలను యేసు చెప్పియున్నారు. మిగిలిన నియమాలన్నీ ఈ రెండు ఆజ్ఞల ద్వారా సంపూర్తి చేయబడుతాయి.

మనం దేవునిని ఆరాధించడం ద్వారా మరియు ఆయన ఆజ్ఞలను గైకొనుట ద్వారా దేవుని కొరకు మన ప్రేమను కనుపరవచ్చును. అయితే, మన పొరుగువారు ఎవరు? వారిని మనం ఎలా ప్రేమించగలం?

లూకా.10:30-37

సమరయులు మరియు యూదా ప్రజలు కొన్ని కారణాలనుబట్టి ఒకరినొకరు ఇష్టపడరు. అందుచేత, ఉదాహరణకొరకు సమరయుడు మన పొరుగువాడని యేసు చెప్పినప్పుడు, దీనిని అంగీకరించడం యూదులకు చాలా కష్టం. ఈ కథలో సమరయుడు “మంచి వ్యక్తి” అని చెప్పబడింది. ప్రజలందరూ మన పొరుగువారేనని యేసు మనకు తెలియజెప్పుచున్నాడు. అంతేగాకుండా, వారికందరికి మన ప్రేమను మరియు కనికరమును చూపించాలి.

“వారికొరకు మన ప్రేమను ఎలా కనుపరచాలి?” అనే ప్రశ్న మనకు ఎదురవుతుంది. మంచి సమరయుని కథలో సమరయుడు యూదుడిని బాగా చూసుకుంటాడు. సమరయుడు ఆ మనిషికి కలిగిన గాయాలను కట్టి, అతనిని పూటకూళ్ళవాని (హోటల్) వద్దకు తీసుకువెళ్తాడు. అయితే అతను దానికంటే ఎక్కువగా చేశాడు, తన ఖర్చులన్నీ భరించాడు మరియు తరువాత అయ్యే ప్రతి ఖర్చును నేనే కడతానని వాగ్దానము చేసి వెళ్ళాడు. మన చుట్టూ ఉన్నటువంటి వారికొరకు అమితమైన మంచిని చేయడానికి మరియు ధారాళంగా ఇవ్వడానికి ఇదే మనకు గొప్ప ఉదాహరణ! ఇవన్నియు వినిన తరువాత, యేసు మనకొరకు చేసిన గొప్ప కార్యము ఏమనగా యేసు భూమి మీదకి వచ్చి, మన కొరకు చనిపోయాడు అనునదియే.

## కంఠత వాక్యము 9

లూకా 10:27 "'అతడు, "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయంతోనూ, నీ పూర్ణ ఆత్మతోనూ, నీ పూర్ణ శక్తితోనూ, నీ పూర్ణ మనసుతోనూ ప్రేమించాలి. నిన్ను నీవు ప్రేమించుకున్నట్టే నీ పొరుగువాణ్ణి ప్రేమించాలి" అన్నాడు."

## నాటిక (రెండవ భాగము)


వారు వెళ్ళిన ప్రయాణమునుండి వెనుదిరిగి వచ్చిన తరువాత, ప్రతినిధి చాలా తికమకగా ఉన్నాడు. నా శత్రువును నేను ఎలా ప్రేమించగలను? అనే ప్రశ్నతో చాలా తికమకగా ఉన్నాడు. మొట్టమొదటిగా, అతనిని గూర్చి దయగలిగి ఆలోచించడమే చాలా కష్టము, మరియు రెండవదిగా, అతనికి ఏమి చేయాలని ఆలోచించడమే ఎంతో కష్టం. తన శత్రువును ప్రేమించడానికి పలు మార్గాలను చూపించగలిగే తన బృందముతో అతను మాట్లాడుచున్నాడు. అతను చేయగలిగిన ఒక చిన్న పని గురించి నాయకుడు సలహా ఇచ్చుచున్నాడు. ప్రతినిధి తన శత్రువుపట్ల ఆ చిన్న పనిని చేయడానికి ఇష్టపడకపోయినను, అతను ఆ పనిని చేసిన తరువాత ఎంతగానో సంతోషపడుతాడు అని నాయకుడు చెప్పాడు. వారందరూ కలిసి ప్రార్థన చేశారు మరియు ఒక రోజున సంతోషముతో తన స్నేహితుడిని ఆశీర్వదించాలని దేవునిని అడిగారు. దీనిని అంగీకరించడానికి ప్రతినిధికి చాలా సులభం. ప్రతినిధి తన శత్రువును కలిసినప్పుడు తను సరిగ్గా స్పందించిన స్పందించకపోయినను "హలో, బాగున్నారా" అని పలకరించాలనుకున్నాడు. అక్కడనుండి, అతను వాతావరణము గూర్చి లేక ఏదైనా విషయాన్ని మాట్లాడుతూ దేవుని సహాయము ద్వారా ముందుకు కలిసిపోవాలనుకున్నారు. వారు ఇక మీదట శత్రువులుగా ఉండలేరు.

## న్యాయం 9

మనల్ని ప్రేమించుకోవడంవలన మనం ఎలాంటి పనులను చేయవచ్చు? ఆహారమును కొంటాం, బిల్లులు కడతాం, సమస్యలను పరిష్కరించుకుంటాం. అయితే, మనవలె ఇతరులను కూడా ప్రేమించాలని యేసు మనకు చెబుతున్నాడు. ఇతరుల కొరకు మనము మంచి పనులనే చేద్దాం.

## జీవిత చరిత్ర (డాక్టర్ – వైద్యుడు) 9

వైద్యుని కర్తవ్యము ప్రజలకు చికిత్స చేయడం. ఇటువంటి ఉద్యోగము మీరు చేస్తూ ఉన్నట్లయితే, ప్రజలను స్వస్థపరచడానికి దేవునికి వైద్యులు (డాక్టర్లు) అవసరమని తెలుసుకొనుట చాలా మంచిది. దేవుడు తన ప్రజలను స్వస్థపరచిన సందర్భాలు పరిశుద్ధ గ్రంథములో చాలా ఉన్నాయని మనకు తెలుసు. అయితే, ప్రజలకు కావాలిసిన తర్ఫీదును కూడా వారు పొందుకొనునట్లు కూడా దేవుడు సహాయము చేస్తాడని మనకు తెలుసు. ఉదాహరణకొరకు, లూకా ఒక వైద్యుడు, పౌలు గారు ప్రజలను స్వస్థపరిచే స్థలాలో కూడా అతను వైద్యునిగా పని చేసియుండవచ్చును.




*బాధ్యతలు :* ఒక వైద్యుడు రోగమును తెలుసుకొని, దానిని అధ్యయనము చేసి, దానికి అవసరమైన ఔషధం ఇవ్వవలసిన బాధ్యత కలిగియుంటాడు. ప్రజలు తమ దైనందిన జీవితములో తమకు కావలిసిన ఆరోగ్యము కొరకు వైద్యుల దగ్గరకు వెళ్తూ ఉంటారు.

*అవకాశాలు :* వైద్యుడు ప్రజలలో ఉండే పలు రోగాలను చూస్తూ ఉంటాడు మరియు అధ్యయనాలలో నిశ్చయతను కలిగియుంటాడు మరియు ప్రజలు అపాయకరమైన రోగాలకు గురియై, క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు వారికి సరియైన వైద్యం చేయడానికి ఒక వైద్యునిగా మరొక వైద్యునికి సహాయము చేస్తూ ఉంటాడు.


## ప్రశ్నోత్తరాలు 9

1. సహాయము చేయకుండా ఉండుటకు మీరు సాధారణముగా చెప్పే సాకులు ఏమిటి? (మన సాధారణ సాకులు : డబ్బులు, సమయము, మన తల్లిదండ్రుల అనుమతి, ఇతరులు ఏమనుకుంటారో, లేక సహాయము చేయడమువలన ఏదైనా సమస్య వస్తుందా.)
2. మనం అందరితో స్నేహం కలిగియున్నామా? (మనం అందరిని తప్పకుండ ప్రేమించాలి, అందరితో మంచిగా ఉండాలి, స్నేహ పూర్వకముగా మెలగాలి. ఏది ఏమైనా, ఎవరైనా క్రూరముగా ప్రవర్తిస్తూ ఉన్నట్లయితే, మనం అతనికి స్నేహితులుగా ఉండనవసరం లేదు. మనం తప్పకుండ మన శత్రువులకు ప్రేమను పంచాలి, అయితే మనము ఎల్లప్పుడూ వారికి స్నేహితులుగా ఉండనవసరం లేదు.)
3. మీరు ప్రజలతో ధారాళంగా ఎలా ఉండగలరు? (పిల్లలు ఇచ్చే జవాబులను వినండి. సమరయుడు ఒక యూదుని విషయములో ఎలా స్పందించాడో, ఎలా చూసుకోగలిగాడో వారికి వివరించి చెప్పండి.)
4. మీపట్ల ఎవరైనా ధారాళత్వమును కనుపరిచారా? (పిల్లలందరూ తమ తమ జవాబులను చెప్పనివ్వండి.)
5. ఒకవేళ మీకు సమరయుడు కనబడితే మీరు చేస్తారు? (సహాయము చేస్తాము అని పిల్లలు చెప్పినట్లయితే, అది ఎలా చేస్తారని వారినే అడగండి.)

## వినోదపు ఆటలకు జవాబులు 9





## ఆట 9

***ఎవరో చెప్పుకోండి***



ప్రతీ విద్యార్థికి ఒక కుర్చీని వేయండి, వాటిని ఒక వృత్తాకారములో వేసి ఉంచండి, ఆ కుర్చీల వెనుక భాగములో కత్తిరించి పెట్టుకున్న రంగు రంగుల కాగితాలను అతికించండి. ప్రతి రంగు కాగితము తప్పనిసరిగా మూడుసార్లు ఆ కుర్చీల వెనుక భాగములో కనబడాలి. సంగీతమును పెట్టుకొని, ఆ కుర్చీల చుట్టూ పిల్లలందరూ తిరిగాలని చెప్పండి. సంగీతమును ఆపినప్పుడు, పిల్లలు వేయబడిన కుర్చీలలో కూర్చోవాలి. అప్పుడు ఉపాధ్యాయులు ఒక రంగును చెబుతారు, ఆ రంగు కాగితమున్న కుర్చీలోనివారు లేచి నిలువబడి, ఒక కంఠత వాక్యమును చెబుతారు. ఉదాహరణకు, ఉపాధ్యాయులు ఎరుపు రంగు చెబితే, ఎరుపు రంగును కలిగి కుర్చీలలో ఉన్న ప్రతియొక్కరు లేచి, ఒక వాక్యాన్ని అందరు కలిసి చెబుతారన్నమాట.




## అభ్యాసము 9

ఈ వారము అవసరతలో ఉన్నవారిని గుర్తించి వారికి సహాయము చేయండి. అయితే, ఎవరికైతే సహాయము చేస్తున్నారో వారికి మీరు చేసేదానికంటే ఎక్కువగా చేయండి.

# దేవుడు ఉన్నదానికంటే ఎక్కువ చేయగలడు

10



**5000 మందికి ఆహారము పంచిపెట్టుట : మత్తయి.14:13-21**

## నాటిక (మొదటి భాగము)

సంఘు సహవాసము వద్ద ఒక చిన్నారి తన తల్లికి ఉత్తరం వ్రాయవలసివచ్చినప్పుడు, ఒకామె ఆ చిన్నారికి ఉత్తరం వ్రాసి పెట్టి ఎలా సహాయము చేసింది, ఆ చిన్నారిని ఎలా కౌగలించుకుందో పరిశోధకుడు బృందములోని ప్రతియొక్కరికి తెలియజెప్పుచున్నాడు. ఆమె ఎల్లప్పుడూ సహాయము చేయాలని ఎదురు చూస్తూ ఉంటుంది, అయితే ఎంతామందికని సహాయము చేస్తుంది అని పరిశోధకుడు చెబుతున్నాడు. ఆమె చేస్తున్న పని చాలా ప్రాముఖ్యమైనదని బృందమంత ఆమెను ప్రోత్సాహపరిచారు. ఆ తరువాత వారు బైబిలు కథ కొరకు ఆ కథ జరిగిన కాలానికి వెళ్లిపోయారు.

## పాఠం 10

ఎంతైతే సరిపోతుంది?

మత్తయి.14:15-21 వచనాలను చదవండి.

యేసుతోపాటు ఒక పెద్ద జనసమూహమున్నది, మరియు వారందరికి ఆహారము అవసరమైయున్నది!! ప్రజలందరికి ఆహారమును పంచిపెట్టడానికి వారు కలిగియున్న కొంచెం ఆహారమునే ఇవ్వమని యేసు తన శిష్యులకు తెలియజెప్పాడు.

5 రొట్టెలు మరియు 2 చేపలను 5000 మందికి పంచడానికి శిష్యులకు ఎటువంటి విశ్వాసము ఉండాలో ఒకసారి ఊహించుకొనండి? అక్కడున్న వారందరికీ ఒక చిన్న ముక్క ఉంటె సరిపోతుంది, శిష్యులకు ఇంకేమి మిగలదు. అయితే, యేసు ఒక అద్భుతమును చేశాడు, అక్కడున్న ప్రజలందరూ కడుపు నిండ తిని తృప్తి పొందిన తరువాత, 12 గంపల ఆహారమును ఎత్తి పెట్టారు!! ప్రతియొక్కరు కడుపు నిండ భోజనము చేశారు, శిష్యులు ఆనాటికే కాకుండా, ఆ తరువాత రోజుకు కూడా ఆహారము ఉన్నది. యేసు ప్రతియొక్కరికి సరిపడ కావలసినంత ఆహారమును సమకూర్చాడు. అయితే, శిష్యుల దగ్గర ఉన్నవాటినే ఆయన తీసుకొని, వాటినే ఆయన అభివృద్ధి చేశాడు.

మనము శిష్యులవలె ఉండవచ్చును. మనము మనతో ఉన్నటువంటి చిన్నవైన ఇవ్వడానికి ఇష్టపడినట్లయితే, దేవుడు వాటిని గొప్పగా అభివృద్ధి చేయగలడు.

ఈ కార్యము ఆహారముకంటెను లేక డబ్బులుకంటెను, మన సమయముకంటెను మరియు మనకున్న సామర్థ్యముకంటెను ఎక్కువైనది.

## కంఠత వాక్యం 10

మత్తయి 19:26 “యేసు వారితో, “ఇది మానవులకు అసాధ్యమే. కానీ, దేవునికి సమస్తమూ సాధ్యమే” అని చెప్పాడు.

## నాటిక (రెండవ భాగము)

వారందరూ తమ ప్రయాణమునుండి ప్రస్తుత కాలమునకు తిరిగి వచ్చిన తరువాత, సంఘములోని నాయకుని వద్దనుండి ఆమెకు వచ్చిన ఫోనునుండి ఒక సందేశమును పరిశోధకుడు పొందుకున్నాడు. ఆ చిన్నారి కుటుంబం అప్పుడే ఒక పట్టణానికి వెళ్లిపోయారు మరియు అక్కడ స్నేహితులను కలిగియుండడం చాలా కష్టపడ్డారు. అయితే, వారు చాలా ఒంటరిగా జీవించారు. సంఘములో ఆ చిన్నారికి పరిచయమైన ఒక క్రొత్త స్నేహితురాలి గూర్చి తన తల్లిదండ్రులకు చెబుతూ ఉండేది. ఈ పట్టణములో వారు ఒంటరివారుకారని తెలుసుకొని వారు ఎంతో సంతోషపడ్డారు. ఇంకొక వ్యక్తి పరిశోదకుని చూసి, వారి కుటుంబానికి అతనిని పరిచయం చేయాలని నిర్ణయించుకున్నాడు. వారందరూ ప్రోత్సహించబడ్డారని, ఆమె మాదిరిని అనుసరించాలనుకున్నారని మరియు వారి చుట్టూ ఉన్నవారిపట్ల దయను చూపించాలని మరొక వ్యక్తి చెప్పడం జరిగింది. ఆ సందేశాలన్నీ పరిశోధకుడు విని, ఆ చిన్నారికి ఆమె చేసిన ఆ చిన్న సహాయానికి ఆ చిన్నారికి ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చడం మరియు అనేకమంది ప్రజలు కూడా స్నేహితులవ్వడం చూసి పరిశోధకుడు దేవునిని ఎంతగానో మహిమపరిచాడు.


## న్యాయం 10

కొన్ని అవసరతలు తీర్చడానికి చాలా పెద్దవిగా ఉంటాయి. మనం సమస్యనంతటిని పరిష్కరించాలని దేవుడు కోరుకోవడంలేదు, మనం చేయగలిగిన సహాయం చేయాలని దేవుడు కోరుతున్నాడు. మిగిలిన పనినంతటిని ఆయన నెరవేర్చుకుంటాడు.

## జీవిత చరిత్ర (వంట చేయు వ్యక్తి) 10

వంట చేసే వ్యక్తి దైనందిన జీవితానికి ఎంతగానో ఉపయోగపడుతాడు. ముఖ్యంగా ఏదైనా ప్రత్యేకమైన వేడుక ఉంటె, ప్రజలు అనేకమార్లు భోజనం చేయుటకొరకు బయటకు వెళ్తారు. పాఠశాల వాళ్ళు కూడా ఈ నైతికతను కాపాడుకొనుటకు చాలా ప్రాముఖ్యమైన భాగాన్ని ప్రారంభిస్తారు. క్రీడాకారుల బృందాలు మరియు మిలిటరీవారు తమ ఆరోగ్యముకొరకు మరియు నైతికతకొరకు వారికి మంచి ఆహారమును పంచిపెడతారు.

*బాధ్యతలు :* వంట చేయు వ్యక్తి ఎల్లప్పుడూ తన యజమాని చెప్పినట్లుగా లేక తన మేనేజరు చెప్పినట్లుగానే నడుచుకోవలసి ఉంటుంది. వడ్డించడానికి, ఆహారముకు ఎంత ఖర్చవుతుందని తెలుసుకొనుటకు వంట చేయు వ్యక్తి తెలుసుకోకపోయినప్పటికీ, వంట చేసే వ్యక్తి ఆహారమును ఎంత మంచిగా చేయాలో అంచనా వేయగలడు. వంట చేసే వ్యక్తి శుభ్రత సూత్రాలు పాటించడం, శుభ్రంగా కనిపించడం చాలా ప్రాముఖ్యం.




*అవకాశాలు :* వంట చేసే వ్యక్తి ఎల్లప్పుడూ ఏమి వండాలని ఆదేశించబడియుంటాడో వాటినే చేయాలి మరియు ఖర్చులను తగ్గించుకొని వంట చేయవలసి ఉంటుంది. అయితే సృజనాత్మకతకు ఎక్కువ అవకాశం ఉంటుంది. మీ యజమాని అనుమతిస్తే, కుటుంబంలోనివారు చెప్పే ప్రతి వంటను పిల్లల కొరకు చేసి పెట్టవచ్చు – కేకులు, సున్నుండలు, ఇంకా మొదలగు వాటిని చేయవచ్చును. కూరగాయలతో చేసే అలంకరణ లేక ముఖ్యమైన వంటలు తినడానికి వచ్చేవారు ఒక మంచి అనుభవాన్ని పొందుకుంటారు. తద్వారా వారు తమ స్నేహితులకు కూడా వంట రుచులన్నీ పరిచయం చేస్తారు. ఈ వంటలన్నీ ఎలా చేయాలో నేర్చుకొని, ఒక వంట చేసే వ్యక్తిగా వ్యాపారమును చేయవచ్చు.


## ప్రశ్నోత్తరాలు 10

1. దేవుడు మీకు సహాయము చేసిన సాక్ష్యాలు ఏమైనా మీరు కలిగియున్నారా? వాటిని పంచుకొనండి. (వారందరూ పంచుకోవడానికి సమయాన్ని కేటాయించండి.)
2. క్రైస్తవులుకానివారిని మరియు వారికున్న ఆస్తులను, కార్లను, వారు ధరించిన దుస్తులను మీరు చూశారా? మీరు క్రైస్తవులైనప్పుడు వాటన్నిటిని పోగుట్టుకున్నారా? (దేవుని మీద ఆధారపడటం మంచిది కాదని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చును, అయితే ఆస్తులు అంతస్తులు కలిగియున్న అనేకులు వారి మనస్సులలో సమాధానమును కలిగిలేరని మీరు తెలుసుకోవాలి. కొన్నిమార్లు వారికి ప్రేమ లేక సంతోషము కొదువై ఉంటుంది, వారందరు క్షమించబడలేదు మరియు డబ్బు సంపాదించడమే వారి ముఖ్య ఉద్దేశ్యము. ఈ భూమి తాత్కాలికమని, పరలోకము భూమికంటెను ఎన్నో రెట్లు గొప్పదని, పెద్దదని వారు అర్థము చేసుకోరు.)
3. ప్రపంచములో ఉన్నటువంటి ప్రతియొక్కరికి ఆహారము, డబ్బులు ఎందుకు కొరతగా ఉంటాయి? (విద్యార్థులందరు ఆ ప్రజల పరిస్థితులను గురించి ఆలోచించే విధంగా చేయండి. బహుశః మనము కలిగియున్నవాటిని మన పొరుగువారితో పంచుకొనుటను నేర్చుకోవాలని ఇష్టపడుతుండవచ్చును. ఆదాముతోపాటు లోకములోనికి ప్రవేశించిన పాపమునుండి వచ్చిన పర్యవసానమైయుండవచ్చును.)
4. మీకు ఇష్టమైన ఆహారము ఏమిటి? (పిల్లలు చెప్పే స్పందనలు వినండి.)
5. ఈ వారం మీకు సహాయము చేసిన వ్యక్తిని గురించి ఆలోచించండి, వారి పేరును చెప్పండి మరియు వారికి మీరు ఎలా సహాయము చేయాలనుకుంటున్నారో తెలియజెప్పండి.

## వినోదపు ఆటలకు జవాబులు 10






## ఆట 10

***కప్పులతో (గ్లాసులతో) చేసిన పిరమిడ్లు***



ఈ ఆటను ఆడక ముందు, వాడి పారవేసే కప్పులను (ఒక బృందానికి 36 కాగితపు గ్లాసులను) ఒక బల్ల మీద పెట్టుకోండి. ఈ విధంగా రెండు గుంపులను తయారు చేయండి. పెద్ద పిరమిడ్డును కట్టడానికి ఒక్కొక్క బృందానికి ఒక్కొక్క నిమిషమును కెటాయించండి. ఆ ఒక్క నిమిషము అయిపోయినవెంటనే, పిరమిడ్డును ఎవరు ఎంత ఎక్కువగా కడుతారో వారే ఈ ఆటలో విజయము పొందుతారు.




## అభ్యాసము 10

పాఠశాలకు మీరు కట్టుకున్న మధ్యాహ్న భోజనముతోపాటు ఇంకొకరికి సరిపడా మధ్యాహ్న భోజనమును తీసుకొని రండి. ఎవరైతే భోజనం తీసుకొని రాలేదో లేక మీకు తెలియని వారికి దానిని ఇవ్వండి.

# దేవునియందు విశ్వాసమును కలిగియుండుట 11



## యేసు తుఫానును సద్దుమణిగించాడు : లూకా.8:22-25.

### నాటిక (మొదటి భాగము)

వీధిలో నిలువబడి వచ్చేవారిని వెళ్ళేవారిని వేధించే ఇద్దరు ఆకతాయిలను గురించి ప్రతినిధి బృందానికి తెలియజేశాడు. వారు విశేషముగా అతని మీద పడాలనుకుంటారు, అతను ఆ వీధిగుండా వెళ్ళాలనుకున్నప్పుడు చాలా భయపడుతూ ఉంటారు. అనేకమార్లు, అతను పరుగెత్తుకొని పోతూ వస్తూ ఉంటాడు. అయితే, అతనికంటే వారందరూ పెద్దవారైనందున, అతనిని పట్టుకొని, ఏదో ఒక రకంగా బాధ పెడుతూ ఉంటారు. ప్రతినిధినుండి ఈ మాటలు విన్నటువంటి బృందమంతా ఈ పరిస్థితిని గమనించి, మేము ప్రార్థన చేస్తాము మరియు సహాయము చేయడానికి ప్రయత్నిస్తాము అని చెప్పారు. ఆ తరువాత వారు తమ ప్రయాణమును ఆరంభించేందుకు టైం మిషనులోనికి (కాల యంత్రములోనికి) వెళ్లిపోయారు.

### పాఠం 11

మీరు ఎప్పుడైనా అపాయకరమైన పరిస్థితులలో ఉన్నారా? మీరు ఎప్పుడైనా భయపడ్డారా? సముద్రము మీద ఒక పెద్ద తుఫాను వచ్చి, అలలు పడవను కొడుతున్నప్పుడు శిష్యులందరు చాలా భయక్రాంతులయ్యారు.

లూకా.8:22-25.

ఆ తుఫాను మధ్యలో శిష్యులు వారి మధ్యన ఎటువంటి వ్యక్తిని కలిగియున్నారో వారు గుర్తించలేకపోయారు. వారితో యేసు ఉన్నాడు, ఆయనకు సమస్త వాతావరణము మీద, గాలి మరియు అలల మీద సంపూర్ణ అధికారమును కలిగియున్నాడు. మీ చేతితో మీరు నీళ్ళను పట్టుకోగలరా? అలా పట్టుకోవడం మనకు అసాధ్యం, అయితే దేవుడు సర్వ శక్తిమంతుడు.

పడవలో యేసు పడుకున్నట్లుగానే, మనము కూడా నిబ్బరముగా విశ్రాంతి పొందుతూ, దేవునియందు విశ్వాసము కలిగియుండాలి. ఇలా చెబుతున్నాము కదా అని, మనకు ఇక ఎప్పుడూ హాని కలుగదని దీని అర్థం కాదు. పడవలో ఉన్నటువంటి శిష్యులలో ఒకరు తప్ప మిగిలిన వారందరూ యేసు నమ్మినందుకు అనేక సంవత్సరాల తరువాత చంపబడ్డారు. అది చాలా ఘోరమైన బాధాకరమైన విషయం. మనకు ఏమి జరిగినా లేక ఎటువంటి పరిస్థితిలో మనమున్న మనము దేవునియందు నమ్మకముంచగలం మరియు ఆయనయందే విశ్రాంతిని కలిగియుండగలము. ఎందుకంటే సమస్తము ఆయన అధీనములో ఉంటాయి, జరిగే చెడు విషయాలన్ని ఆయనకు బాగుగా తెలుసు. ఆయన ఏ సమయములోనైనా కీడు జరగకుండగ ఆపగలడు. ఆయన చెడు జరగకుండగా ఆపలేదంటే, ఆ కీడునుండి మంచిని చేయడానికి ఉద్దేశ్యము కలిగియున్నాడని మనము నమ్మకము కలిగియుండవచ్చును. ఏది ఏమైనా ఆయన మనతో ఉంటాడని వాగ్దానము చేశాడు. మనము తుఫాను మధ్యలో ఉన్నప్పుడు, పడవలో శిష్యులతో యేసు ఉన్నట్లుగానే మనతో యేసు ఉన్నాడని మనము తెలుసుకోవాలి. ఎప్పుడైతే మన విశ్వాసమును యేసునందుంచుతామో అప్పుడు మనము ఆయన హస్తాలలో సురక్షితముగా ఉంటాము. అంతేగాకుండా, పరలోకములో ఆయనతో నిత్యమూ ఉంటాము.  యేసు గాలి తుఫానును నిమ్మళము చేసిన తరువాత, శిష్యులు ఆయన విషయమై

భయపడ్డారు. మన దేవుడు ఎంత గొప్పవాడో, ఎంత శక్తిమంతుడో, మనలను అందరికంటే ఎక్కువగా ఎంతగా ప్రేమిస్తున్నాడో మనము తెలుసుకొనినట్లయితే, మనము దేనికి భయపడము.

### కంఠత వాక్యము 11

ద్వితి 31:8 "నీకు ముందుగా వెళ్ళేవాడు యెహోవాయే. ఆయన నీతో ఉంటాడు. ఆయన నిన్ను వదిలిపెట్టడు, మర్చిపోడు. భయపడవద్దు. వాళ్ళను చూసి దిగులు పడవద్దు" అని ఇశ్రాయేలు ప్రజలందరి ఎదుట అతనితో చెప్పాడు."

### నాటిక (రెండవ భాగము)

వారు తమ ప్రయాణమునుండి తిరిగి వచ్చిన తరువాత, బృందమంతా తాము చూసిన దానినిబట్టి ఆశ్చర్యపోయారు. యేసుతోనూ మరియు శిష్యులతోనూ వారు పడవలో ఉండి, యేసు ప్రభువు మాటకు గాలి తుఫానులను లోబడిన విధానమును వారి కళ్ళతో చూచినప్పుడు, యేసు మీద వారి విశ్వాసము ఇంకను అధికమైనది. ప్రతినిధి ఆ వీధిలో ఉండే ఆకతాయి అబ్బాయిలను చూచి, వారు దేవునికంటే బలమైనవారు కారని అర్థము చేసుకొని ముందుకు సాగిపోయాడు. దేవుడు ఎల్లప్పుడూ నీతో ఉన్నాడని బృందమంతా అతనిని బలపరిచారు. పడవలో యేసు పడుకున్నట్లుగానే, ప్రతినిధి కూడా ఆ ఆకతాయి అబ్బాయిలను నిర్లక్ష్యము చేశాడు, వారు ఇతనిని చెడ్డ చెడ్డ పేర్లతో పిలిచినా కూడా వారిని పట్టించుకోకుండా వచ్చేశాడు. ఎందుకంటే, సమస్త విశ్వమును నడిపించుచున్న దేవుడు తనను ప్రేమిస్తున్నాడు కదా అని జ్ఞాపకము చేసుకున్నాడు. ప్రతినిధి అక్కడనుండి వెళ్ళిపోయి, తన ఇంటికి వెళ్ళిపోయాడు. ఆ తరువాత, నేను ఆ ఆకతాయి అబ్బాయిలను నిర్లక్ష్యము చేశాను, వారు నన్ను ఏమి అనలేదు అని ప్రతినిధి నాయకునికి ఒక సందేశమును పంపుతాడు.

### న్యాయం 11

దేవుడు తనయందు విశ్వశించినవారిని ఎలాగు ఎన్నడును ఎడబాయడో లేక వదిలిపెట్టడో, అలాగే మీతో సమ్మతించకుండా మీకు విరోధముగా నడుచుకున్నప్పటికిని, ఆయనయందు విశ్వసించిన వేరేవారిని కూడా అయన ఎన్నడును విడువడు, ఎడబాయాడు. మనం సమ్మతించని వాటి మీద దృష్టి పెట్టకుండగా, మనకు విరోధముగా నడుచుకునే వారి జీవితాలలో దేవుడు ఎలా పనిచేస్తాడో వేచి చూద్దాం.


### జీవిత చరిత్ర (తల్లి) 11

పిల్లలను పెంచడానికి దేవుడు తల్లులను ఉపయోగించుకుంటాడు, తల్లులే పిల్లల విషయములో ప్రముఖ పాత్రను వహిస్తారు. వారు పిల్లల జీవితములోని ప్రతి కోణమును బోధిస్తారు, తద్వారా పిల్లలు ఎదుగుతారు, నేర్చుకుంటారు మరియు సమాజములో ప్రయోజకులుగా నిలిచిపోతారు. దేవుడు పసిబిడ్డగా ఈ లోకానికి రావాలని ఇష్టపడినప్పుడు, ఆయన శిశువుగా ఎదగడానికి ఒక ప్రత్యేకమైన బృందమును తయారు చేసుకోలేదు గాని ఆయన తల్లిని ఎన్నుకున్నాడు.

*బాధ్యతలు :* శిశువులుగా ఉన్నప్పటినుండి పెద్దవారగువరకు పిల్లలను తల్లులే పెంచాలి, ఆ తరువాత కూడా వారు సలహాలు తీసుకుంటూనె నడవాలి. జీవితములో సమాధానముగా ఉండడానికి, యుద్ధము చేయడానికి, ఒక స్థలము నుండి మరొక స్థలానికి

వెళ్ళడానికి లేక అనేక దురవస్థలు ఎదుర్కోవడానికి నిజమైన సవాళ్లు మనముందుకు వస్తాయి. ఏది ఏమైనా తల్లులు తల్లులుగానే ముందుకు కొనసాగించబడుతారు.

*అవకాశాలు :* తల్లులకు తమ బిడ్డతో లేక బిడ్డలతో ఒక విశేషమైన సంబంధమును కలిగియుంటారు, వారు పెంచుతున్న వ్యక్తి ఎటువంటివాడో వారు ఖచ్చితంగా తెలుసుకుంటారు. అదే పలు రకాల తర్ఫీదులకు, పలు రకాల క్రీడలకు, మొదలగువాటికి ద్వారమును తెరుస్తుంది. ఎందుకంటే, పిల్లలలో పలు విధాల వ్యక్తిత్వాలు ఉంటాయి. మీరు పిల్లలు తమ జీవితాన్ని జీవించుటకు ప్రేరేపిస్తారు.





## ప్రశ్నోత్తరాలు 11


1. దేవుడు మనకు ఎందుకు కష్టాలను అనుమతిస్తాడు? (దేవుడు మన ప్రాణమును మరియు ఆత్మను గూర్చి ఎక్కువగా పట్టించుకుంటాడు, అనేకమైన 'చెడు' విషయాలు మనకు నిజానికి చెడు కాదు గాని అవన్నియు మన మంచి కొరకె అని గమనించాలి. విపరీతముగా పాపము ఉన్నటువంటి లోకములో మనం జీవిస్తున్నామని గుర్తించడం చాలా మంచిది, మరియు ఈ లోకమంతా చుట్టి రావడానికి దేవుడు సాతానుకు అనుమతినిచ్చాడు. అందుచేతనే, మరణాలు, యుద్ధములు, భూకంపాలు, విపత్తులు సంభవిస్తున్నాయి మరియు ప్రజలందరూ ఎక్కువగా చెడ్డ పనులు చేయడం జరుగుతోంది. అంతేగాకుండా, ఇతరులవలె క్రైస్తవులు కూడా బాధితులవుతున్నారు.)
2. మీరు ఎప్పుడైనా భయపడ్డారా? (తుఫానునుబట్టి శిష్యులు భయపడినట్లుగా, మీరు ఏదైనా పరిస్థితినిబట్టి భయపడినట్లయితే చర్చించండి. కష్టాలలో కూడా దేవుడు మీకు తోడుగా ఉంటాడని, దేవుడిని మీరు చూడకపోయినప్పటికీ, ఆయన మీతోనే ఉంటాడని పిల్లలకు జ్ఞాపకం చేయండి.)
3. కష్ట కాలములు వచ్చినప్పుడు, మీ ప్రయత్నమును మీరు మానివేసి, దేవునికే విడిచిపెట్టినప్పుడు, మీరు ఎలా స్థిరముగా ఉంటారు? (శోధనలు, కష్ట సందర్భాలు మీ జీవితములోనికి వస్తాయి. అలాంటప్పుడు మీరు ఒంటరివారు కారని, మీ జీవితములో వచ్చే ప్రతి సమస్యను మీరు ఒక్కరిగానె ఉండి పరిష్కరించుకోలేరని గుర్తుపెట్టుకోండి. ప్రచండమైన తుఫానును చూసి శిష్యులు భయపడ్డారు గాని యేసు వాటిని గద్దించి నిమ్మళము చేసినప్పుడు గొప్ప సమాధానము నెలకొన్నది. అదేవిధంగా, మీ జీవితాలలో అనేకమైన కష్టాలు వస్తూ ఉంటాయి, అయితే మీ జీవితములో యేసు ఉన్నప్పుడు, ఆయన సమాధానమును అనుగ్రహిస్తాడని మనము తెలుసుకోవాలి.
4. మీకు ఏ ప్రాణి అంటే భయం? (ప్రతియొక్కరి జవాబును వినండి)
5. మీ హృదయములో ధైర్యము పెంచుకోవడానికి ఎటువంటి విషయాలను పాటిస్తారు? (ఈ ప్రశ్నకు జవాబులు చెప్పుటకంటే మునుపు పిల్లలు తమ స్వంత ఆలోచనలను పంచుకోవడానికి అవకాశమివ్వండి. ప్రజలతో తమ విశ్వాసమును కొంచెము కొంచెముగా పంచుకొనుటను గూర్చి కొన్ని ఆలోచనలు వారితో పంచుకోవడం మంచిది. భయమనిపించినప్పటికిని దేవుని సేవ చేయడానికి ఏదైనా అవకాశాన్ని స్వీకరించడానికి వారికి కావలసినంత సమయాన్ని తీసుకోవచ్చు. ధైర్యము వైపుకు నడిపించే విశ్వాసమును నిర్మించుకొనుటకు, మీరు బైబిలు చదవడానికి,

ప్రార్థన చేయడానికి, దేవునిని స్తుతించడానికి, ఇతరుల సాక్ష్యమును వినడానికి, మరియు మీ స్వంత జీవితాలలో దేవుడు చేసిన కార్యములను వ్రాయడానికి లేక జ్ఞాపకము చేసుకోవడానికి సమయాన్ని వెచ్చించవచ్చును. )

## వినోదపు ఆటలకు జవాబులు 11










## ఆట 11

***దేవుని వాక్యం చెప్పండి ...***

ఈ ఉదయం మీరు అల్పాహారము తిన్నట్లయితే, మీరు గత రాత్రి స్నానం చేసినట్లయితే, మీకు గోధుమ రంగు కళ్ళు ఉన్నట్లయితే, మీకు బ్రోకోలి ఇష్టమైతే, మీరు నిద్రపోయినట్లయితే, మీకు చెల్లి ఉన్నట్లయితే, మీరు ఎరుపు రంగు దుస్తులు ధరించుకొన్నట్లయితే, మొదలగువాటిని చేసినట్లయితే దేవుని వాక్యమును చెప్పండి. పిల్లలు దేవుని వాక్యమును కంఠత పట్టడానికి సహాయాము చేసేందుకు, అనేకమార్లు వచనాన్ని పునరావృతము చేయడానికి ఇది సులభమైన విధానము.






## అభ్యాసము 11

భయపడుతూ, కష్టంగా ఏదైనా పనిని చేస్తున్న వారిని చూడండి మరియు వారికి తోడుగా వెళ్ళండి.

# యేసు ఎవరు? 12



**నేను ఎవరని నువ్వు అనుకుంటున్నావు? మత్తయి.16:13-20.**

## నాటిక (మొదటి భాగము)

పరిశోధకురాలు ఈ వారం చాలా గందరగోళములో పడింది. ఆమె దయగలిగిన, తగ్గింపుగలిగిన మరియు ఎల్లప్పుడూ సంతోషముగా ఉండే ఒక వ్యక్తిని కలిసింది, ఆ వ్యక్తి వేరొక మతాన్ని అనుసరిస్తున్నాడు. ఆమె ఎందుకు తికమకగా ఉందంటే, ఆ వ్యక్తి మతములో విభిన్నత ఉన్నప్పటికిని, ఆ వ్యక్తి క్రైస్తవులవలె ఉన్నాడు. ఆమె తనకున్న తికమకను, క్రైస్తవ్యము చూపిస్తున్న ప్రత్యేకత ఏమిటని ఆశ్చర్యపోతూ నాయకునితోను మరియు ప్రతినిధితోనూ పంచుకున్నది. వారి ప్రయాణము వెళ్ళుటకు ముందుగా జవాబును ఇవ్వకూడదని నాయకుడు నిర్ణయించుకున్నాడు. ఎందుకంటే, ఈ వారు ప్రయాణము చేయబోవుచున్న సమయమది. వారు మరలా యేసు మరియు ఆయన శిష్యులు ఏమి చేస్తున్నారని చూడటానికి వెళ్ళారు.

## పాఠం 12

యూదులు చాలా శక్తివంతమైన ప్రజలుగా ఉండేవారు. అయితే, వారు ఇతరుల చేతిలో ఓడిపోయి, అంతటా చెదరిపోయారు మరియు వారి సమస్త ఐశ్వర్యము దొంగలించబడింది. ఎవరైనా ఒకరు వచ్చి వారికి సహాయము చేస్తారని దేవుడు వారితో వాగ్దానము చేశాడు, ఆ వ్యక్తి మెస్సయ్యా అని పిలువబడుతాడు. వారి ప్రాంతములోనుండి శత్రువులను తరిమికొట్టగలిగే బలమైన యోధుడు వస్తాడని యూదులందరు స్వాభావికముగానే ఎదురుచూశారు. అయితే, వారు ఎదురు చూసినదానికంటే ఎక్కువ అంచనాలతో యేసు వచ్చాడు. వారి భూమిని మరియు ఐశ్వర్యమును రక్షించుటకు బదులుగా, ఆయన వారి హృదయాలను రక్షించుటకు వచ్చాడు!

మత్తయి.16:13-20

ప్రజలందరూ యేసు ప్రవక్త అని చెప్పుచుండేవారు. నేను ఎవరని యేసు తన స్నేహితులను అడిగాడు. యేసు ఇశ్రాయేలీయుల విమోచకుడని, జీవముగల దేవుని కుమారుడని, మెస్సయ్యా అని పేతురు సరియైన జవాబును చెప్పియుండెను! ఈ మాట బండవంటిది అన్నట్లుగాను మరియు కట్టబడే క్రొత్త సంఘానికి పునాది అన్నట్లుగా యేసు స్పందించాడు.

మీ విషయములో యేసు ఎవరని అనుకుంటున్నారు? పరిశుద్ధ గ్రంథములో ఉండే భక్తులలో ఆయన ఎవరైనా ఒకరు ఉండవచ్చునని అనుకుంటున్నారా, బహుశః ఆయన ప్రవక్త అని లేక ఆయన గొప్ప బోధకుడని అనుకుంటున్నారా? లేక మీ పాపములనుండి మిమ్ములను రక్షించి, మీకు క్రొత్త జీవితాన్ని ఇవ్వడానికి పరమునుండి దిగివచ్చిన దేవుని కుమారుడని అనుకుంటున్నారా?

యోహాను.3:16 వచనములో, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అని వ్రాయబడినట్లుగా చూడగలం.

యేసు ఎవరనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలని మరియు ప్రతియొక్కరు ఆయనయందు నమ్మికయుంచాలని ఆయన కోరియుండెను. తద్వారా ఆయన మనకు అత్యుత్తమమైన బహుమానమును అనుగ్రహిస్తాడు!

## కంఠత వాక్యము 12

యోహాను 3:16 ""దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు."

## నాటిక (రెండవ భాగము)

వారు తమ ప్రయాణమునుండి తిరిగి వచ్చిన తరువాత, వారందరు చూసిన దాని విషయమై పరిశోధకురాలు బృందముతో చర్చించుచున్నది. మతాలకు మధ్యనున్న ఒక గొప్ప వ్యత్యాసము యేసు అని ఆమె తెలుసుకున్నది. యేసు దేవుని కుమారుడని, ఆయన మనకొరకు మరణించియున్నాడని, ఆయన మాత్రమే పరలోకానికి మరియు నిజమైన దేవునితో ఎల్లప్పుడూ ఉండుటానికి నిజమైన మార్గమని ఆమె తెలుసుకున్నది. ప్రజలు బయటకి ఎంత మంచిగా కనిపించినప్పటికీ వారు రక్షించబడుటకు వారికి యేసు అవసరమని తెలుసుకొని, ఆమెకు పరిచయమైన ప్రతియొక్కరికి యేసును గురించి పంచుకొనుటకు ఒక అవకాశము కొరకు ఎదురుచూస్తూనే ఉన్నది.


## న్యాయం 12

దేవుడు మన కొరకు తన కుమారుని ఇచ్చునంటగా ఆయన మనలను ప్రేమించియున్నాడని యోహాను.3:16 వచనము తెలియజేయుచున్నది! మనము ఆయన మాదిరిని అనుసరించుదాం మరియు ఇతరులకు మనం ఏమి ఇవ్వగలమో దానిని అందించుదాం.

## జీవిత చరిత్ర (సండే స్కూలు టిచర్) 12

సండే స్కూలు ఉపాధ్యాయులు సంఘ కాపరిచేతనైనా లేక సంఘమును నిర్వహించేవారిచేతనైనా ఎన్నిక చేయబడుతారు. ఎందుకంటే పిల్లలందరూ తమ విశ్వాసములో ఎదగవలసిన అవసరత ఉన్నది కాబట్టి వారికి ప్రాముఖ్యమైన విషయాలను నేర్పుతారు.

బాధ్యతలు : సండే స్కూలు ఉపాధ్యాయులు తప్పకుండ తమ తరగతి గదిని ఎలా నిర్వహించుకోవాలో తెలుసుకొనియుండాలి లేక నేర్చుకొనియుండాలి, విద్యార్థులు నేర్పించడానికి తమ దగ్గర బోధించుటకు సమాచారము మరియు హస్తకళాకృతులు సిద్ధముగా పెట్టుకొనియుండాలి మరియు సండే స్కూలును చక్కాగా సమాధానముగా నడిపించుటకొరకు తమ తోటి సిబ్బందితో (లేక, తోటి ఉపాధ్యాయులతో) సలహాలను తీసుకోవాలి.




*అవకాశాలు :* పిల్లలందరూ ఆత్మీయకంగా పెంచడానికి కావలసిన బోధనా సమాచారమును ఆత్మీయకముగా ఎలా సిద్ధము చేసుకోవాలో వివేచించుటను సండే స్కూలు ఉపాధ్యాయులు నేర్చుకోవాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల కొరకు భవిష్యత్తు ప్రణాళికలు కూడా తెలియజేయవచ్చును – ఎట్లనగా, ఈ రోజు ఈ సులభమైన నియమాలను పాటించుటవలన భవిష్యత్తులో విద్యార్థులు చూడగలిగే ఫలితాలను ముందుగానే చెప్పవచ్చు. కొన్ని సందర్భాలలో, ప్రైవేట్ పాఠశాలలు తమ పాఠశాలలలో భక్తిపరమైన బోధనను చేయుటకు అనుమతినివ్వరు. అందుకంటే సండే స్కూలు టిచర్ పిల్లల చదువులలో ఈ గొప్ప జ్ఞానము కూడా ఉండటానికి వారు పిల్లలకు సహాయము చేస్తారు.

## ప్రశ్నోత్తరాలు 12


1. భవిష్యత్తులో మీరు దేవునికి ఎలా సేవ చేయాలనుకుంటున్నారు? (ఈ అంశమును గూర్చి పిల్లలందరూ చర్చించడానికి ప్రోత్సహించండి. దేవుడు ప్రతియొక్కరికి ఒక్కొక్క ప్రత్యేకమైన వరమును ప్రసాదిస్తాడు, మరియు క్రీస్తు దేహములోని ప్రతి అవయవము కన్ను కంటే ప్రత్యేకమైనవేమీ కావు లేక అలాగే ప్రతి అవయవము ఇతర అవయవములకంటే ప్రత్యేకమైనవేమీ కావు).
2. యేసును గూర్చి మీరు విశ్వసించే సమాచారము ఎక్కడనుండి వస్తోంది? ఆచారాలనుండా, ప్రసంగీకుడినుండా లేక బోధకునినుండా, లేక దేవునితో మీకున్న వ్యక్తిగత అనుభవమునుండా అనేది మీ మాటలలో చెప్పండి? (సంఘములో అనేకమంది దేవుని బిడ్డలు మేము దేవునియందు విశ్వాసము కలిగియున్నామని చెబుతూ ఉంటారు గాని వారు యేసు క్రీస్తుతో వ్యక్తిగత అనుభవమును కలిగియుండరు. ఆచారములను పాటించే ప్రజలు మీ చుట్టూ ఉన్నప్పుడు సంఘములో క్రైస్తవుడిగా ఉండడం, ఆత్మీయముగా ఉండడం చాలా సులభం. అయితే, వీధిలోను, పనిచేయు స్థలములోను మరియు మనము వెళ్ళే ప్రతి స్థలములోను క్రైస్తవులుగా బ్రతకడం చాలా ప్రాముఖ్యం. ఈ స్థలాలలో దేవుడు గొప్ప గొప్ప పాఠాలు నేర్పుతాడు. అక్కడే మనం యేసు  ప్రభువును వ్యక్తిగతంగా తెలుసుకుంటాం.)
3. వ్యక్తిగతంగా యేసును గురించి మీరు నమ్మే విషయాలు ఏమిటి? (మీరు ప్రాముఖ్యముగా యేసు మీ రక్షకుడని, వ్యక్తిగతంగా మీరు ఆయనను గూర్చిన జ్ఞానము కలిగియున్నారని నమ్మాలి మరియు కేవలము సంఘములో మాత్రమె మీరు కనిపించుకుంటే సరిపోదనె విషయము మనం గ్రహించాలి.)
4. మనం యేసును గురించి ఎక్కువగా ఎక్కడ తెలుసుకోగలం? (మనం అనేకమార్లు సంఘ సహవాసములోనే అని ఆలోచిస్తూ ఉంటాం గాని దేవుని వాక్యమును ఎక్కువగా చదవడం ద్వారా, ఆయనతో వ్యక్తిగత అనుభవమును పొందడం ద్వారా యేసును గురించి ఎక్కువగా తెలుసుకొనగలం. వాక్యమును చదవడం, దాని ప్రకారం జీవించడం ద్వారా మరింత లోతైన అవగాహనలోనికి వెళ్తాము, తద్వారా దేవునిని ఎక్కువగా ప్రేమిస్తాం. ఇలా దేవునిని ఎక్కువగా ప్రేమించడం ద్వారా ఎక్కువగా వాక్యమును చదవడానికి మరియు విధేయత చూపుటకు నడిపించబడుతాం. ఇలా దేవునిలో ఎదుగుతూ ఉంటాం.)
5. మీ జీవితమును గురించి మీరు ఏదైనా తెలుసుకోవాలని యేసుని అడగాలనుకుంటే మీరు ఆయనను ఏమి అడుగుతారు? (యేసుకు మనలను గూర్చి సమస్తము తెలుసని మనం గుర్తుపెట్టుకోవాలి. కొన్నిసార్లు మన జీవితమును గూర్చి మనకు కొన్ని సందేహాలు ఉంటాయి, మనకే ఈ కష్టాలు ఎందుకు రావాలి అనే ప్రశ్నలు ఉంటాయి. పిల్లలు తమ

జవాబులను చెప్పనివ్వండి. దేవుడు వారి ప్రార్థనలను వింటున్నాడని మరియు అనేక రూపాలలో వారి ప్రశ్నలకు సరియైన జవాబులను తెలియజేస్తాడని వారికి జ్ఞాపకం చేయండి.)

## వినోదపు ఆటలకు జవాబులు 12









## ఆట 12

*గ్లాసు బలూన్ (గ్లాసు బుగ్గ)*



ఈ ఆటను ఆరంభించడానికి ముందుగా 15 ప్లాస్టిక్ కప్పులను (గ్లాసులను) ఒక బల్ల మీద ఒక వైపు చివరిన ఒకదాని తరువాత ఒకటి పేర్చండి. గడియారంలో సమయం పెట్టుకొని, 60 సెకెండ్లలో ఆటగాడు ఊదిన ఒక బుగ్గను (బలూనును) తీసుకోని దానిలోని గాలిని బయటకి వదులుట ద్వారా అక్కడ పేర్చిన ప్లాస్టిక్ గ్లాసులను (కప్పులను) ఒకదాని తరువాత ఒకటి క్రమంగా క్రిందకి పడవేయాలి. ఆ గ్లాసులను క్రిందకి పడవేయుటకు ఆ బుగ్గలో (లేక, బలూనులో) ఎన్నిసార్లయినా గాలిని నింపుకోవచ్చు. ఒకవేళ ఏ ఒక్క గ్లాసైన ఆ బల్ల మీద మిగిలిపోయిన, వారు ఆటనుండి సోలిపోయినట్లే, ఆ విద్యార్థి తరువాత మరొక విద్యార్థికి ఒక అవకాశం వస్తుంది. అవసరమైతే మీరు అబ్బాయిలని లేక అమ్మాయిలని రెండు గుంపులుగా చేయవచ్చును. ఒకే సమయములోనే ఆట ఆడడానికి ప్రతి గుంపునుండి ఒకరు మాత్రమె ముందుకు రావాలి మరియు ఎవరైతే ఆ గ్లాసులన్ని క్రిందకి పడవేస్తారో వారిదే గెలుపు.




## అభ్యాసము 12

యేసు తెలుసుకొనవలసిన అవసరత ఉన్నటువంటి వ్యక్తిని ఎన్నుకోండి, ఏదైనా మంచి కార్యమును చేయడానికి మీ సమయాన్ని వెచ్చించండి, వారికొరకు ప్రతిరోజు ప్రార్థన చేయండి. ఆ తరువాత వారికొరకు ఒక చిన్న బహుమతి కొని, వారికివ్వండి. యేసును గురించి పంచుకొనండి, వారిని సండే స్కూలుకు ఆహ్వానించండి.

# యేసు తన శక్తిని ప్రదర్శించును

13



**లాజరు : యోహాను.11:32-44**

## నాటిక (మొదటి భాగం)

నిన్నటి రోజు చాలా అసాధారణమైన రోజని ప్రతినిధి తన బృందముతో పంచుకున్నాడు. ప్రతీది ఏమి చేసిన తప్పుగా వెళ్లిపోతున్నట్లుగా ఉన్నింది, నేల మీద ఆహారము చల్లిబోసె దగ్గరనుండి తను పట్టుకున్న కాగితము మీద పడే జ్యూస్ వరకు, తన తల మీద బొప్పి కట్టేంతవరకు ప్రతీది తప్పుగానే వెళ్తున్నట్లుగా అనిపించింది... వర్షం కురిసేటప్పుడు కాగితం మార్చాలని తను స్టోర్ వద్దకు వెళ్ళేవాడు, అతను స్టోర్ వద్దకు పరుగెత్తుకొని వెళ్ళాడు. అలా పరుగెత్తుకొని అడుగులు వేసేటప్పుడు, తన ఎడమ బూటు విరిగిపోయింది. అది చాలా దరిద్రంగా జరిగిపోయిన రోజు. ఆ తరువాత, అనేక వారాల క్రితం ఏ శత్రువును గూర్చి మాట్లాడియున్నాడో ఆ వ్యక్తి అదే స్టోర్ లోనికి ప్రవేశించి, తన కుడి కాలి బూటును విరగగొట్టుకున్నాడు! ప్రతినిధి వేసుకున్న షూలాంటివే అతను కూడా వేసుకున్నట్లుగా ప్రతినిధి చూశాడు, అందుచేత అతను తన దగ్గర ఉన్నటువంటి మంచి బూట్లను ఆ అబ్బాయికి ఇచ్చేశాడు. విచిత్రంగా,  శత్రువుగా భావించే అబ్బాయి ప్రతినిధి ఇచ్చిన షూలను అంగీకరించి, తీసుకున్నాడు. ఆ తరువాత అతను అనేక ప్రశ్నలను వేయడం మొదలు పెట్టాడు. చివరికి, వారిద్దరు దేవునిని గూర్చి మాట్లాడుకున్నారు. ప్రతినిధికి అంత ఎక్కువగ తెలియకపోయిన, అతనికి తెలిసినంతవరకు యేసును గురించి చెప్పడానికి ప్రయత్నించాడు. వర్షం కురవడం ఆగిపోయిన తరువాత, ప్రతినిధి బయటకు రావాలంటే తనకు షూలు లేవు, తనకు తల నొప్పి వచ్చేసింది, మరియు ఇంకా కాగితాన్ని కొనుక్కోవాలి. లోపల జరిగినదానినిబట్టి అతనిలో ఎంతో సంతోషమును కలిగియున్నాడు. బృందమంతా ఈ విషయాన్ని విని ఆశ్చర్యపోయారు. ఆ తరువాత యేసును చూడడానికి ఆ కాలానికి వెళ్ళిపోయారు.

## పాఠం 13

యేసుకు లాజరు, తన సహోదరియులైన మరియ, మార్త అనే స్నేహితులుండేవారు. అయితే లాజరు రోగముతో బాధపడి, చనిపోయాడు. లాజరును సమాధిలో పెట్టిన తరువాత యేసు బెతనిలో ఉన్నటువంటి వారి కుటుంబాన్ని చూడటానికి వెళ్ళాడు.

యోహాను.11:32-44

యేసు త్వరగా వచ్చి ఉన్నట్లయితే లాజరు చనిపోయి ఉండేవాడు కాదని అక్క చెల్లెళ్ళు ఇద్దరు నమ్మియుండిరి. యేసు లాజరును ఎలా రక్షించేవాడో వారికి కొన్ని ప్రణాళికలను కలిగియుండెవారు, ఎందుకంటే, ఆయన ఇంతక మునుపే అనేకమందిని రక్షించాడు. అయితే యేసు వారికంటే ఎక్కువగా ఉత్తమ ప్రణాళికలను కలిగియున్నాడు.

యేసుకు రోగాలపైన అధికారమున్నదని ఈ ప్రపంచానికి చూపించుటకు యేసు అనేకమందిని స్వస్థపరిచియుండెను. ఇప్పుడు మరణము మీద కూడా తనకు అధికారమున్నదని చూపించుచున్నాడు!!!

ఆ అద్భుత కార్యము జరుగక మునుపు, లాజరు దేహము బహుశః కుళ్ళిపోయి ఉండవచ్చునని మార్త యేసుతో చెప్పెను. ఆమె తిరిగి వస్తాడని నమ్మియుండలేదు. అయితే, యేసు లాజరును బయటకు పిలిచాడు, వెంటనే లాజరు సమాధిలోనుండి బయటకు వచ్చాడు!!! ఇది ఎంత గొప్ప రోజో కదా!

మనము ఎదురుచూడని విధానములలో దేవుడు పనిచేస్తూ ఉంటాడు. దేవుడు తనదైన విధానములో కార్యము చేయుటకు మనము మన హృదయాలను తెరచుకొని ఉండవలసిన అవసరత ఉన్నది. మనమిప్పుడు చూసినట్లుగానె, దేవుడు మన జీవితాలలో గొప్ప కార్యములను చేస్తాడు. అలాగని ఆయన చనిపోయిన వ్యక్తిని లేపినట్లుగానే వేరొకరిని లేపుటాడని కాదు. అయితే, దేవుడు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో ఆయనే నిర్ణయించుకుంటాడు కాబట్టి, ఆయనకు అన్నిటిపైన అధికారమున్నదని, యేసును విశ్వసించుట ద్వారా మనము నిత్యజీవమును కలిగియుంటామని నమ్మాలి.

## కంఠత వాక్యం 13

యోహాను 11:25 "అందుకు యేసు, "పునరుత్థానం, జీవం నేనే. నన్ను నమ్మినవాడు చనిపోయినా మళ్ళీ బతుకుతాడు."

## నాటిక (రెండవ భాగం) 13

వారు తమ ప్రయాణమునుండి తిరిగి వచ్చిన తరువాత, మనము ఎదురుచూడని విధానములలో యేసు ఎలా కార్యములను జరిగించుచున్నాడని వారు చర్చించుకున్నారు. ప్రతినిధికి జరిగిన చెడ్డ రోజును తన శత్రువుతో పంచుకోవడానికి ఒక అవకాశముగా మలచుకున్నాడు. అతను నా శత్రువని ఇంకెప్పుడు పిలువవద్దని ప్రతినిధి వారందరితో చెప్పాడు. ఎందుకంటే, ప్రతినిధి అతనిని శత్రువులా భావించుటలేదు కాబట్టి అతనిని అలా పిలువవద్దని చెప్పాడు. ఇప్పుడు వారిద్దరు స్నేహితులుగా మారారు.

## న్యాయం 13


దేవుడు ప్రజలకు సహాయము చేయడానికి మన ద్వారా పని చేయాలనుకుంటున్నాడు. దేవుడు మన ద్వారా ఎలాంటి పనులను జరిగించాలనుకున్నాడో ఆ పనులన్నీ జరగడానికి మనం ఎల్లప్పుడు దేవునికి అందుబాటులో ఉండాలి.

## జీవిత చరిత్ర (చెత్తను ఏరుకునే వ్యక్తి) 13

చెత్త ఎక్కుకునే వ్యక్తి పట్టణమంతటిని శుభ్ర పరుస్తాడు మరియు రోగాలను పుట్టించే క్రిమి కీటకాలనుండి కాపాడుతాడు. అతను ఎల్లప్పుడూ పట్టణ ప్రజలతోను మరియు అతని తోటివారితోను పని చేస్తూనే ఉంటాడు. పని చేస గంటలు ఎక్కువ, కొన్నిమార్లు రాత్రంతా లేక వారము చివరి రోజున కూడా పని చేయవలసియుంటుంది.

బాధ్యతలు : చెత్త ఎత్తుకునే వ్యక్తి పట్టణము కొరకు పనిచేస్తాడు లేక పట్టణములో ఉన్నటువంటి కంపెని కొరకు పని చేస్తాడు. సరియైన సమయానికి పని చేసుకొని, పని పూర్తయిన తరువాత నేరుగా ఇంటికి వెళ్ళడానికి ఇష్టత కలిగియుండాలి గాని ఎప్పుడు పడితే అప్పుడు ఇంటికి వెళ్ళకూడదు. అతను తనతో ఉన్నవారిని బాగా చూసుకోవాలి, పట్టణములోని ప్రజలతో స్నేహ భావముతో నడుచుకోవాలి.


అవకాశాలు : చెత్త ఎత్తుకునే వ్యక్తి పట్టణములో ప్రతియొక్కరిని కలుస్తాడు కాబట్టి అవసరతలో ఉన్నవారికొరకు ప్రార్థన చేసే అవకాశమున్నది, బాధపడువారికి నవ్వును కలిగించవచ్చు, మరియు నిరాశలో ఉన్నవారిని ప్రోత్సాహపరచవచ్చు. తనతోపాటు పని చేస్తున్నవారికి కూడా ఇలాంటి సేవ చేయవచ్చును. అతను కలిగియున్న పనులతో ఎటువంటి ఇబ్బంది లేనప్పుడు, అవకాశమున్న స్థలములో అదనపు మొత్తాన్ని సహాయము చేయవచ్చును.




## ప్రశ్నోత్తరాలు 13


1. దేవుడు చేయలేని పనులు ఏమిటి? (ఏమి లేవు, దేవుడు సర్వ శక్తిమంతుడు అని బైబిలు చెబుతోంది, ఆయన అన్నిటిని చూడగలడు, అన్నిటిని అర్థం చేసుకోగలడు, ప్రారంభ రోజునుండి నేటి వరకు, భవిష్యత్తు కూడా ఆయనకు తెలుసు. సమస్తము దేవునికి సాధ్యమే.)
2. మీరు ఎప్పుడైనా అద్భుతమును చూశారా? (విద్యార్థులు చూసిన అద్భుతములు చిన్నవైనా, పెద్దవైనా వాటిని గురించి చర్చించుటకు వారికి సమయాన్ని ఇవ్వండి. మీకు ఏవైనా వ్యక్తిగత అనుభవాలు ఉన్నట్లయితే వాటిని గూర్చి కూడా పంచుకోనండి. ఈ అద్భుతాలన్నీ ఒక అవకాశాలు, వీటి ద్వారా వేరే వారి హృదయాలు తెరువబడుతాయి, స్వస్థతలు కలుగజేస్తాయి, వారికున్న భావాజాలాన్ని మార్చివేస్తాయి, లేక దేవుని సంరక్షణను కలుగజేస్తాయి.)
3. దేవుడు నన్నెందుకు సృష్టించుకున్నాడు? (దేవుని ప్రేమను గురించి, ఆయనకు సేవ చేసే అవకాశాలను గురించి, మరియు మీ అభిరుచులు, తలాంతులు, వరాలు, మొదలగు వాటిని గురించి దేవునికి ఎలా తెలుసని మాట్లాడండి.)
4. యేసు లాజరును సమాధినుండి బయటకు పిలిచిన తరువాత లాజరు ఎలా ఉంటాడని మీరనుకున్నారు? (నవ్వుతు, ఆశ్చర్యంగా, నీరసంగా, వేర్వేరు జవాబులను ఇస్తూ వస్తాడనుకున్నారా... పిల్లలు అనుకున్న ఆలోచనలను చెప్పనివ్వండి.)
5. దేవుడు మీ జీవితాలను ఎలా ఉపయోగించుకోవాలని ఇష్టపడుచున్నారు? (పిల్లలు వారికిష్టమైన జవాబులు చెప్పనివ్వండి, బహుశః వారు ప్రసంగీకునిగా ఉండాలని, వాయిద్యకారునిగా ఉండాలని, మిశనరీగా ఉండాలని, ఉపాధ్యాయులుగా ఉండాలని, మొదలగువాటిని చెప్పవచ్చు.)

## వినోదపు ఆటలకు జవాబులు 13




| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సు | న | ప | పర్ | త | వ | యు | స | త | పర్ | స | ప |
| యె | పర్ | సు | ము | జ | ర | మ | దు | డ | సు | పర్ | ధి |
| మ | రయ్ | క | వ | యు | రాత్ | డన్ | ము | రావ్ | యు | మా | యు |
| సం | మమ్ | రో | జి | మా | పర్ | రయ్ | చా | జ | స | పు | రో |
| న | జి | యె | ఏ | స | కా | జ | సయ్ం | ధి | దు | న | యె |
| పర్ | పర్ | సు | పర్ | త | శ | వ | త | సు | రశ్ | రు | రా |
| లా | ధి | చా | దుభ్ | జ | న | కిత్ | యు | ద | రాత్ | తాధ్ | చా |
| వ | జి | అ | వ | వ | సు | జ | పర్ | న | ఏ | నం | యె |
| పర్ | ధి | రు | పర్ | ఆ | ల | సయ్ం | స | డన్ | మ | రి | యా |
| జ | సు | గ | జ | జ | సు | స | ను | యె | జ | పర్ | గ |






## ఆట 13

***బాస్కెట్ బాల్***



మీరు నేర్చుకున్న కంఠత వాక్యములోని ప్రతి పదాన్ని ఒక్కొక్క కాగితపు ముక్కపైన వ్రాయండి మరియు ఆ ముక్కలన్నీ ఒక బంతిలాగ చేయండి. తరగతిని మూడు బృందాలుగా విభజించండి మరియు ప్రతి బృందానికి కావలసినన్నీ కంఠత వాక్యములతో కూడిన “బంతులను” సిద్ధము చేసుకోనివ్వండి. ఒక బాస్కెట్ బాల్ గంపను (లేక బకెట్) తరగతి ముందే పెట్టండి. బృందాలు వారి వారి కాగితపు బంతులను పెట్టుకున్న దూరమునుండి  ఆ గంపలోనికి వేయాలి. ఎవరైతే బంతులన్నీ వేస్తారో వారే గెలుస్తారు. ఆ తరువాత కంఠత వాక్యములను భద్రము చేసుకొని మరలా మరలా ఆడుకోవచ్చు.




## అభ్యాసము 13

మీ పొరుగువారికి మీరు ఎటువంటి సహాయమును మీరు చేయగలరో దానిని చూపించాలని దేవునిని అడగండి మరియు మంచి సమయమును చూసుకొని మీ పొరుగువారి దగ్గరకి వెళ్లి, దానిని చేయండి.


www.childrenareimportant.com
info@ChildrenAreImportant.com
WhatsApp: +1 (971) 328-2783


Equip & Grow
పిల్లలే ప్రముఖులు